హాస్యం గత వారం కథలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

2-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 214, పేజీలు : 10+4 వెల : 6.50



వివేకా హత్యకేసు: సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్ 2లో

ఈ యేడాది విభిన్న తరహా రాకెట్ ప్రయోగాలు: సోమనాథ్ 5లో




ముంబయిలో శుక్రవారం జరిగిన ఇండియాకూటమి సమావేశంలో సోనియా గాంధీని సత్కరిస్తున్న మమతా బెనర్జీ. చిత్రంలో ఖర్గే, ఉద్ధవ్ ఠాకరే, నితీశ్ కుమార్, రాహుల్ గాంధీ తదితరులు

## ఇండియా కూటమి ఉమ్మడిగా పోటీ

### ముంబయి సమావేశంలో నిర్ణయం, 13మందితో సమన్వయ కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేయడంతోపాటు కేంద్రంనుంచి బిజెపి ఎన్డీయే కూటమిని గద్దెదించడమే ఏకైక లక్ష్యంగా భేటీ అవుతున్న ఇండియా కూటమి కీలక నిర్ణయాలనుప్రకటించింది. ఇండియా కూటమి కన్వీనర్, కో కన్వీనర్ పదవులకు ఎంపికలు జరిగినా నిర్దిష్టంగాప్రకటించలేదు. అయినా కూడా కూటమి నేతలు జెండా, అజెండాలను రూపొందించు కుంటున్నారు. శివసేన ఉద్ధవ్‌థాకరే అధ్యక్షతన జరిగిన ఈ ముంబయి రెండురోజుల భేటీలో కీలక పార్టీల అగ్రనేతలందరూ పాల్గొన్నారు. అంతేకాకుండా సీట్ల పంపకాలకు సంబంధించి 13 మందితో కొత్త కమిటీని ఏర్పాటుచేసారు. సమన్వయ కమిటీకే సర్వాధికారాలుంటాయని అందరూ ≫2

బిజెపి ఓటమి తథ్యం : రాహుల్ 2లో



## వన్ నేషన్ వన్ ఎలక్షన్

### మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ అధ్యక్షతన కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అనుసరించేందుకుగాను అందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనంచేసేందుకు కేంద్రం ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. ఏకకాలంలో కేంద్ర, రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించే వ్యవస్థను తీసుకువచ్చేందుకు కేంద్రం యోచిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి నివేదికలు కోరింది. సెప్టెంబరు 18నుంచి 22వ తేదీ వరకూ ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం ఈ సమావేశాల్లోనే వన్‌నేషన్ వన్‌ఎలక్షన్ బిల్లును ప్రవేశపెడుతుందని రాజకీయ ఊహాగానాలు పెరిగాయి. అందుకు అనుగుణంగానే ఇపుడు అధికారికంగా మాజీ రాష్ట్ర ≫2



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న ఆదిత్య ఎల్1

## రోదసిలోకి నేడే ఆదిత్య ఎల్-1

### సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో అపూర్వ ప్రయోగం

### ముహూర్తం : ఉ. 11.50 గం.

### ఇది 125 రోజుల సుదీర్ఘ ప్రయాణం: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మొన్న అంగారకుడు.. నిన్న చంద్రుడు.. రేపు సూర్యుడు.. గ్రహాల లక్ష్యంగా ఇస్రో జైత్ర యాత్ర కొనసాగిస్తోంది. ఆదిత్య ఎల్1తో సూర్యుడి గుట్టువిప్పితే మూడు గ్రహాలకు ఉపగ్రహాలను పంపించిన ఘనత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు దక్కుతుంది. ఖగోళ రహస్యాలను తెలుసుకునేందుకు ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని శని వారం ఉదయం 11.50గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికద్వారా ఇటీవల చంద్రయాన్-3ని ప్రయోగించిన శాస్త్రవేత్తలు, మళ్లీ ≫2

## కౌలు రైతులకు చేయూత

### రైతు భరోసా పెట్టుబడి నిధులు జమ చేసిన సిఎం జగన్

### పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.11కోట్లు జమ

### వర్షాల కొరత నేపథ్యంలో సిఎం జగన్ సమీక్ష



రైతుభరోసా చెల్లింపు మొత్తాలకు సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఎక్కడలేని రీతిలో కౌలు రైతులకు తోడుగా నిలిబడే ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు. భూమిలేని పేదలకు సైతం తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. 50 నెలల తమ పరిపాలన కాలంలో ఇప్పటి వరకు 52.57లక్షల రైతు కుటుంబాలకు రూ.31,000504కోట్లు మేర పెట్టుబడి సాయం వారి ఖాతాల్లో డిబిటి విధానంలో జమచేసామన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా తొలి విడత నిధులను సీఎం జగన్ జమచేసారు. ఈ మొత్తాలకు సంబంధించిన భారీ చెక్కును ఆయన ఆవిష్కరించారు. పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అరుహ్లైన 1,46,324 మంది ఎస్సీఎస్టీ బీసీ, మైనార్టీ, కౌలుదారులు, దేవదాయ భూములను సాగు చేస్తున్న రైతులకు ఒక్కొక్కరికి రూ. 7500ల చొప్పున రూ.109.74 కోట్లు సాయం పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో భూయాజమానులకు వైఎస్సార్ భరోసా కింద ఏటా రూ.13500 చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం గత నాలుగేళ్ళుగా ప్రతి ఏటా అందిస్తుంది. మేనెలో రూ.7500లు, అక్టోబర్‌లో రూ. 4వేలు. జనవరిలో రూ. రెండు వేలు చొప్పున ఏడాదికి మూడు విడుతలగా ఈ మొత్తాన్ని ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి జమచేస్తు ఒది. ఇదే రీతిలో భూమిలేని ఎసీ స్,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతుల కుటుంబాలతో పాటు దేవదాయ, అటవీ భూముల సాగుదారులకు మూడు విడుతల్లో రైతుభరోసా మొత్తాన్ని అందిస్తోంది. ఈ వ్యవసాయ తరుణంలో తాజాగా అందజేస్తున్న సాయంతో కలిపి ఇప్పటి వరకు 5.38.227 మంది ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులు, 3,99321 మంది అటవీ భూమి సాగుదారులు(ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు)కు మొత్తం రూ.1,122,85 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. మొత్తం రైతులందరికి కలిపి రైతు భరోసా పథకం ద్వారా 52.57లక్షల రైతుకుటుంబాలకు రూ.31.005. 04 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని అందించారు. ఈ వ్యవసాయ తరుణంలో తొలివిడుత పెట్టుబడి సాయాన్ని అందించడానికి ముందు సీఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌లో ఉన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు ,వ్యవసాయాదికారులు, లబ్దిదారులతో మాట్లాడారు. దేవుడి దయతో ఇవాళ రెండు మంచి కార్యక్రమాలకు ఇక్కడి నుంచి శ్రీకారం చూడుతున్నామని సీఎం జగన్ అన్నారు. అందులో మొదటిది కౌలు రైతులకు సంబంధించి, వారితో పాటు దేవాదాయ శాఖ భూములు కౌలు చేసుకుంటున్న రైతులకు కుడా 2023-24 తొలివిడుత పెట్టుబడి సాయంగా రూ.7500లు అందిస్తున్నామని తెలిపారు., రెండో మంచి కార్యక్రమంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులందరికి ఇన్‌పుట్ సబ్సిడీగా ఆ సీజన్‌లో జరిగిన నష్టాన్ని, ఆ సీజన్ ముగిసే లోపలే చేతుల్లో పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో అర హెకార్డు లోపు ఉన్న రైతులు దాదాపు 60శాతం మంది ఉన్నారన్నారు. ఒక హెక్టారులోపు ఉన్న రైతులు దాదాపు 60శాతం ఉన్నారన్నారు. ఒక హెక్టారు దాకా దీన్ని తీసుకుపోతే 60శాతం కాస్తా 70శాతంపై చిలుకు దాకా పోతుందన్నారు. రూ. 13,500ల పెట్టుబడి సాయంగా ఇస్తు న్నామన్నారు. ఈ సొమ్ము 60శాతం మంది రైతు లు అందరికి 80శాతం పంటలకు 80శాతం పెట్టుబడి సాయంగా అందుతోంది. దీని వల్ల వాళ్ళు బయట అప్పులు చేసుకోవాల్సిన అవసరం రాదన్నారు. కరెక్టుగా మే నెలలో రూ. 7500, అక్టోబరులో రూ. 4వేలు, సంక్రాంతికి రూ.వేలు ఇస్తున్నామన్నారు. ఇన్‌పుట్ ≫2

## చంద్రబాబుకు ఐటి నోటీసులు

### సబ్‌కాంట్రాక్టుల ద్వారా రూ.118 కోట్లు అందుకున్నారని అభియోగాలు



**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబుకు ఆదాయపన్నుశాఖ నోటీసులుజారీ చేసింది. ఇన్ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్టుల ద్వారా చంద్రబాబు రూ.118కోట్లు తీసుకున్నారనే అభియోగాలు ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వ హయంలో బోగస్ సబ్ కాంట్రాక్టు సంస్థల ద్వారా చంద్రబాబు ముడుపులు పొందినట్లు ఆరోపణలున్నాయి. షాపూర్ జి పల్లోంజీ కంపెనీ ప్రతినిది మనోజ్ వాసుదేవ్ పార్థసాని ఇంట్లో ఐటీ శాఖ చేసిన తనిఖీల్లో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. బోగస్ కాంట్రాక్టులు, వర్క్ఆర్డర్ల ద్వారా నగదుపరంగా అవకతవకలు జరిగినట్లు మనోజ్ వాసుదేవ్ స్వయంగా ఒప్పుకున్నట్లు సమాచారం. ఇందులో చంద్రబాబు కార్యదర్శి శ్రీనివాస్ పేరు వినపడింది. ఈ క్రమంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్‌సంస్థల నుంచి వచ్చిన వెల్లడికానీ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదని చంద్రబాబును ఐటిశాఖ ప్రశ్నించింది. దీనిపై చంద్రబాబు అభ్యంతరాలు తెలపగా ఐటి శాఖ తిరస్కరించింది. ఆగస్టు4న హైదరాబాద్‌లోని ఐటీ సెంట్రల్ సర్కిల్ కార్యాలయం సెక్షన్ 153సి కింద చంద్రబాబుకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ నోటీసులకు చంద్రబాబు నుంచి స్పందన లేకుండా ఐటి శాఖ తాజాగా తాఖీదులు ఇచ్చిందం టున్నారు. ఈ అంశంపై వైకాంగ్రెస్ పార్టీనేతలు చంద్రబాబుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ట్విటరు వేదికపై వైకాంగ్రెస్ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి చంద్రబాబుపై తీవ్ర ఆరోపణలు చేసారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు గారు ముడుపులు మింగేసి, కమీషన్లు కొట్టేసారని ఆరోపించారు. ఐటీ నోటీసులు రాకుండా అడ్డుపడాలనుకున్నా కుదర్లేదు అన్నారు. అడ్డంగా బుక్కయిన బుకాయించడం బాబుగారి నైజం అని ట్వీట్ చేసారు. చంద్రబాబుకు ఐటి నోటీసు అంశంపై టీడీపీ వర్గాల ఎటువంటి వ్యా ఖ్యానాలు చేయలేదు. చంద్రబాబుకు నోటీసులు జారీ చేసినట్లు ఐటి శాఖాధికారవర్గాలు స్పష్టం చేసాయి. చంద్రబాబు ఐటీ నోటీసు జారీ అం శంపై ఇప్పటికే జాతీయ పత్రికలు కీలక కథనాలు ప్రచురించినట్లు వైకాంగ్రెస్‌పార్టీ వర్గాలు వ్యాఖ్యా నిస్తున్నాయి.



## వివాహేతర సంతానానికి పూర్వీకుల ఆస్తిలో వాక్కు

### 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వివాహేతర సంబంధంతో జన్మించిన సంతానానికి హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉంటుందా లేదా అనే అంశంపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. చెల్లుబాటుకాని లేదా రద్దుచేయదగ్గ వివాహాలద్వారా పుట్టిన ≫2



## కాలినడక మార్గంలో మరో చిరుత

### ట్రాప్‌కెమెరాలో గుర్తింపు

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలకు కాలినడక మార్గంలో ఆపరేషన్ చిరుత నిర్వహించిన టిటిడి, అటవీశాఖ ఇప్పటికే నాలుగుచిరుతలను బంధించింది. చిరుతల భయం వీడిందని భావిస్తున్న సమయంలో గురువారంరాత్రి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలో చిరుత ≫2

## ఐటి నోటీసులపైనా చంద్రబాబు స్టే తెచ్చుకోగలరా?

### లోకేష్ ఏమంటాడో!: మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అవినీతి జాతీయ స్థాయిలో బట్టబయలైందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. ఆయన అమరావతి పేరుతో డబ్బులు కొట్టేసింది నిజం కాదా?, చంద్రబాబు గుట్టు అంతా ఐటి బయటపెట్టిందన్నారు. ప్రజల ఆస్తిని చంద్రబాబు ఎలా కొట్టేస్తాడనేది ఒక జాతీయ దిన పత్రిక బహిర్గతం చేసిందన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2016 నుంచి చంద్రబాబు బాగోతం ఇప్పుడు బయటకు వచ్చిందన్నారు. ఇన్‌ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్ట్‌లతో రూ.118 కోట్లు ఆయన ముడుపులు తీసుకున్నారన్నారు. తన పీఏ శ్రీనివాస్ ద్వారా చంద్రబాబు ముడుపులు తీసుకున్నారన్నారు. రాజధాని అమరావతి పేరుతో దోపిడి జరిగిందన్నారు. ఈ ముడపులు బాగోతంపై ఐటీ నోటీసులు ఇచ్చిందన్నారు. చంద్రబాబుకు మనోజ్ పార్థసాని ముడపులు ఇచ్చినట్లు తేలింది. ఈ ముడుపులను దాచి ఉంచిన ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదన్నారు. ముఖ్యమంత్ర వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబుకు ఐటీ నోటీ సులపై ఆయన అనుకూల మాధ్యమాలు స్పందించవన్నారు. చంద్రబాబు గుట్టురట్టు చేసిన జాతీయ మీడియాపై ఆయన కుమారుడు నారా లోకేష్‌గాని, ఆయన గాని పరువు నష్టం దావా వేయగలరా? అన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీతపై నారా లోకేష్ ఇష్టానుసారం మాట్లాడారన్నారు, మాటలు జాగ్రత్తగా మాట్లాడండి అని హెచ్చరించారు. లోకేష్ ముందు పాదయాత్రను ఆపి తనతండ్రి అవినీతిపై మాట్లాడాలన్నారు. నేరాలుచేయడంలోను, తెలివిగా సంబంధిత కేసులపై స్టేలు తెచ్చుకోవడం చంద్రబాబుకు ఆనవాయితీ అన్నారు. ఐటీ నోటీసుల విషయంలో స్టేను తెచుకోగలననే దీమా చంద్రబాబు ఉండవచ్చునన్నారు. అది నిజమా? సాధ్యమాఅన్నారు. వ్యవస్థలను మెనేజ్ చేయడంలో ఆయన దిట్టఅన్నారు.

ఆర్థిక నేరాల కథనాలపై బాబు ఏమంటారో?: మంత్రి అమర్నాథ్ 6లో

### ఆర్-5 జోన్: హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై

## స్టేకు 'సుప్రీం' తిరస్కృతి

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంతంలోనియ ఆర్-5 జోన్ ఇళ్ళ నిర్మాణంపై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ళ నిర్మాణం చేపట్ట వద్దంటూ ఏపీ హైకోర్టు ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై నేడు సుప్రీం కోర్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ అంశంపై ధర్మాసనం స్పందిస్తూ ఆర్-5 జోన్ వ్యవహారానికి రాజధాని అంశానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం తరపున్యాయవాది అభిషేక్ సంఘ్వీ వాదనల వినిపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం కోసమే ప్రభుత్వం ఆ ప్రాజెక్టు చేపట్టింది. పట్టాల పంపిణీ చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది., దీనిపై హైకోర్టు స్టే ఇచ్చిందని సుప్రీంకోర్టు ధర్మాసనానికి వివరించారు. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ జస్టిస్ జోసెప్ ఉత్తర్వులు తరువాతే హైకోర్టు విచారణ జరిపింది, విచారించాల్సిన అంశాలు చాలా ఉన్నందున తదుపరి విచారణ చేపడతామని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు.

ఈ మేరకు ప్రతివాదులకు నోటీసులను ధర్మాసనం జారీ చేసింది. ఇందుకు మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ప్రతివాదుల కౌంటరు దాఖలు చేసిన తరువాత మరో మూడు వారాల్లో రిజాయిండర్ పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్‌లో చేపడతామని స్పష్టం చేసింది.

## 'హోదా'పై మోసం చేసిన జగన్

### దాని కోసం పోరాడింది టిడిపియే.. మండలి విపక్షనేత యనమల



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తామని నాడు నమ్మబలికిన జగన్‌రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను దారుషంగా వంచించారని టిడిపి సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. హోదా విషయంలో గత ప్రభుత్వంపై నెపం వేస్తూ సజ్జల ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదాపై రాజీపడేది లేదని ఆనాడే టిడిపి అధినేత చంద్రబాబు స్పష్టంగా చెప్పటం జరిగింద న్నారు. ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు నెరవేర్చాలని కేంద్రాన్ని పలుమార్లు డిమాండ్ చేయటం జరిగిందన్నారు. అయితే ఆనాటి కేంద్రప్రభుత్వం హోదా ముగిసిన అధ్యాయమని, 14వ ఆర్థిక సంఘం ఇకపై ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదావద్దని చెప్పిందన్నారు. దీంతో ఏపికి హోదాతో సమానమైనవన్నీ ఇస్తా మంటూ నాటికేంద్ర పెద్దలుప్రత్యేక ఆర్థికసాయం ప్రకటించారని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో రగులుతున్న 'పోలవరం'

### ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సిపిఐ భారీ ర్యాలీ

### ముంపు గ్రామాలకు మెరుగైన ప్యాకేజి కోసం డిమాండ్



ఛత్తీస్‌గఢ్‌లో పోలవరం వ్యతిరేక ర్యాలీ దృశ్యం

**చింతూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** పోలవరం ముంపు సమస్య మరోసారి ఛత్తీస్‌ఘడ్‌లో రగులుకుంటుంది. పోలవరం ప్రాజెక్టునిర్మాణం వల్ల ముంపునకు గురయ్యే గ్రామాలకు ఎగువ ప్రాంతాల్లో పునరావాసం కల్పించటంతో పాటు మెరుగైన ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో 500 వాహనాలతో సుకుమా జిల్లా కేంద్రం నుండి ఎపి సరిహద్దులను ఆనుకోని ఉన్న కుంట వరకు ఈ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. సిపిఐఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర అధ్యక్షుడు , మాజీ యంయల్‌ఎ మనీష్‌కుంజాం, రామ సోడిలు ఈర్యాలీకి నేతృత్వం వహించారు. పాత సర్వేల ప్రకారమే పోలవరంప్రాజెక్టు నిర్మాణంతో శబరి ఎగపోటుకారణంగా ఎపి సరిహద్దులను ఆనుకొని ఉన్న ఛతీస్‌గఢ్ ≫2



శుక్రవారం ముంబయిలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్, సోనియా, స్టాలిన్ తదితరులు

# బిజెపి ఓటమి తథ్యం: రాహుల్

**ముంబయి, సెప్టెంబరు 1:** దేశంలోముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాల నేపథ్యంలో రెండురోజులపాటు ముంబయిలో కొనసాగిన ఇండియా కూటమి భేటీ విజయవంతం అయిందని 28 పార్టీలనేతలు చెపుతున్నారు. ఈకూటమి సమావేశంతర్వాత ఎఐసిసినేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ రానున్నఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు తథ్యమని, కర్ణాటకలో ఏంజరిగిందో తెలిసిందేనని, అదే తీరున తెలంగాణ, ఎంపి, రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా కొనసాగుతుందని రాహుల్ వెల్లడించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ ఎక్కడా చీలిపోలేదని, పార్టీ సిద్ధాంతాల పునాదులపై ఏర్పడిందని గాంధీ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి బిజెపిని కచ్చితంగా ఓడిస్తుందని రాహుల్ స్పష్టంచేసారు. దేశంలోప్రజలు కాంగ్రెస్‌కు బలంలేదని కొన్ని వర్గాలుపేర్కొన్నాయని, అయితే కర్ణాటకలో బిజెపిని ఓడించింది ఎవరని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించిమాట్లాడారు. ముంబయిలోని తిలక్ భవన్‌లో జరిగినీ భేటీలో రాహుల్‌మాట్లాడుతూ దేశంలోని అత్యంతపురాతన రాజకీయ పార్టీపట్ల ప్రధాని మోడీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు భయం పట్టుకుందన్నారు. శివసేన, ఎన్సీపీ రెండూ కూడా కాంగ్రెస్ మిత్రపక్షాలేనని, గడచిన ఏడాదిలో ఈ రెండుపార్టీల్లో చీలికలు వచ్చినా భయపడాల్సింది లేదని, ఆపార్టీల్లోని కొందరు ఎమ్మెల్యేలు బిజెపితో చేతులు కలిపారని ఆయనఆరోపించారు. మహారాష్ట్రలో బిజెపి తుడిచిపెట్టుకు పోతుందని, ఆరాష్ట్రంనుంచి 48 మంది ఎంపిలను ఈసారి ఇండియా కూటమి గెలుచుకుంటుందని అన్నారు.

# ఉమ్మడిగా పోటీ

అంగీకరించారు. ఈనెలాఖరు అంటే 30వతేదీనాటికి సీట్ల పంపకం పూర్తికావాలని నిర్ణయించారు. అలాగే ఇండియాపేరిట రాష్ట్రాల్లో ర్యాలీలు, బహిరంగ సభలుకూడా ప్రారంభించాలని తీర్మానించారు. ఉమ్మడిగానే ఐడియాపేరిట లోక్‌సభ ఎన్ని కల్లో పోటీచేసేందుకు ఏకగ్రీవంగా అంగీకారం కుదిరింది. అయితే రాష్ట్రాల వారీగా సీట్లపంపకంపై సమన్వయకమిటీ పర్యవేక్షణచేస్తుందని పెద్దలు ప్రకటించారు. అందరిమధ్య ఏకాభిప్రాయంకుదిరిందని, ఇపుడు ఇండియా బ్లాక్‌ను చూస్తుంటే బిజెపీ, ఎన్డీయేలకు వణుకుపుడుతోందని పార్టీనేతలు పలువురు సమావేశం తర్వాత వెల్లడించారు. ఇండియా కూటమి తరపున ఈ సారి ఎన్నికల ప్రచారం జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న సందేశంతో ఉండాలనినిర్ణయించారు. అన్ని ప్రాంతీయ భాషల్లోకూడా ఈ ప్రచారంజోరుగా నిర్వహించేందుకు ఇండియా కూటమి నిర్ణయించింది. ప్రస్తుతంఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎక్కడా నేలపై నడవడంలేదని, వాళ్లు మాత్రం మనల్ని ఘమండియా అంటే అహంకార కూటమి అని చెపుతున్నారని ఎన్సీపీ నేత శరద్‌పవార్ విమర్శించారు. పాట్నా, బెంగళూరు సమావేశాల అనంతరం ముంబయిలోజరిగిన మూడో సమావేశం కీలక అజెండాతో ముగించింది. సీట్ల పంపకం, ఉమ్మడి పోటీ, ఉమ్మడిగానే ఇండియా బ్యానర్‌పై ర్యాలీలు, బహిరంగసభలు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఇండియా బ్లాక్ లోగో, జెండాలపైనా ఏకాభిప్రాయానికి రాలేదు. ఇండియా కూటమిగుర్తును కూడా సాధించే దిశగా కూటమి నేతల్లో అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

**కులగణనకు మమత వ్యతిరేకత:** రాజకీయ తీర్మానాల్లో కులగణనకు పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకించారు. బీహార్‌లోని అధికారంలోఉన్న జనతాదళ్‌యునైటెడ్; ఆర్జేడీ, ఉత్తరప్రదేశ్‌నుంచి సమాజ్‌వాదిపార్టీలు కులగణన నిర్వహణకు చేసిన రాజకీయ తీర్మానానికి మద్దతుపలికారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాత్రం వ్యతిరేకించారు. అదేవిధంగా వన్‌నేషన్, వన్ ఎలక్షన్‌ను కూడాఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ అజెండాకోసమేఈనెల 18 నుంచి 22వ తేదీవరకూ ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోందని విమర్శించారు. ఇండియా బ్లాక్ శక్తివంతం కావడంపై బిజెపికి వణుకుపుడుతోందని అందువల్లనే ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి వన్‌నేషన్ వన్‌ఎలక్షన్ బిల్లును ఆమోదింపచేసుకోవాలనిచూస్తోందని బ్లాక్‌నేతలు పేర్కొన్నారు. సీట్ల పంపకంపై ఏర్పాటుచేసిన 13 మంది సభ్యులతోకూడిన సమన్వయకమిటీతోపాటు మరో నాలుగు కమిటీలను ఏర్పాటుచేసేందుకు ఇండియా బ్లాక్ నిర్ణయించింది. ముందుప్రచారపరంగా కూటమిని మరింత శక్తివంతమైన దిశగా నడిపించేందుకు వ్యూహాలు రూపొందించారు. రెండు పర్యాయాలు భేటీ అనంతరం ముంబయి భేటీకి 28 పార్టీలనుంచి మొత్తం 60మందికిపైగా నాయ కులు హాజరయ్యారు. కాంగ్రెస్‌పార్టీనుంచి సోనియాగాంధీ, రాహుల్, ఖర్గేలతోపాటు కెసి వేణుగోపాల్, ఆర్జేడి నుంచి తేజస్వి యాదవ్, లాలూప్రసాద్‌యాదవ్; డిఎంకెనుంచి ఎంకె స్టాలిన్, ఎన్సీపీనుంచి శరద్‌పవార్; సుప్రియా సూలే, ఎన్సీనుంచి ఫరూక్ అబ్దుల్లా, ఆప్‌నుంచి అరవింద్‌కేజ్రీవాల్, పిడిపినుంచి మెహబూబా ముఫ్తీ, శివసేననుంచి ఉద్ధవ్‌థాకరే, జెడియునుంచి నితీష్‌కుమార్, బెంగాల్ సిఎంమమతా బెనర్జీ, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి, సిపిఐనుంచి డి.రాజా, సమాజ్‌వాదిపార్టీనుంచి అఖిలేష్‌యాదవ్ వంటి కీలక నాయకులందరూ పాల్గొన్నారు.

# వన్ ఎలక్షన్

పతి కోవింద్ అధ్యక్షతన కమిటీని కూడాప్రకటించారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంవల్లఎంతో ఖర్చు ఆదా అవుతుందని ప్రధానిమోడీ అనేక సందర్భాల్లో చెప్పకనే చెప్పారు. బిజెపి, ప్రధానిమోడీ కూడా అనేక సందర్భాల్లో ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. పార్టీ మేనిఫెస్టోలో కూడా చేర్చారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అజెండాలో కూడాచేర్చారు. అయితే ఇపుడు కొత్తగా మాజీ రాష్ట్రపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును తీసుకువచ్చే సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుంది. పార్లమెంటరీ స్థాయీ సంఘం, లాక మిషన్, నీతి ఆయోగ్ సంస్థలు అంతకుముందే ఈ బిల్లునుపరిశీలించాయి. తమతమ నివేదికలను కూడా కేంద్రానికి అందచేసాయి. బహుశా ఇందు కోసమే కేంద్రం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఐదురోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరగను న్నాయి. వీటన్నింటికీ నవంబరు చివరినాటికే ప్రకటించాల్సి ఉంది. వచ్చే ఏడాది మేనాటికి లోక్‌సభ పదవీకాలం కూడా పూర్తవుతుంది. ఈలోపు ఐదు రాష్ట్రాల ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు కూడా ఏకకాలంలో నిర్వహించేందుకు వీలుగానే ఈ బిల్లు ఇపుడు హడావిడిగా తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి 1967 వరకూ లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిగాయి. 1968, 1969 సంవత్సరాల్లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు ముందస్తుగానే రద్దయ్యాయి. 1970లో లోక్‌సభను కూడా రద్దుచేసారు. దీనితో ఎన్నికల షెడ్యూలులో అనుకోని మార్పులు వచ్చాయి. లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలు కూడా వేరువేరుగా నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్డీయే ప్రభుత్వం, ప్రత్యేకించి బిజెపి ఈ ఏకకాలంలో ఎన్నికలకు మద్దతిస్తోంది. మోడీ 2020 నవంబరులో ఎన్నికల సంఘం అధికారుల సమావేశంలోనే ఈ ప్రతిపాదనను ప్రకటించారు. భారత్‌లో ప్రతినెలా ఎన్నికలు జరుగుతూన్నయని, దీనివల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతోందని, అందువల్ల ప్రభుత్వ ధనం కూడా వృధా అవుతోందని, ఏకకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించకూడదని ఆనాడుప్రస్తావించారు. అయితే మోడీప్రస్తావిస్తున్న ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌ను ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. తాము స్వేచ్ఛగా నిష్పాక్షిక ఎన్నికలు డిమాండ్ చేస్తున్నామని, ఇప్పటికే భారత్ ఒక్కటిగానే ఉందని, ఎవ్వరూ ప్రశ్నించలేరని, ప్రస్తుత ఎన్డీయేప్రతిపాదన నిష్పాక్షిక ఎన్నికల డిమాండ్‌ను పక్కదారి పట్టించేందుకేనని ఆరోపించింది. సమాజ్‌వాదిపార్టీ నాయకుడు ఎంపి రామ్‌గోపాల్‌యాదవ్ మాటాడుతూ ఈప్రతిపాదన గతంలోకూడా వచ్చిందని, ఈ అంశంపై సమగ్ర చర్చలు జరగాలని సూచించారు. ఐదురోజుల సమావేశాల్లో కేవలం రబ్బర్ స్టాంప్ నిర్ణయాలే ఉంటాయని, ఇది ఎంతయినా తప్పుడు విధానమేనని అన్నారు.



కంప్యూటర్ బటన్ నొక్కి రైతు భరోసా మొత్తాలు జమ చేస్తున్న సీఎం జగన్

# కౌలు రైతులకు చేయూత

సబ్సిడికి సంబంధించి మొన్న వర్షాల వల్లగోదావరికి భారీ వరదలు వచ్చాయన్నారు. ఈ సీజన్ ముగిసేలోపుగానే 4,879 హెకార్డుల్లో రకరకాల పంటలు ఆగస్టులోపు నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా ఈ రోజు రూ.11కోట్లు వాళ్ళ చేతిలో కరెక్టుగా సమయానికి పెట్టడం జరుగుతుందన్నారు. ఈ గొప్ప కార్యక్రమం ద్వారా రూ.1,977 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తూ రైతు నష్టపోకుండా చేయిపట్టుకొని నడిపించే కార్యక్రమం చేసామన్నారు. దాంతో పాటు ఇప్పటికే రూ.38కోట్లు ఫ్లడ్ రిలీఫ్‌లో భాగంగా వాళ్ళందరికి సాయం చేసామన్నారు. వరద వల్ల నష్టపోయిన రైతన్నలకు నారుమడులు, నాట్లు వేసిన పొలాల రైతులందరికి వెనువెంటనే వారిని ఆదుకుంటున్నామన్నారు. పంటలు వేసుకొనేందుకు 80శాతం రాయితీతో వరి విత్తనాలు ఆర్బీకేల ద్వారా ఇప్పటికే సరఫరా చేసి తోడుగా నిలబడగలిగామన్నారు. సహకార రంగంలో గొప్ప మార్పు తెస్తూ అమూల్‌ను తీసుకొచ్చామన్నారు. ఏకంగా 8సార్లు అమూల్ వచ్చిన తరువాత రేటు పెరిగిందన్నారు. కేవలం ఈ నాలుగు సంవత్సరాలు మనందరి ప్రభుత్వంలో జరిగిన మార్పులకు ఇదొక తార్కాణం అన్నారు. ఈ రోజు చేస్తున్నవి కుడా అందులో భాగంగా కొనసాగిస్తున్నామన్నారు. రైతులకు మంచి జరగాలని మనసారా కోరుకుంటూ మంచి చేస్తున్న ప్రభుత్వానికి దేవుడి చల్లని దీవెనలు, ప్రజలు చల్లని ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనసారా ఆకాంక్షిస్తూ బటన్ నొకే ꠲ కార్యక్రమానికి శ్రీకారం చూడుతున్నామన్నారు. ప్రభుత్వానికి దేవుడి చల్లని దీవెనలు, ప్రజల చల్లని ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు సీఎం జగన్ అన్నారు. వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జలవనరుల శాఖా మం త్రి అంబటి రాంబాబు, పశుసంవర్ధక శాఖా మంత్రి సిదిరి అప్పలరాజు, ఎపి అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస జవహర్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమీక్షకు అనుసరణగా వర్షాల కొరత నేపథ్యంలో రాష్ట్రంలో వ్యవసాయరంగ పరిస్దితులు, కంటిన్జెన్సీ ప్రణాళికపై సీఎం సమీక్షను నిర్వహించి పలు సూచనలను చేసారు.

# రోదసిలోకి నేడే ఆదిత్య ఎల్-1

అదే చోటు నుంచి సూర్యయాన్ ప్రయోగిస్తున్నారు. ఈ అంతరిక్ష యాత్ర మొదటిదశలో ఏకంగా 125 రోజులపాటు జరుగుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రయోగానికి ముందు ప్రకటించారు. సూర్యుడికి, భూమికి మధ్యనున్న ఐదు లాగ్రాంజ్ పాయింట్లలో ఎల్1ను ఇస్రో ఎంచుకుంది. భూమికి ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఎల్1 పాయింట్ ఉంటుంది. అక్కడి నుంచి సూర్యగోళం కొన్ని కోట్ల కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయితే ఎల్1 పాయింట్‌లో ఆదిత్య ఎల్1 ఉపగ్రహం క్షేమంగా చేరినట్లయితే అక్కడి నుంచి సూర్య పరిశోధనలకు సాధ్యమవుతుంది. శాస్త్రవేత్తలు ఈ పాయింట్‌నే ఎందుకు ఎన్నుకున్నారంటే సరిగ్గా అక్కడి కక్ష్యలో తిరిగే మన ఉపగ్రహం ఇటు భూమికి గాని, అటు సూర్యుడికిగాని గురుత్వాకర్షణ శక్తి కోల్పోతుంది. ఈ కారణంగా ఎక్కువ రోజులు అదే ప్రాంతంలో ఉండి సూర్యుడి గుట్టురట్టు చేస్తుంది. ఈ ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో ఏడు అత్యంత శక్తివంతమైన పేలోడ్స్‌ను అమర్చారు.

**కొంచెం దూరం దాటితే...**లాగ్రాంజ్ పాయింట్ ఎల్1ను దాటి కొంచెం దూరం సూర్యుడి వైపు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం దూసుకెళితే అనర్థం తప్పదు. శాస్త్రవేత్తలు దీన్ని ముందుగానేఊహించారు. సూర్యుడికి దగ్గరగా వెళుతుంటే గురుత్వాకర్షణ శక్తి పెరిగి మరికొంతదూరం ఆ ఉపగ్రహం మళ్లినట్లయితే అక్కడ ఉన్న వేడికి తట్టుకోలేక ఉపగ్రహం కాలిపోతుంది. ఈ కారణాల చేత కేవలం ఎంచుకున్న ప్రదేశంలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంది. శనివారం పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు 1475 కిలోల బరువుఉన్న ఆదిత్య ఎల్1ను ప్రవేశపెడుతుంది. ఆ తర్వాత మొన్నటి చంద్రయాన్-3 ప్రయోగంలాగే మొదట భూకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని సక్రమమైన మార్గంలో మళ్లిస్తారు. భూకేంద్రాల నుంచి ఎన్ని రైజింగ్ ఆపరేషన్లు జరుగుతాయని ఇస్రోఛైర్మన్ సోమనాథ్‌నుప్రశ్నిస్తే అంతరిక్షంలో చేరిన తర్వాత వాటిసంఖ్య ప్రకటిస్తామన్నారు.

**ఏడు ఉపకరణాలతో ఎంతో మేలు:** ఆదిత్య ఎల్1లో పొందుపరిచిన ఏడు పేలోడ్లు ఎంతో ముఖ్యమైనవి. వీటిలో నాలుగు రిమోట్ సెన్సింగ్ పేలోడ్లు కాగా, మూడు ఇన్‌సైడ్‌టు పేలోడ్లు ఉన్నాయి. వీటిని నాలుగు ఒకచోట, మూడు ఒకచోట అమరిక చేసి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్‌లోని శీర్షభాగంలో హీట్‌షీల్డ్ మధ్య అమ ర్చారు. ఇందులో రెండుఉపకరణాలు సూర్యుడి ఉపరితలాన్ని, అక్కడి నుంచి వస్తున్న కాంతి ఉష్ణోగ్రతలను లెక్కిస్తాయి. మరో రెండు పేలోడ్లు సూర్యుడి నిర్మాణం, రసాయనాలు, పరమాణువులు వంటివి గుర్తించి భూకేంద్రాలకు అప్పగిస్తాయి. ఇంకో రెండు పేలోడ్లు సోలార్ విండ్స్ సమాచారం అందిస్తాయి. చివరిది మాగ్నటిక్ ఫీల్డ్ సమాచారం ఇస్తుంది. ప్రస్తుతం చంద్రయాన్-3లోని ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు కూడా చంద్రుడి రహస్యాలను శోధించి భూకేంద్రాలకు పంపించినట్లే ఆదిత్య ఎల్1 అదే విధంగా సూర్యుడి రహస్యాలను భూకేంద్రాలకు పంపిస్తుంది. **400 కోట్ల వ్యయం** ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆదిత్య ఎల్1 ప్రయోగానికి రూ.400 కోట్లు వెచ్చించినట్లు తెలుస్తోంది. **మొదలైన కౌంట్‌డౌన్:** శ్రీహరికోటలో పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు కౌంట్‌డౌన్ మొదలైంది. 23గంటల 40 నిమిషాల పాటు జరిగే ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండు ద్రవ ఇంధన దశలను నింపుతారు. అనంతరం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక సౌకర్యాలను పరిశీలించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ చంద్రయాన్-3 తెచ్చిన పరిశీలించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఆయనకు ఇప్పటికే షార్‌లోని శాస్త్రవేత్తలు, అధికారులు, సమీపంలోని సూళ్లూరుపేట ప్రజలు కూడా ఘనంగా స్వాగతం పలికారు.

# వివేకా హత్య కేసు.. సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్ రెడ్డి

## తదుపరి విచారణ 22వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. వివేకా హత్య కేసు విచారణ సందర్భంగా అవినాష్ రెడ్డితో పాటు ఇదే కేసులో నిందితులుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వున్న వై.ఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఉదయ్ శంకర్ రెడ్డి ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉదయ్‌కుమార్ రెడ్డిలను పోలీసులు భద్రత మధ్య కోర్టు లో హాజరు పరిచారు. దీనిపై విచారణ జరిసిన సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేశారు. కాగా ఈ కేసులో అ వినాష్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం ఇదిరెండవసారి కావడం గమనార్హం.

# ఛత్తీస్‌గఢ్‌లో రగులుతున్న 'పోలవరం'

లోని ఒకప్పటి బస్తర్ జిల్లా నేటి సుకుమా జిల్లా కుంట బ్లాక్ పరిధిలోని బెంజమ్‌గుండా, మెట్టగూడ, పెద్దకిసోలి, దొంద్ర, అసిరిగూడ, ఇంజారం, ఫందిగొండ, కుంట, వెంకటాపురం గ్రామాలకు ముంపుకు గురవుతాయని, వాటిలో నివశిస్తున్న 18510 మంది ముంపు భారీన పడతారని అప్పటి సర్వేల్లో తెల్చారు. కాని 22 వరదల తరువాత ఆ లెక్కలు కాకిలెక్కలు అని తేలటంతో పాటు లీడార్ సర్వేతో పోలవరం పెగ్‌మార్క్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి. దాంతో ముంపు గ్రామాల సంఖ్య పెరిగింది. పోలవరం వద్ద మొదటి కాంటూరు స్ధాయికి 41.15కి నీటిని నిలిపితె ముంపు గ్రామాల సంఖ్య పెరగవచ్చని తాజా అంచనాలు సూచిస్తున్నాయి. అయితె పోలవరం నిర్మాణం పై ఎపిలో నిర్వహించిన తాజా సర్వేలు, పత్రికా ప్రకటనలు ,ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలు, భూసేకరణ వంటి కార్యక్రమాలు కాని, అటువంటి సర్వేలు కాని సరిహద్దులను ఆనుకొని ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లోకాని, ఒరిస్సాలో కాని జరిగిన దాఖలాలు లేవు. దాంతో పోలవరం నిర్వాశితుల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించాలని, ముంపు గ్రామాలను సర్వేచేసి పూర్తి స్ధాయిలో పునరావాసం కల్పించాలని, మెరుగైన ప్యాకేజి ముంపు భాధితులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆ రాష్ట్ర సిపిఐ నాయకత్వం ర్యాలీకి పిలుపునిచ్చింది. దాంతో శుక్రవారం ముంపు గ్రామాల నుంచి భారీ ఎత్తున ద్విచక్రవాహనాలపై సుకుమా చేరుకోని అక్కడి నుండి 78కిలోమీటర్లల దూరంలో ఎపి సరిహద్దుల్లోని కుంట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ పాలక ప్రభుత్వం తక్షణం సర్వేలు చేపట్టడంతో పాటు దీనిపై కీలకప్రటన చేయాలని ఛత్తీస్ఘడ్ ప్రభుత్వాన్ని నాయకులు డిమాండ్ చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/09/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 921212
2nd Prize Rs.7000/- 95473
3rd Prize Rs.3500/-
23915 32549 41728 55512 62235
65272 66030 75575 86620 90086
4th Prize Rs.200/-
1316 4154 6097 6713 7017 7280 8000
9200 9310 9360
5th Prize Rs.100/-
0401 2609 3333 3902 5339 5357 9111
9355 9628 9676
6th Prize Rs.50/-
0042 1126 2974 4352 5338 7114 8744
0215 1329 2995 4360 5360 7391 8747
0257 1858 3060 4422 5381 7486 8799
0291 1885 3109 4437 5541 7533 8843
0383 1886 3133 4542 5599 7915 9213
0427 2021 3214 4581 5956 7940 9221
0443 2324 3345 4762 6000 8032 9313
0518 2397 3391 4803 6197 8093 9530
0550 2454 3435 4936 6433 8247 9680
0576 2469 3473 4989 6561 8263 9892
0654 2505 3491 5173 6585 8321
0679 2617 3690 5213 6652 8342
0824 2734 4045 5220 6665 8545
0828 2853 4151 5275 6690 8649
1006 2962 4330 5310 6694 8664

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 193120
2nd Prize Rs.7000/- 40284
3rd Prize Rs.3500/-
01478 06705 27624 39043 40136
41762 50802 60844 90839 92791
4th Prize Rs.200/-
0118 1227 2379 2431 4906 5564 5765
7169 7998 9728
5th Prize Rs.100/-
0204 0809 1365 2188 2541 4548 4875
7816 8303 9139
6th Prize Rs.50/-
0130 1647 3590 4989 5901 8179 8999
0258 1706 3733 5047 6158 8275 9010
0540 1946 3931 5125 6383 8289 9035
0547 2038 3937 5149 6553 8312 9040
0567 2177 3938 5176 6689 8360 9160
0662 2276 4024 5225 6724 8400 9282
0687 2702 4229 5227 6878 8420 9348
0698 2891 4276 5264 7260 8637 9398
0716 2968 4613 5292 7429 8788 9453
0726 3003 4638 5318 7466 8804 9921
0979 3153 4666 5608 7488 8841
1173 3375 4678 5671 7625 8880
1356 3458 4933 5741 7656 8891
1532 3521 4955 5838 7765 8938
1571 3563 4959 5900 7838 8959

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/09/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 413830
2nd Prize Rs.7000/- 04916
3rd Prize Rs.3500/-
02497 04812 17380 25734 38262
38334 39228 60148 64369 92385
4th Prize Rs.200/-
0355 0400 0936 3337 3462 4250 4508
4561 4598 7123
5th Prize Rs.100/-
0198 0916 1741 1985 2808 2877 3581
5017 5344 7680
6th Prize Rs.50/-
0030 1040 2699 4473 5802 7652 9296
0213 1128 2803 4480 5934 7743 9344
0240 1149 2812 4516 5995 7824 9491
0275 1219 2903 4555 6113 8025 9507
0307 1319 3120 4579 6359 8181 9563
0347 1382 3306 4731 6549 8216 9653
0420 1418 3563 4803 6660 8312 9911
0514 1633 3707 4875 6771 8370 9942
0542 1769 3726 5221 6959 8446 9968
0646 1996 3877 5264 7110 8694 9995
0698 1999 3882 5314 7134 8777
0734 2238 3935 5558 7159 8823
0839 2334 4030 5672 7429 8978
0889 2389 4041 5673 7431 9009
0991 2467 4256 5700 7622 9079

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 533760
2nd Prize Rs.7000/- 60833
3rd Prize Rs.3500/-
02405 12533 26481 35110 44797
50597 56394 61035 77344 99001
4th Prize Rs.200/-
0424 2194 2218 3931 5241 5418 5866
6861 8374 9067
5th Prize Rs.100/-
0304 1558 4175 4990 5042 5063 5424
5541 7078 7741
6th Prize Rs.50/-
0095 1803 3323 4454 6014 7210 9000
0237 2024 3469 4465 6029 7258 9118
0356 2084 3527 4506 6033 7524 9164
0451 2095 3579 4549 6040 8049 9570
0811 2362 3590 4849 6137 8050 9601
0851 2460 3637 4854 6218 8164 9613
0905 2482 3731 4858 6229 8190 9657
0918 2536 3786 5141 6247 8225 9857
0945 2586 3834 5153 6297 8294 9863
1012 2672 4014 5367 6500 8439 9905
1107 2775 4081 5434 6506 8443
1343 2928 4109 5718 6509 8602
1468 3023 4110 5774 6703 8607
1546 3118 4201 5862 6728 8630
1690 3175 4447 5878 7201 8976

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/09/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 372903
2nd Prize Rs.7000/- 03508
3rd Prize Rs.3500/-
03151 32126 46778 48970 49459
58064 75065 75659 85130 90524
4th Prize Rs.200/-
0904 1476 2694 3913 3991 4241 6025
6496 7508 7927
5th Prize Rs.100/-
0243 1328 1505 1883 2304 3075 4337
5897 7004 8339
6th Prize Rs.50/-
0011 1621 3246 4492 6423 7839 9221
0331 1656 3251 4699 6513 8028 9290
0431 1746 3292 4885 6654 8121 9539
0553 1853 3397 5187 6719 8227 9637
0602 1857 3420 5340 6871 8231 9712
0816 1918 3422 5478 6897 8238 9714
0883 2275 3443 5593 6948 8329 9728
0966 2318 3615 5746 7214 8337 9771
1104 2325 3736 5773 7220 8426 9975
1130 2404 3909 5781 7373 8427 9992
1242 2729 4038 5823 7421 8751
1258 3029 4144 5840 7457 8762
1275 3093 4177 5997 7459 8847
1443 3135 4253 6403 7484 8911
1608 3164 4406 6404 7783 9211

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 187984
2nd Prize Rs.7000/- 48646
3rd Prize Rs.3500/-
00964 22972 27060 50213 55725
59335 61263 89438 99703 99735
4th Prize Rs.200/-
0810 0875 1053 2660 4037 4971 8173
8278 9706 9729
5th Prize Rs.100/-
1293 1549 1687 1832 3057 3623 5147
6355 6406 7677
6th Prize Rs.50/-
0015 1670 3162 4637 6299 7884 9007
0062 2051 3186 4641 6362 7951 9123
0106 2067 3202 4687 6637 7961 9126
0170 2322 3374 5007 6659 8189 9133
0258 2348 3447 5112 6874 8197 9137
0320 2415 3860 5532 6997 8236 9140
0339 2461 4028 5690 7269 8245 9255
0772 2467 4094 5801 7382 8285 9290
0895 2745 4128 5849 7604 8317 9779
0920 2914 4213 5870 7680 8326 9915
1018 3056 4297 6017 7715 8358
1054 3060 4408 6036 7784 8503
1220 3065 4431 6099 7849 8693
1327 3131 4434 6176 7852 8842
1402 3145 4564 6269 7879 8937

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/09/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 497122
2nd Prize Rs.7000/- 35019
3rd Prize Rs.3500/-
07251 09269 33258 55572 60705
62855 72570 72975 86871 99483
4th Prize Rs.200/-
2337 2764 3094 3307 4314 5623 6336
7181 7300 9887
5th Prize Rs.100/-
0056 3024 3633 3634 4147 5148 7221
7413 8661 9169
6th Prize Rs.50/-
0231 1688 2732 4001 6655 7472 9119
0504 1721 2853 4560 6758 7522 9188
0506 1759 2886 4774 6827 7576 9201
0646 1851 2896 4821 6858 7618 9275
0740 1995 3072 4822 6931 7928 9332
0766 2120 3080 4830 6940 7992 9431
0891 2203 3151 5171 6957 8049 9450
0935 2243 3153 5209 7023 8193 9530
0962 2319 3199 5345 7099 8266 9594
0982 2321 3374 5856 7103 8285 9673
1177 2358 3592 5876 7332 8343
1407 2429 3787 6024 7359 8568
1454 2474 3898 6300 7423 8668
1534 2692 3923 6345 7463 8763
1537 2718 3941 6596 7470 9058

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 546437
2nd Prize Rs.7000/- 76120
3rd Prize Rs.3500/-
14391 30869 31174 34384 40320
40412 57252 65794 90491 98784
4th Prize Rs.200/-
0106 1018 1386 1541 1690 3662 5146
5402 6164 6199
5th Prize Rs.100/-
0103 0329 0677 3120 3227 5993 6045
8821 9114 9917
6th Prize Rs.50/-
0023 1057 2440 4056 5572 7838 9006
0040 1086 2568 4063 5581 7855 9064
0057 1131 2592 4134 5709 7904 9210
0059 1375 2654 4139 5813 7935 9214
0312 1411 2815 4246 5952 7974 9248
0336 1563 2847 4437 6269 8198 9383
0407 1655 2861 4473 6313 8534 9402
0422 2014 3480 4492 6339 8628 9844
0460 2047 3492 4521 6505 8638 9891
0536 2063 3630 4652 6546 8665 9980
0587 2144 3744 4704 6685 8767
0626 2248 3858 4961 6723 8811
0683 2262 3968 5011 7089 8879
0933 2266 3998 5556 7193 8881
0951 2316 4021 5566 7384 8996

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/09/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 633529
2nd Prize Rs.7000/- 78612
3rd Prize Rs.3500/-
03303 04041 18095 37446 50575
53211 71888 75952 77654 91317
4th Prize Rs.200/-
0777 0919 2006 2638 2817 2868 5526
5593 6175 7841
5th Prize Rs.100/-
0590 2003 2770 3023 4920 5899 8839
9041 9900 9994
6th Prize Rs.50/-
0259 1898 3449 4411 5562 7259 8945
0433 1923 3460 4492 5684 7286 8959
0534 1991 3462 4515 5759 7307 9064
0627 2032 3482 4659 5894 7499 9132
0693 2310 3533 4731 6083 7563 9174
0751 2477 3542 4770 6208 7801 9636
0798 2626 3558 4784 6321 7976 9681
0851 2740 3563 4816 6396 8082 9718
1083 3069 3644 4983 6407 8092 9836
1112 3128 3656 5102 6434 8145 9999
1171 3214 3665 5149 6490 8287
1268 3218 3673 5302 6595 8423
1307 3318 3843 5314 6597 8520
1751 3388 4030 5348 6622 8629
1802 3448 4127 5455 6811 8870

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 582227
2nd Prize Rs.7000/- 85104
3rd Prize Rs.3500/-
18376 45023 49760 50566 63631
63925 77088 80782 84372 97921
4th Prize Rs.200/-
1367 1603 1638 4036 4346 5970 7184
9330 9460 9857
5th Prize Rs.100/-
0656 1201 2304 3868 4361 5243 5361
5404 7385 9257
6th Prize Rs.50/-
0022 1570 2662 4913 6661 7840 9046
0024 1697 3013 4960 6887 7895 9087
0134 1712 3181 4972 6899 7947 9090
0421 1815 3496 5078 6917 7975 9298
0432 1948 3532 5173 7051 8031 9315
0476 1956 3754 5257 7192 8172 9415
0530 1977 3885 5278 7229 8241 9490
0704 2039 3932 5299 7233 8336 9813
0853 2165 4020 5432 7297 8363 9944
1010 2194 4026 5550 7336 8593 9992
1102 2310 4193 5867 7376 8678
1189 2315 4477 5987 7401 8744
1380 2383 4709 6470 7477 8809
1455 2395 4759 6506 7546 8826
1502 2519 4872 6540 7661 8927

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/09/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 913116
2nd Prize Rs.7000/- 68342
3rd Prize Rs.3500/-
13600 24538 35217 35424 46716
57140 57910 68829 81440 92746
4th Prize Rs.200/-
1327 1741 1792 3436 6689 7745 7962
8827 9042 9843
5th Prize Rs.100/-
1346 1674 2891 4503 5276 5497 5987
8711 8844 9584
6th Prize Rs.50/-
0344 1532 3098 4511 6443 7516 8845
0524 1551 3133 4592 6452 7573 9117
0607 1679 3169 4687 6470 7714 9236
0633 1695 3173 4978 6542 7788 9284
0654 1858 3403 5072 6640 8065 9446
0669 1910 3423 5138 6711 8103 9499
0756 2181 3551 5290 6714 8128 9517
0833 2313 3576 5338 6813 8196 9544
0893 2337 3650 5361 6840 8202 9824
1203 2451 4023 5452 6901 8428 9898
1208 2705 4132 5794 6972 8468
1215 2757 4221 6183 6981 8642
1330 2842 4267 6291 7250 8675
1339 2919 4326 6358 7385 8745
1365 2977 4364 6395 7414 8749

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 389744
2nd Prize Rs.7000/- 67608
3rd Prize Rs.3500/-
12145 23416 34741 45105 45488
56244 67120 78591 89275 91325
4th Prize Rs.200/-
0403 1307 3281 3405 3844 4511 5104
7284 8874 8889
5th Prize Rs.100/-
0344 0948 1598 5854 6304 6570 6930
7921 9452 9615
6th Prize Rs.50/-
0017 1156 2398 3781 5979 7897 9405
0090 1201 2555 3857 6064 8025 9438
0101 1216 2738 4025 6242 8027 9455
0217 1243 2777 4380 6250 8108 9516
0349 1264 2917 4519 6362 8254 9616
0355 1377 3067 4651 6376 8428 9644
0365 1435 3187 4891 6395 8560 9728
0368 1523 3253 4989 6439 8569 9900
0436 1609 3327 5181 6623 8573 9912
0550 1637 3345 5230 7081 8743 9979
0616 1685 3401 5281 7107 8929
0787 2030 3603 5299 7132 9055
0828 2127 3625 5685 7260 9057
0830 2205 3667 5686 7795 9208
1073 2338 3778 5954 7862 9350

# మరో చిరుత

పులి సంచరించడాన్ని సిబ్బంది ట్రాఫ్ సిసి కెమెరాలో గుర్తించారు. దీంతో ఈ ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటైన బోను వద్దఅటవీశాఖ సిబ్బంది మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఇప్పటికే కాలినడక మార్గంలో చిరుతల సంచారంతో భక్తుల భద్రతకు టిటిడి అన్ని విధాలా భద్రతా చర్యలు తీసుకుంది. మధ్యాహ్నాం తరువాత వందమంది భక్తులను గుంపుగా మెట్లమార్గంలో అనుమతించడం, సాయంత్రం 6గంటల నుంచి ఉదయం 6గంటల వరకు ద్విచక్రవాహనాలు నిషేధం, మధ్యాహ్నాం తరువాత 12ఏళ్ళలోపు పిల్లలను, తల్లిదండ్రులను మెట్లమార్గంలో అనుమతించడంలేదు. అంతేగాక దివ్యదర్శనం టోకెన్ భక్తులు వాహనాల్లో తిరుమలకు చేరుకునేలా వీలుకల్పించారు. కాలినడకమార్గానికి సమీపంలోనే అటవీప్రాంతం ఉండటంతో చిరుతను పట్టుకునేందుకు ఏర్పాట్లు చేశామని, ఇందుకోసం కెమెరా ట్రాప్స్‌తో నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నట్లు సిపిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సతీశ్‌రెడ్డి తెలిపారు.

# ఆస్తిలో హక్కు

పిల్లలు చట్టబద్ధమైన వారసులేనని కోర్టు తెలిపింది. అందువల్ల హిందూ వారసత్వ చట్టం కింద హిందూ అవిభాజ్య కుటుంబంలో తల్లి దండ్రులకు వచ్చే పూర్వీకుల ఆస్తిలో ఈ పిల్లలు కూడా వాటా పొందేందుకు హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2011 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. చెల్లుబాటు కాని లేదా రద్దు చేయదగ్గ వివాహాల నుంచి పుట్టిన పిల్లలకు తల్లి దండ్రుల ఆస్తిలో హక్కు ఉంటుందని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయని ధర్మాసనం తెలిపింది. అయితే అలాంటి సంతతికి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉండదంటూ గతంలో సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో ఇప్పటి సిజెఐ ధర్మాసనం విభేదించింది. చెల్లుబాటు కాని లేదా రద్దు చేయదగ్గ వివాహాల ద్వారా పుట్టిన సంతానానికి తల్లిదండ్రులకు వారి పూర్వీకుల ద్వారా వచ్చిన వారసత్వ ఆస్తిలో వాటా పొందే హక్కు ఉంటుందని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

2-9-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
తదియ రా.12-45; ఉత్తరాభాద్ర సా.04-57
వర్జ్యం తె.04-21 ల 05-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించడం మంచిది. వాహన యోగం.

**సింహం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరిగినా మనో ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు, ఓర్పు వహించండి.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. శారీరక శ్రమ అధికం. చర్చలు వాయిదా.

**మీనం:** కుటుంబ సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అష్టవినాయక గృహంలో గదుల వసతి సరిగాలేదు

## లడ్డూల నాణ్యతను పెంచండి
## వైకుంఠ ఏకాదశికి దర్శన టిక్కెట్లు విడుదల చేయండి
## నడకమార్గంలో చిరుతల నుంచి రక్షణకు ఫ్లైఓవర్ నిర్మించండి
## 'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు



**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనానికి తిరుమలకు వచ్చే సామాన్యభక్తులకు వసతికోసం కేటాయించే అష్టవినాయక విశ్రాంతి గృహంలో గదుల్లో వసతులు సరిగా లేవని రాజమండ్రినుండి రాజారామ్, హైదరాబాద్‌నుండి వినత తెలిపారు. సీనియర్ సిటిజన్లకు ఆఫ్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. ఈ ప్రశ్నలకు సమాధానంగా ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లా డుతూ వృద్ధులు,దివ్యాంగులుకు సంబంధించి దర్శన కోటా పరిమితంగా ఉందని, అధికశాతం భక్తుల కోరిక మేరకు ఆన్‌లైన్‌లో ఈ టిక్కెట్లు విడుదల చేస్తున్నామన్నారు. అష్టవినాయక గదులు 55ఉన్నాయని, నాన్‌ఏసి చేసి 150 రూపాయు అద్దె లెక్కన సామాన్యభక్తులకు కేటాయిస్తామ న్నారు. అప్పటివరకు వికాస్‌లో 45గదులను ఏసి చేసి గీజర్ వసతి కల్పిస్తామన్నారు.ధర్మగిరి నుండి గోవింద స్వామి మాట్లాడుతూ 40 ఏళ్ళ క్రిందట లడ్డూల నాణ్యత బాగుండేదని, ఇప్పుడు కలకండ శాతం ఎక్కువైందన్నారు. భక్తులు సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా మెయిల్ ఐడి ఇవ్వాలని కోరారు. ఇందుకు సమాధానంగా అప్పట్లో పరి మితంగా లడ్డూలు తయారుచేసేవారని, ఇప్పుడు రోజుకు 5లక్షల లడ్డూలు తయారుచేస్తున్నాం.దిట్టం ప్రకారం తయారవుతున్నాయని, నాణ్యత పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నామ న్నారు. భక్తులు కాల్‌సెంటర్‌కు కూడా ఫోన్‌చేసి సూచ నలు, సలహాలు ఇవ్వచ్చని తెలిపారు. వైకుంఠ ఏకాదశిప ర్వదినానికి సంబంధించి దర్శన టిక్కెట్లు సెప్టెంబర్ మొదటివారంలో విడుదల చేస్తే బావుంటుందని హైదరాబాద్‌నుంచి శంకర్‌గౌడ్ కోరారు. డిసెంబర్ దర్శన టిక్కెట్ల కోటాతో కలిపి వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. దేశం నలు మూలల నుండి 28 మంది భక్తులు తమతమ సూచనలు, సలహాలు,ఫిర్యాదులు చేశారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి ఇఒ సమావేశం నిర్వహించారు. నంద్యాలనుండి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలోని ఆలయం దేవాదాయశాఖ పరిధిలో ఉందని, ధూపదీపనైవేద్యాలకు సహాయం చేయాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ దేవాదాయశాఖ కమిషనర్‌కు తెలియుజేయాలని ,మేము కూడా సిఫార్సు చేస్తామని తెలిపారు. నెల్లూరునుంచి వెం కటరమణ మాట్లాడుతూ సుదర్శనసత్రంలో మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. దీనిపై స్పందించిన ఇఒ 60 సంవత్స రాల క్రిందట నిర్మించినవని, బోర్డు నిర్ణయం మేరకు మరో మూడు సంవత్సరాల్లో కొత్తవి నిర్మిస్తామన్నారు. తణుకు నుండి చక్రవర్తి మాట్లాడుతూ అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వాలని కోరారు. ఇఒ స్పందిస్తూ ఆఫ్‌లైన్‌లో ఎక్కువమంది క్యూలైన్‌లో వేచివుండటం వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవాలని సూచిం చారు. హైదరాబాద్‌నుంచి రామకృష్ణ మాట్లాడుతూ తిరుమ లలో గదులు దొరకడం లేదన్నారు.దీనికి ఇఒ సమాధా నంగా 50వేలమంది భక్తులు బసచేసేలా గదులు ఉన్నా యి. లక్షమందివరకు భక్తులు దర్శనం చేసుకుం టున్నారు.అందరికీ గదులు దొరకడం సాధ్యంకాదు. తిరుపతిలోనూ బసచేయాలని కోరారు. అనాకపల్లినుండి కృష్ణ మాట్లాడుతూ అన్నప్రసాదంలో అన్నం ముద్దగా ఉంటుందని, నాణ్యత పెంచాలని సూచిం చారు. ఈ ప్రశ్నకు ఇఒ కూడా అంగీకరిస్తూ టెండర్‌ద్వారా బియ్యం కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత తగ్గిందని గుర్తించా మన్నారు. ప్రస్తుతం రైస్‌మిల్లర్లనుండి బియ్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించామన్నారు. మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు తయారు చేస్తామన్నారు.



## సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలు
### టిటిడి పాలకమండలి సభ్యులుగా ముగ్గురు ప్రమాణం

**తిరుమల,సెప్టెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** లక్షలమంది వరకు రోజువారీగా తిరుమ లకు భక్తులు దేవదేవుని దర్శనానికి వస్తున్నారని, వారందరికీ సంతృప్తికర సేవలందించేందుకు కృషి చేస్తామని టిటిడి ఇఒ,పాలకమండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఈయనతో బాటు శుక్రవారం ఉదయం బోర్డు సభ్యులుగా డాక్టర్ కేతనదేశాయ్,తిప్పేస్వామి ప్రమాణస్వీకారం చేశారు. 53వ టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యులుగా వీరు బాధ్యతలు చేపట్టారు. స్వామి వారి సన్నిధిలో బంగారువాకిలిలో టిటిడి జెఇఒ సదాభార్గవి ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండ పంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్ పాల్గొన్నారు.

# అయ్యన్నపై కక్షసాధింపునకే అక్రమ అరెస్టులు: చంద్రబాబు ఖండన

### ప్రభుత్వంపై విమర్శలే నేరమైతే..మంత్రుల వ్యాఖ్యలు, విద్వేష ప్రసంగాలకు జీవితాంతం వారిని జైల్లో పెట్టాలి



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిపై అక్రమ కేసులు, అరెస్టును తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా? అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో పోలీసులే ప్రతిపక్ష నేతలను కిడ్నాప్ చేసే దారుణ పరిస్థితులు దాపురించా యన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించే అయ్యన్నపై అక్రమ కేసులు, అరెస్టుతో కక్ష సాధిస్తున్నారని అన్నారు.ప్రభుత్వాన్ని తూర్పారబట్టే బిసి నేత అయ్యన్నపై చేయని నేరం మోపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అన్నారు. అయ్యన్నపాత్రుడికి 41ఎ నోటీసు ఇవ్వటానికే పోలీసులు వచ్చి ఉంటే.. కిడ్నాప్ తరహాలో ఎయిర్‌పోర్టు నుంచి తీసుకెళ్లాల్సిన , నిర్బంధించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రభు త్వంపై అయ్యన్న విమర్శలే నేరమైతే, మంత్రులు, వైసిపి నేతలు రోజూ చేస్తున్న వ్యాఖ్యలకు, విద్వేష ప్రసంగాలకు జీవితాంతం జైల్లో పెట్టాలని అన్నారు. అసమర్థ మాఫియా పాలకులను విమర్శించక ఏం చేస్తారని, ధైర్యం ఉంటే తమపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెపాలని అన్నారు. జగన్ చేస్తున్న తప్పులు, నేరాల్లో ఇలా అక్రమ కేసులు బనాయించటం ద్వారా పోలీసులు భాగస్వాములయితేవాళ్లు తీవ్రమైన మూల్యంచెల్లిస్తారని చంద్రబాబు హెచ్చరించారు.

# అవయవదానంపై మరింత అవగాహన

## లోకకల్యాణార్థం త్వరలో మహా వరుణయాగం
## 18నుండి 26వతేదీ వరకు ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** అవయవాలను మార్పిడి చేసే అత్యుత్తమ వ్యవస్థ తిరుపతి స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉందని, ప్రాణాపాయస్థితిలో (మరణానికి దగ్గరగా)ఉన్న రోగులనుంచి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వంటి అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చే దాతలకు మరింత అవగాహన కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అవయవాలను దానం చేస్తే అవసరమైన వారికి కొత్తజీవితాన్ని ప్రసాదించవచ్చని అన్నారు. అవయ వదానంపై అందరూ అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయాలని కోరా రు. టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృద యాలయంలో ఇప్పటివరకు 1,882మంది చిన్నారులకు గుండె శస్త్ర చికిత్సలు, ఐదుగుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించా రన్నారు. లోకకల్యాణార్థం త్వరలో తిరుచానూరులో మహావరుణయాగం నిర్వహించను న్నామని చెప్పారు. ఈనెల 18వతేదీ నుండి 26వతేదీ వరకు తొమ్మిదిరోజు లుపాటు తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నందున ఆలయంలో అష్టదళపాదపద్మారాధన,తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊం జల్‌సేవ, సహస్రదీ పాలంకారసేవలు రద్దుచేశామన్నారు.ముందస్తుగా ఆర్జితబ్రహ్మోత్సవం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న గృహస్థులనువారికి సూచించిన వాహనసేవలకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని చెప్పారు. శుక్రవారం ఉదయం అన్న మయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముందు భక్తులనుద్దేశించి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ దేవదేవునికి జర గనున్న బ్రహ్మోత్సవాల్లో సామా న్యభక్తులకు పెద్దపీట వేయను న్నామ న్నారు. వాహనసేవలతోబాటు స్వామి వారి దర్శనం సంతృప్తి కరంగా కల్పిం చేలా చూస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తా మని చెప్పారు.18వతేదీ సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్టు వస్త్రాలు తీసుకువస్తారని, స్వామివారికి సమర్పించిన అనంతరం పెద్దశేషవా హనసేవలో పాల్గొంటారని తెలిపారు. 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్స వం, 26న చక్రస్నానం,ధ్వజావరోహణం నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు 18వతేదీ 2024 సంవత్సరం టిటిడి క్యాలండర్లు, డైరీలు ముఖ్య మంత్రి విడుదల చేస్తారన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయంతో నిర్మించిన 501 ఆలయాలకు ధూపదీపనైవేద్యాలకోసం నెలకు 5వేల రూపాయలు లెక్కన 25.05లక్షలరూపాయలు నిధులు విడుదల చేస్తున్నా మన్నారు. ఈనెల 4వతేదీ నుండి6వరకు తిరుపతి అలిపిరి వద్ద ఉన్న ఎస్వీ శిల్పకళాశాలలో శిల్పాల తయారీ,ఆలయనిర్మాణంపై సదస్సు జరగనుందన్నారు. తెలుగురాష్ట్రాలతోబాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి నిపు ణులు విచ్చేసి మెళకువలను తెలియ జేస్తారన్నారు.నడకమార్గాల్లో భక్తుల భద్రతకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇఒ తెలిపారు. ఆగస్టునెలకు సంబం ధించి 22.25లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా కానుకల ద్వారా హుండీ ఆదాయం 120.05కోట్లు రూపాయలు లభించదని వెల్లడించారు. 1.09కోట్ల లడ్డూలు విక్రయించామని, 9.07లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పిం చారన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసిం హకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ము ఖకుమార్, సిఇ నాగేశ్వ రరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, వసతికల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య ఎల్ 1 విజయవంతం కావాలి
### శ్రీవారిసేవలో ఇస్రో శాస్త్రవేత్తలు

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీహరికోటలోని సతీష్‌దావన్ అంత రిక్షపరిశోధనశాల నుండి శనివారం సూర్యమండలంలోకి ప్రయోగించనున్న ఆదిత్య ఎల్ 1విజయవంతంకావాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవారిని ప్రార్థించినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పటికే చంద్రయాన్ 3 విజయవంతంగా తన ప్రక్రియ ప్రారంభించి భారత్ ఖ్యాతిని ప్రపంచంలో ఇనుమడింపజేసిందన్నారు. ఇప్పుడు ఆదిత్యఎల్ 1 ప్రయోగం విజయవంతమై,భారత్ ఖ్యాతిని ఇనుమడింపజేయాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం నమూనా రాకెట్‌తో వెంకన్న ఆశీస్సులందుకున్నారు.



## ఎన్‌హెచ్‌ఆర్‌ఎస్ జెసి నూతన కార్యవర్గం

**తిరుపతి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ మానవహక్కుల ,సామాజిక న్యాయం కమిషన్ తిరుపతి,అన్నమయ్యజిల్లాల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మానవహక్కుల పరిరక్షణకు కంకణబద్దులుకావాలని కోరుతూ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా బి.బాబు, అన్న మయ్యజిల్లా అధ్యక్షుడుగా దేవరపల్లి వెంకటేశ్, రాష్ట్ర కార్యదర్శిగా ఎ.మునికృష్ణ, కె.దేవరాజులు, ఏ.మోహనరూప, మహిళ విభాగం రాష్ట్రకార్యదర్శిగా డిఎం చంద్ర కళను నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్ రాయ్ ఉత్తర్వులు జారీచేశారు. చిట్టిబాబు నియామకపు ఉత్తర్వులు అందజేశారు.

# చంద్రబాబు అడిగిన ప్రశ్నలపై ప్రభుత్వ పెద్దల మౌనం

## ఇసుక అక్రమ తవ్వకాలపై సిబిఐ విచారణ కోరే దమ్ము ప్రభుత్వానికి ఉందా?
## టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి డిమాండ్



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగేళ్లుగా జగన్‌రెడ్డి ఇసుక మాఫి యా రూ.40 వేల కోట్ల ఇసుక దోపిడీ సాగిందని తెదేపా అధినేత చంద్రబాబు ఆధారాలతో సహ ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడిగితే ప్రభుత్వ పెద్దలు మౌనం వహించారని, కొద్దిరోజుల క్రితం జేపీ పవర్ వెంచర్స్ క్వార్టర్లీ ఆడిట్ రిపోర్టుల్లోని అంశాల ఆధారంగా తాను లేవనెత్తిన ప్రశ్నలపై కూడ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను తన పార్టీ నేతలకు పంచిపెట్టిన జగన్‌రెడ్డి సామంతరాజుల ద్వారా నెలనెలా తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం వచ్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకున్నారనేది రాష్ట్రమంతా విదితమే అన్నారు.. మొన్న మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి జేపీ పవర్ వెంచర్స్ సంస్థ క్వార్టర్లీ ఆడిట్ రిపోర్ట్‌లోని అంశాపై మాట్లాడతారని అనుకుంటే, ఉత్తుత్తి ప్రజంటేషన్‌తో తన ప్రెస్‌మీట్ మొత్తాన్ని కామెడీ షో మార్చారని అననఆనరు.. తనకు అలవాటు లేని పనులు చేస్తే ఇలాగే అభాసుపాలు అవ్వాల్సి వస్తుందని మంత్రికి మొన్నటి ప్రెస్‌మీట్‌తో బాగా అర్థమై ఉంటుందన్నారు. జేపీ పవర్ వెంచర్స్ సంస్థ సబ్ కాంట్రాక్ట్ ఇవ్వటంపై మీడియా ప్రశ్నలకు కూడ పెద్దిరెడ్డి ఎవరో.. ఎవరికో. సబ్ కాంట్రాక్టు ఇస్తే మాకేంటి సంబంధమంటూ అడ్డగోలుగా మాట్లాడారని అన్నారు. ఇసుక అనేది ప్రజా సంపద అని, దానిపై ఒక కంపెనీ వ్యాపారం చేస్తున్నపుడు ఆ సంస్థ సక్రమంగా పన్నులు కడుతుందో, లేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మంత్రిపై ఉందన్నారు. వాస్తవాలు అన్నీ తెలిసి మంత్రి కావాలనే బుకాయించారని ఆయన మాటల్ని బట్టి స్పష్టంగా అర్థమైందన్నారు.జయప్రకాశ్ సంస్థ రాష్ట్రంలో ఇసుక వ్యాపారం చేసి రెండేళ్లలో రూ.107 కోట్లు నష్టపోయారన్నది వారి జీఎస్టీ లెక్కల ద్వారా అర్థమవుతుందని, రాష్ట్రంలోఇసుక వ్యాపారం చేసి, ఒక సంస్థ రెండేళ్లలో రూ.107 కోట్లు నష్టపోయిందంటే ఈ రోజున బడికి వెళ్లే పసిపిల్లాడు కూడ నమ్మే పరిస్థితి లేదన్నారు. తన ధనదాహంతో జగన్‌రెడ్డి భారీ యంత్రాలతో ఇష్టానుసారం రీచ్‌లలో కోట్ల టన్నులు ఇసుక తవ్వకాలు జరపబట్టే నేషనల్ గ్రీన్ ట్రైబునల్ 110రీచ్‌లలో ఇసుక తవ్వకాలు నిలిపేయాలని ఆదేశించిందని గుర్తు చేశారు.రాష్ట్రంలోని కొన్నివందల రీచ్‌లలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకా లపై తక్షణమే సిబిఐ విచారణ జరగాలన్నారు. 40వేల కోట్లు దిగమింగిన ఇసుకా సురుడి మాఫియా ముఠా ఆటకట్టించాలన్నారు.రాష్ట్రంలో ఇసుక తవ్వకాలన్నీ ఎంతో పార దర్శకంగాజరుగుతున్నాయని బుకాయిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సిబిఐ విచారణ జరిపించమని కేంద్రాన్ని కోరేదమ్ము, ధైర్యంఉందా? అని పట్టాభి సవాల్ విసిరారు.

# ఓటమి తప్పదన్న భయంతోనే వైఎస్సార్సీ దొంగ ఓట్లు నమోదు

## ఓటర్ల జాబితా సవరణ పేరుతో అక్రమాలు
## కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు ఫిర్యాదుతో వైఎస్సార్సీ నేతల ఉలికిపాటు
## టిడిపి సీనియర్‌నేత తెనాలి శ్రావణ్‌కుమార్

**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దౌర్జన్యం, దోపిడీలు, విధ్వంసాలతో పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి తన పాలనపై నమ్మకం లేక వచ్చేఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే దొంగోట్లు నమోదు చేయించటం, తెదేపా సానుభూతిపరుల ఓట్లను తొలగించే కుట్రలకు తెరతీశారని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికల మాదిరే రానున్న ఎన్నికల్లో కూడ దొంగ ఓట్లతో గెలవాలన్నదే జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం దురాలోచన అన్నారు. ప్రజాబలం లేదని తెలిసి, అధికారుల సాయంతో మంత్రులు, ప్రభుత్వ పెద్దలు దొంగ ఓట్ల సృష్టిపై దృష్టిసారించారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను తెదేపా అధినేత చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లటంతో వైకాపా ప్రధాన నేతలు, జగన్‌రెడ్డి అనుంగు అనుచరులు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. ఇష్టానుసారంగా ఫామ్-7 దరఖాస్తులు చేసే పనిని తన పార్టీ వారికి అప్పగించారన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేయటం, టిడిపికి పడతాయి అనుకున్న ఓట్లను పోలింగ్ బూత్‌ల వారీగా విడగొట్టటం వంటి పనులు చేస్తున్నారని దుయ్యబట్టారు.. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం యథేచ్ఛగా ఓట్లు తొలగించటంపై టిడిపి అధినేత చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తే వైకాపాకు వచ్చిన ఇబ్బంది ఏంటని? ప్రశ్నించారు. ఆ పార్టీ నేతలు ఎందుకు ఉలికిపడుతున్నారని అన్నారు.



2014లో ఎన్నికలు పూర్తయితే , 2015లో జరిగిన ఓట్ల తొలగిం పుతో అప్పటి తెదేపా ప్రభుత్వానికి ఏం సంబంధం అని అన్నారు. ఓట్లు తొలగిం చాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏముందని అన్నారు. 2015-16లో తెదేపా రాష్ట్రంలో 50లక్షల ఓట్లు తొలగించిందని వైకాపా నేతలు విజయ సాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, సజ్జల వంటి వారు చెప్పటం కేవలం దుష్ప్రచారమే అన్నారు. కేవలం ప్రజల్ని తప్పుదోవ పట్టించటానికి వారు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బూత్‌లు, పోలింగ్ స్టేషన్ల వారీగా ఇన్ని ఓట్లు తొలగించాల్సిందేనని మంత్రులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరు ద్ధంగా ఒక కుటుంబంలోని ఓట్లను పోలింగ్ బూత్‌ల వారీగా ఎందుకు విడగొడుతున్నారో వైకాపా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక ఇంట్లో ఉండే 4,5 ఓట్లను వివిధ పోలింగ్ బైత్‌లకు, ఒక వీధిలోని ఓట్లను పలు రకాల పోలింగ్ స్టేషన్లకు మార్చింది నిజంకాదా?అని ప్రశ్నించారు. పోలింగ్ స్టేషన్‌కు ఇన్ని ఓట్లు చొప్పున తొలగించాల్సిందేనని మంత్రి సీదిరి అప్పలరాజు, మేరుగ నాగార్జున, పెద్దిరెడ్డి బహిరంగంగా ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గంపగుత్తగా నమోదైన ఫామ్-7 దరఖాస్తులపై కేంద్ర ఎన్నికల సంఘం లోతైన విచారణ జరిపి, అనర్హుల ఓట్లు తొలగించి అర్హులైన వారు ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో వైకాపా పాల్పడిన అక్రమాల నిగ్గుతేల్చి తప్పుచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## వైఎస్‌ఆర్ కుటుంబమంటే కాంగ్రెస్‌కు గౌరవం
### షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో సంతోషం: టి సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశే ఖర్‌రెడ్డి కుటుంబమంటే కాంగ్రెస్‌పార్టీకి గౌరవం ఉందని, సముచిత గుర్తింపు నిస్తుం దని, టివైసిపి నేత వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి వస్తే చాలాసంతోషమని తెలంగాణ సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షర్మిల కాంగ్రెస్‌లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన భట్టి ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆదిత్య ఎల్1 విజయానికి శివయ్యకు పూజలు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిధుల తాకిడి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సాంకేతిక రంగంలో తనదైన సత్తా చాటిన ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఇస్రో ఏ ప్రయోగం చేపట్టినా శ్రీకాళ హస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని ఆలయంలో పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో చంద్రునిపై కాలుమోపిన రోవర్ దిగిన స్థలానికి శివుని పేరును పెట్టారని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుం టున్నారు.ఈ నేపథ్యంలో శనివారం సూర్య ప్రయోగాల కోసం ఇస్రో శ్రీకారం చుట్టింది.ఈ నేపథ్యంలో శనివారం ప్రయోగించనున్న ఆదిత్య ఎల్ 1 పి ఎస్ఎల్‌వి సి 57 విజయానికి శివయ్యకు పూజలు నిర్వహించుటకు ఇస్రోకు చెందిన డైరెక్టర్లు డాక్టర్‌మోహన్,డాక్టర్ పాత్ర యశోద,ఎం ఎస్ గుప్తాలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ సాగర్‌బాబు పర్యవేక్షణలో ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్‌ఇన్స్ పెక్టర్ హరి యాదవ్‌లు ఏర్పాట్లు చేసారు. వారు శనివారం ప్రయోగించే గ్రహం విజయవంతం కావాలని కోరుకుంటూ వాయులింగేశ్వరుని సన్నిధిలో పూజలు జరిపారు. జగ్గాలను చల్లగా చూసే తల్లిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి మొక్కుకున్నారు. తరు వాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యే కాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మ వార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్ పెక్టర్ హరియాదవ్ పర్య వేక్షించారు.


**విజయమే లక్ష్యంగా . . .** ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ప్రతి ప్రయోగం ముందు దర్శనం చేసుకో వటం,పూజలు నిర్వహించటం తరువాత విజయవంతమైన తరువాత మొక్కులు తీర్చుకోవటం జరుగుతుందన్నారు.ఇది తమకు సెంటిమెంట్ అని వివరించారు.ఈ నేపథ్యంలో చంద్రయాన్ విజయానికి స్వామిని మోకరిల్లి ధన్యవాదాలు తెలిపా మని శనివారం ప్రయోగించే ప్రతిష్టాత్మక ప్రయోగం విజయం సాధించాలని కోరుకున్నామన్నారు. చంద్రయాన్‌తో ప్రపంచ దేశాల్లో భారత కీర్తి ప్రతిష్టలు మిక్కిలి ఇనుమడించాయన్నారు. ప్రతి ప్రయోగం విజయవంతం కావటానికి స్వామి ఆశీస్సులే ప్రధానం అన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ఉన్నంత సేపు ఏదో తెలియని అనుభూతి కల్గుతుందన్నారు.



శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పూజలు జరుపుతున్న ఇస్రో డైరెక్టర్లు

**రష్యాభక్తుల సందడి:** శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో రష్యాకు చెందిన మహిళా భక్తులు శివయ్య సన్నిధిలో పూజలు జరిపించుకున్నారు. ఇటీవల కాలంలో ప్రతి నెల విదేశీ భక్తులు వస్తున్నారు.ముఖ్యంగా అరబ్ దేశాలు, అమెరికా, రష్యా, మలేషియా భక్తులు స్వామి సేవలో పాల్గొంటున్నారు.ఈ నేప థ్యంలో శుక్రవారం 20మంది రష్యాదేశస్తులు ఆలయంలో భక్తి శ్రద్దలతో పూజలు జరుపుకోవటం ఆలయంలోని కళను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. వారు ఎంతో శ్రద్ధగా ఆలయంలోని శిల్పకళకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారు.కళల పై వారి శ్రద్ధాశక్తులకు ఇదే నిదర్శనం.

## పోలీసులా? వైఎస్సార్సీ ఏజెంట్లా?
### ఇరువర్గాల కొట్లాటలో టిడిపి నేతలపై కేసులు సిగ్గుచేటు
### జగన్ అరాచకాలకు వంతపాడే పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తాం
### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్ధరాత్రి వేళ గోడలు దూకి జనా ల్నిఎత్తుకెళ్లిపోతున్నారు. తెల్లవారుజామున వచ్చిన్కలాక్కుని తీసుకెళ్తున్నారు. వచ్చేది పోలీసులో, కిడ్నాపర్లో తెలియని పరిస్థితి ఇపుడు రాష్ట్రంలో నెలకొందని ఎపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నా యుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాజాగాపల్నాడుజిల్లా మాచర్లపరిధిలోని గొట్టి పాళ్ల గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో తెలుగుదేశం పార్టీ శ్రేణులే ఎక్కువుగా గాయపడ్డా రని, అయినా ఇపుడు విచారణ పేరుతో తెదేపా శ్రేణులను పోలీసులు ఎత్తుకెళ్లటం ఆశ్చర్యం కల్గిస్తోందని అన్నారు. గంగలకుంటకు చెందిన గోలసం శ్రీకృష్ణ, మేడబోయిన శ్రీను (మల్లయ్య), మేడబో యిన పిచ్చయ్య, కడియం వెంకటేశ్వర్లును ఎందుకు, ఎక్కడికి తీసుకెళ్తున్నారో కూడ చెప్పకుండా ఎత్తుకు పోవటం జగన్‌రెడ్డి అరాచకానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంతటి ప్రమాదంలో ఉందో ఈ ఘటనలే ఉదాహరణ అన్నారు. దాడికి గురైన వారికి ఆశ్రయం కల్పిం చినందుకు అరెస్టులు చేస్తారా? అని ప్రశ్నించారు. తల్లిని,చెల్లిని రోడ్డున పడేసిన కసాయికి బాధితులకు అండగా నిలవటం తప్పుగానే కన్పిస్తుందేమో అన్నారు. నిన్నటికి నిన్న ఐటిడిపి కార్యకర్తను అర్ధరాత్రి గోడలు దూకి లాక్కెళ్లి తర్వాత 41 నోటీసులిచ్చేందుకు అని చెప్పటం పోలీసు వ్యవస్థ ఏస్థాయిలో దిగజారిందో స్పష్టమవుతోందని అన్నారు. జగన్ రెడ్డి అరాచకాలకు ఏజెంట్లుగా వ్యవహరించే పోలీసులపై న్యాయపోరాటం చేస్తామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ప్రతి కేసులోనూ ప్రైవేటు కేసు వేస్తామని, అక్రమంగా అదుపులోకి తీసుకున్న తెదేపా శ్రేణులను వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ కార్మిక సమ్మెకు హైకోర్టు అనుమతి

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** డిమాండ్ల పరిష్కారం కోసం విద్యుత్తు కార్మిక సంఘాలు విజయవాడలో నిర్వహించనున్న ధర్నాకు ఏపీ హైకోర్టు అనుమతిని ఇచ్చింది.విద్యుత్తు సంఘాలు తమ సమస్యలపై ఆందోళనకు పోలీసులు అనుమతిని ఇవ్వడం లేదంటూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.తమకు ధర్నాకు అనుమతినివ్వాలని కోరుతూ విద్యుత్తు సంఘాలు వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.వారిక షరతులతో కూడిన అనుమతిని మంజూరు చేసింది.ఈ నెల 10న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటలలోపు ధర్నా చేసుకోవాలని ఉద్యో గుల సంఘానికి సూచించింది.గతంలో పోలీసులు ధర్నాకు అనుమతని ఇవ్వక పోవడాన్ని సవాలు చేస్తూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్,ఏపీ విద్యుత్తు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, ఏపీ విద్యుత్తు ట్రేడ్ యూని యన్‌లు మైకోర్టులో వ్యాజ్యం దాఖల చేసాయి.ఈ కేసులో వాదోపవాదాలు విన్న తరువాత హైకోర్టు ఉద్యోగ సంఘాలకు కారి ్మక హక్కుల పరిధిలో ఆందోళనకు అనుమతించింది. ధర్నాను పూర్తిగా చట్ట పరిధిలో శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగించకుండా నిర్వహించుకోవచ్చునన్నారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్నాకు అనుమతినిచ్చింది.ఆ మేరకు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.24/VMC/CDB/2023-24, Dt.01-09-2023

GGMP, Roads, Engagaing of Water Tankers, Drains, Steps, water supply, RCC, Repairs, HDPE Pipe Line, Pipe Lines, Community Halls, Wall, Culverts, Slabs, Greenery (91 works)-Est. Amount 1646.10 Lakhs

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

వార్త

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే, మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.

-రహీమ్‌ఖాన్

# మాదకద్రవ్యాల ముప్పు!

మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు పదేపదే చెబుతున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం పదిహేనేళ్ల నుంచి ఇరవైఐదేళ్లలోపు యువతీ యువకులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితిలో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకోవడానికి, హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. మహిళలపై నేరాలకు పాల్పడుతున్న నిందితుల్లో అధికశాతం మద్యం మత్తులోనో, లేక ఈ మాదకద్రవ్యాల మత్తులో ఉన్నవారేననే విషయం పోలీసుల దర్యాప్తులో బయటపడింది. 2004లో భారత్‌లో కోటి డెబ్భైలక్షల మందికిపైగా మత్తుమందుల వాడకందార్లు ఉండగా 2015నాటికి అది ఏడు కోట్లకు చేరుకొని ప్రస్తుతం దాదాపు పదిహేను కోట్ల వరకు ఉండవచ్చునని అనధికార అంచనాలను బట్టితెలుస్తున్నది. మత్తుమందుల వాడకంలో పంజాబ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నట్లు సర్వేలో బయటపడింది. ఆ రాష్ట్రంలో యేటా దాదాపు పదివేల కోట్ల రూపాయలకుపైగా ఈ మత్తుమందులపై వెచ్చిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా మత్తుమందుల వినియోగంలో రికార్డుస్థాయిలో ఉన్నట్లు సమాచారం. ఇక తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. నిత్యం ఏదోఒక చోట లక్షలాది విలువ చేసే మత్తుమందులు పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా వీటి వినియోగం, వ్యాపారం ఆగడం లేదు. అయితే పట్టుబడుతున్నది పదోవంతు కూడా లేదనే వాదన తోసిపుచ్చలేం. అన్నిటికంటే అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మల్చుకున్నారు. అంతెందుకు ఉగ్రవాద సంస్థలు సైతం మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయంటే పరిస్థితి ఏస్థాయికి ఎదిగిందో అర్థం చేసుకోవచ్చు. మత్తుముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నాయి. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలా విస్తరించడంతోపాటు రసాయనికాలు తయారు చేసి యాంఫట్‌మైన్‌టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత్‌లో ఈ తరహా మత్తుమందులు పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్నట్లు ఎగుమతి స్థాయికి చేరుకున్నట్లు సమాచారం. అందుబాటులోకి వచ్చినా, వస్తున్న ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ మత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర సంస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయించగలిగే 'క్రిప్టో' కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపు లేకుండాపోయింది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాలకు ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు రెండువేల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. పట్టుబడిన కేసుల్లో పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనో, కఠిన శిక్షలు వేయించలేకపోవడంతో చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని బయటపడగలుగుతున్నారు. తాజాగా హైదరాబాద్ నగరంలో బెంగళూరు నుంచి మాదకద్రవ్యాలను తీసుకొచ్చి రేవ్‌పార్టీలను నిర్వహిస్తున్న ఒక ముఠాలోని ముగ్గురు సభ్యులను నార్కోటిక్స్ బ్యూరో, పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారివద్ద నుంచి దాదాపు ముప్పైమూడు లక్షల రూపాయల విలువైన కొకైన్, ఎల్‌ఎస్‌డి బ్లాట్లు, గంజాయితోపాటు డెబ్భైరెండు వేల నగదు, రెండు కార్లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. వీరు పలువురు సినీప్రముఖులకు సరఫరా చేస్తున్నట్లు దర్యాప్తుఅధికారులు అనుమానిస్తున్నారు. చిత్రపరిశ్రమ డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కోవడం ఇది మొదటిసారికాదు. గతంలో రెండు, మూడుసార్లు పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏకంగా అప్పటి కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి డ్రగ్స్ సరఫరా, వినియోగంలో కొందరు ప్రముఖుల పేర్లు ఉన్నాయని దర్యాప్తు జరుగుతుందని ఆధారాలు లభిస్తే ఎంతటి పెద్దలు అయినా వదిలే ప్రసక్తే లేదని ప్రకటించారు. అప్పుడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు, సినీప్రముఖుల వారి సన్నిహితుల పేర్లు కూడా ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో, ఎవరిపైన చర్యలు తీసుకున్నారో తెలియదు. మళ్లీ ఒకసారి ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగుచూశాయి. కొందరు సినిమా ప్రముఖులను పిలిపించి విచారణ చేశారు. కానీ ఆ కేసు కూడా ప్రశ్నార్థకంగానే మారింది. నైజీరియన్లు పట్టుబడుతున్నారు. శిక్షలు అనుభవించి వచ్చి మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. ఇంత ప్రమాదకరంగా మారుతున్న మాదకద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడాల్సిన గురుతర బాధ్యత పాలకులపై ఉంది. మాటలతో కాకుండా ఆచరణలో చూపించాలి.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించనివాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

## ప్రజావాక్కు

### మితిమీరిన మందుబాబుల ఆగడాలు

మద్యపానంతో ప్రభుత్వానికి ఆదాయం ప్రతి సంవత్సరం ఊహించిన దాని కంటే ఎక్కువ రావడం, మద్యం విచ్చలవిడిగా లభించడంతో మందుబాబులు తనివితీరా తాగడం వల్ల వారి ఆగడాలు సమాజంలో పెరిగిపోతున్నాయి. ప్రతిరోజూ ముఖ్యంగా సెలవురోజుల్లో, మద్యందుకాణాలు, పక్కనే తాగేందుకుఉత్సాహం చూపడంతో కిటకిటలాడుతాయి. అంతేకాకుండా రోడ్డుపక్కన, పార్కుల్లో, విశాల ప్రదేశాల్లో, నిర్మాణదశలో ఉన్న పెద్ద భవనాల్లో యువకులు మద్యంసీసాలతో మధ్యరాత్రి వరకు గడుపుతారు. ఫిర్యాదు చేస్తే ఆ రాత్రివరకు పోలీసులు వారిని వారిస్తారు. తరువాతి చర్యలుఉండవు. కుటుంబ సభ్యులు ఈ మందుబాబులను ఎందుకు వారించరో అర్థం కాదు. ఏదో అప్పుడప్పుడు కుటుంబ సభ్యులతో ఇంట్లో తీసుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు. కానీ రోడ్డుపక్కన పార్కుల్లో మొదలగు ప్రదేశాల్లో మందు కొట్టిదారినపోయే వారినిమందు మత్తులో ఇబ్బందిపెట్టడం చూస్తున్నాం. పోలీసులు కఠినచర్యలు తీసుకుంటే మద్యం అమ్ముడుపోక ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతుందనే ఆలోచన వారి కున్నట్లుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### లెక్చరర్స్ నియామకంలో అక్రమాలు

తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఇంటర్మీడియేట్ స్థాయిలో వివిధసబ్జెక్టులు బోధించడానికిగాను ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందుకోసం నిరుద్యోగులైన డాక్టరేట్ పట్టా పొందిన వారు దరఖాస్తులు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు అయినా కూడా సంబంధిత ప్రిన్సిపల్‌లు క్లాసులలో డెమోలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా డెమోలకు హాజరు కాని వారిని, విద్యాఅర్హతలు లేని వారిని నియమించడం జరిగింది. అట్టి ప్రిన్సిపాల్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. విధుల నుండి తొలగించాలి. నిరుద్యోగ డాక్టరేట్ పట్టభద్రులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

పిల్లలు చదువుకునేందుకు విద్యను, రోగాలబారిన పడితే ప్రజలకుఅన్నీప్రభుత్వ, కార్పొరేట్ వైద్యశాలలో ఉచితంగా వైద్యాన్ని అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ఉచిత పథకాలకన్నా పెరిగిన ధరలను నియంత్రించాలి. శుద్ధిచేసిన తాగునీటిని ప్రజలందరికీ ఉచితంగా అందచేయాలి. నివాసాల వద్ద అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

-సంబాయపాళెం వెంకటేశ్వర్లు, నెల్లూరుజిల్లా

### బకాయిలు విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ప్రతి యేటా స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌నూ అందచేస్తుంది. కానీ గత రెండు సంవత్సరాల నుంచి వీటి బకాయిలను విడుదల చేయలేదు. ఈ కారణంగా కళాశాలల్లో చదువు పూర్తి చేసుకుని, మళ్లీ పీజి లాంటి ఉన్నతవిద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు, ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తోన్న వారికి నిరాశ ఎదురవుతోంది. వారు చదివిన కళాశాలల్లో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో యాజమాన్యం వారు విద్యార్థుల సర్టిఫికెట్స్‌లను వారిదగ్గరే పెట్టుకొని ప్రభుత్వం నుంచి రావాల్సినబకాయిలను వచ్చాకే అందచేస్తామని చెప్పడంతో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలను తీసుకువచ్చినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయంపై ఎటువంటి స్పందన లేదు.

-లింగనబోయిన మహేష్, జనగామ జిల్లా

### తగ్గిన వంటగ్యాస్ ధరలు

ఎట్టకేలకు ఎన్నికల ముందు కేంద్ర మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా చాలాకాలంగా వంటగ్యాస్ ధరలతో విసిగి వేసారిపోయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎలాగోలా మేల్కొని ఒక మెట్టు దిగివచ్చి మరీ వంట గ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించడం ఎంతైనా హర్షణీయం. దీంతో ఢిల్లీలో 14.2కిలోల సిలిండర్ ధర రూ. 1,103ఉండగా ఇప్పుడు రూ.900లకు లభించనుంది. అయితే రాబోయే ఎన్నికల్లో ప్రజల వద్ద నుంచి బాగా మార్కులు కొట్టేయాలనే ఏకైక అజెండాతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది అని సర్వత్రా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం మాత్రం ఈ విమర్శల్ని కొట్టిపారేసింది. కేవలం ఓనం, రాఖీపౌర్ణమి సందర్భంగా మహిళలకు మోడీ సర్కార్ ఇస్తున్న కానుక.

-బి.మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ఎవరికి ఏది భయం!

తెలంగాణ శాసనసభఎన్నికలలో కెసిఆర్ ఓటమి ఖాయమైపోయిందని ఆయన అధికారంపోవడం ఖాయమేనని మరో మూడు నెలల తర్వాత తన ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటూ శేషజీవితాన్ని గడపడం కూడా ఖాయమేనని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు. అలా అనడానికి వాళ్లెవరు? గత ఎన్నికల్లోనూ అచ్చం ఇలానే అన్నారు. చివరకు ఏమయింది? వారికే ఓటమి ఖాయమయింది. ఈ దఫా కూడా అలానే జరుగుతుందేమో ఎవరికి తెలుసు?

-ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాచైతన్యమే అసలైన పరిష్కారం

**సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోద, విజ్ఞానాలను విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతోవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

పాలకులు వ్యాపారులైతే ప్రజలు బికారులవుతారనే చాణక్య నీతిని విస్మరించలేం. ప్రజా సంక్షేమంపై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయని ఆనాడే చాణక్యుడు హెచ్చరించాడు. అప్పట్లోనే రాజులు కూడా వ్యాపార రంగంలో ప్రవేశిస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే ప్రతిపాదనను చాణక్యుడు పూర్తిగా వ్యతిరేకిస్తూ అదే జరిగితే అందులో జరిగే అక్రమాలకు, అవకతవకలకు ఎవరు అడ్డు పడుతారు? ఎవరు నియంత్రిస్తారు? అంటూ అదే జరిగితే ప్రజలు బికారులవుతారని చాణక్యుడు ఆనాడే తీవ్రంగా వ్యతిరేకించాడు. అది అప్పటికీ, ఇప్పటికీ అక్షర సత్యం. రాజులు పోయారు, రాజరికాలు అంతరించాయి. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులే ప్రభువులయ్యారు. ప్రజా రక్షణతోపాటు సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలెన్నో ప్రవేశపెట్టి ప్రజా అవసరాలను తీర్చేందుకు, పర్యవేక్షించేందుకు నిబంధనలు, చట్టాలు చేసుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చాలాకాలం పాటు రాజకీయ నేతలు వ్యాపారాల్లో భాగస్వాములయ్యేవారు కాదు. కాంట్రాక్టులు, ముఖ్యంగా మద్యం వంటి వ్యాపారాలకు దూరంగా ఉండేవారు. వ్యాపారాల్లో కల్తీ, అవినీతి, అవకతవకలు జరిగితే అవి చుట్టుముట్టి తమ రాజకీయ జీవితానికి పరిసమాప్తం పలుకుతాయని భయం ఉండేది. అంతేకాదు, చట్టపరంగా కూడా రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు విధించారు మన రాజ్యాంగ నిర్మాతలు. కానీ పరిస్థితులు మారిపోయాయి. అధికారంలో వున్న ఒక మంత్రో, మరొక నేతనో తన పేరుతోనే, తమ కుటుంబ సభ్యుల పేరుతోనో వ్యాపారం ప్రారంభిస్తే అందులో ఏమైనా అక్రమాలు, అవకతవకలు జరిగితే అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేస్తారా? చర్యలు తీసుకొని ఆ ప్రాంతంలో ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించగలరా? తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశంలో కానీ పెరుగుతున్న అవినీతికి ప్రధాన కారణాల్లో ఇది కూడా ఒకటి. ఏ కుంభకోణాన్ని అయినా తీసుకోండి. పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏదోఒక రాజకీయ నాయకుడికి సంబంధం ఉంటుంది. అందులో కొన్ని మాత్రమే బయటికి వస్తున్నాయి. వెలుగు చూసిన కుంభకోణాల్లో కోట్లాది రూపాయలు ప్రజాధనం కొల్లగొట్టినట్లు బయట పడినా, కేసులు పెట్టినా ఆ డబ్బును తిరిగి రాబట్టుకోలేకపోతున్నారు. వేలాది కోట్ల రూపాయలు దగా చేసిన పెద్దలందరూ హాయిగా జీవించగలుగుతున్నారు. ప్రజారోగ్యంపై దాడి చేస్తున్న కల్తీభూతం గురించి అందరికీ తెలిసిందే. పెట్రోలునే తీసుకుందాం. ఎంత పెద్ద ఎత్తున కల్తీ జరుగుతున్నదో జగమెరిగిన సత్యం. పెట్రోలులో కల్తీ వల్ల వినియోగదారుడికి జరుగుతున్న నష్టం గురించి అటుంచితే కాలుష్యం ఎంతగా వెదజల్లుతున్నదో ఎన్ని కోట్లమంది ప్రజల ఆరోగ్యాన్ని బలి తీసుకుంటున్నదో అంచనాలకు అందవని వైద్య నిపుణులే అంగీకరిస్తున్నారు. ఆ పెట్రోలు బంకులు ఎవరివి? ఎవరి పేరుమీద నడుస్తున్నాయి? వెనుక వున్న పెద్దలెవరు? ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియని విషయాలేమీ కాదు, బహిరంగ రహస్యమే. ఇక కాంట్రాక్టులు. కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న పథకాల పనుల్లో కాంట్రాక్టరు ఎవరు? ఏ రాజకీయ నాయకుడికి ఏయే కాంట్రాక్టులు వున్నాయో తెలియని విషయాలేమీ కాదు. లాభసాటి వ్యాపారం ఏదైనా, ఎక్కడ ఉన్నా అక్కడ కొందరు రాజకీయ నాయకులు వాలిపోతున్నారు. లాభసాటిగా ఉన్న గోదాముల కేటాయింపులు చూడండి. మద్యం విషయం పరిశీలిస్తే వెనుక ఎవరున్నారో, ఎన్ని వేల కోట్ల రూపాయలు చాటుమాటుగా మారుతున్నాయో తెలియని విషయాలేమీ కాదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జరిగిన భాగోతంలో విస్తుపోయే విషయాలు వెలుగు చూసాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు రావడమే కాదు, కేసులు కూడా నమోదు చేశారు. మద్యంలో దేశ వ్యాప్తంగా కూడా కల్తీ విపరీతంగా పెరిగిపోతున్నది. ముఖ్యంగా చీప్‌లిక్కర్ ప్రజారోగ్యాన్ని కబళిస్తున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమై కుంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇక అన్నింటికంటె ముఖ్యంగా ఈ ప్రభావం విద్యా రంగంపై పడుతుండడం ఆందోళనకరం. ఇప్పటికిప్పుడు మొదలైందని చెప్పలేం. ఏనాడో మొదలైనా ఇప్పుడు అదుపు తప్పిపోతున్నది. వారి వ్యాపారాల కోసం కొందరు నేతలు అధికారం ఎక్కడ వుంటే అక్కడ వాలిపోతారు. సిద్ధాంతాలు, నియమ నిబంధనలు, నైతిక విలువలు గాలికి వదిలి రాత్రికి రాత్రే కప్పదాట్లకు పాల్పడుతున్నారు. వారికి కావలసింది వారి వ్యాపారాల అభివృద్ధి,

ఒక్క మాట

ఆస్తుల పరిరక్షణే ఏకైక ధ్యేయం. అందుకు అనుగుణంగానే అడుగులు వేస్తారు. పేర్లు రాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ పార్టీ అధికారం కోల్పోగానే క్షణం ఆలోచించకుండా అధికారంలో ఉన్న పార్టీలోకి దూకే పెద్దలను చూస్తూనే ఉన్నాం. ఇలాంటి ఫిరాయింపు దారులను నియోరిచ్ కుబేరులను, వ్యాపారులను పార్టీలు కూడా రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానించి అందలం ఎక్కిస్తున్నాయి. ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలది అదే పరిస్థితి. వారే కాదు, వారి కుటుంబ సభ్యులను కూడా తమ వారసులుగా రాజకీయ అరంగేట్రం చేయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీలోనే ఉండి ఏళ్లతరబడి జెండా మోస్తున్న సామాన్య కార్యకర్తల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కూడూ, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతామని అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల కొన్ని రాజకీయ పార్టీల నేతల వైఖరి. శిక్షణా తరగతులంటారు, రాస్తారోకోలంటారు, చలో కార్యక్రమాలు అంటారు, సమావేశాలకు సభలకు జనాన్ని తరలించాలంటారు ఇలా ఒకటేమిటి? ఎప్పుడూ ఏదో కార్యక్రమంతో నిర్విరామంగా కార్యకర్తలతో పని చేయించుకుంటుంటారు. తీరా ఎన్నికలో, లేక ఏదైనా పదవులకు ఎంపిక కావలసిన సమయంలో ఈ ఫిరాయింపుదారులు, నియోరిచ్ కుబేరులు ప్రత్యక్షమై తన్నుకుపోతున్నారు. పైకి ఏమనలేకపోయినా జీతభత్యం లేని ఈ సేవలు ఇంకెన్నాళ్లు? అనేవారి సంఖ్య పెరిగిపోతున్నది. అందుకే కొన్ని పార్టీల్లో దిగువ స్థాయి కార్యకర్తలు తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో ఓ పదవి రాకుండా పోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూ ఇల్లూ, ఒళ్లూ గుల్ల చేసుకుంటున్నారు. దీనికి తోడు సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. గతంలో లేదని కాదు, రానురాను పెరిగిపోతుండడంలో కొందరు నాయకులు సైతం అయోమయంలో పడుతున్నారు. పొరుగున వున్న తమిళనాడులో చూస్తున్నాం. తమిళనాడు రాజకీయాలన్నీ సినిమారంగం చుట్టే తిరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కూడా విస్తరిస్తున్నాయి. కేంద్ర పెద్దలు కూడా వారిని ఎలా ఆకట్టుకోవాలనే ప్రయత్నంలో మునిగితేలుతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వున్న వ్యతిరేకతతో తన సినీ గ్లామర్‌ను కలగలిపి ప్రజాభిమానం సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు ఎన్టీ రామారావు. అంతకుముందుగానీ, ఆ తరువాతగానీ ఎంతోమంది సినిమా రంగానికి సంబంధించినవారు రాజకీయాలకు వచ్చినా తమ తమ పరిధుల్లో వ్యవహరించేవారు. ఒంగోలు పార్లమెంటు స్థానానికి సినీ నటుడు కొంగర జగ్గయ్య 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అయితే జగ్గయ్య సినీ గ్లామర్‌ను ఉపయోగించుకుని రాజకీయాల్లోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ 'గీతాంజలి'ని ఆయన పద్య రూపంలో రచించారు. సాహితీ రంగంలో ఆయన ప్రావీణ్యతను, విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటి కాంగ్రెస్ నేత కొత్త రఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యం చేసుకుని టికెట్టు కేటాయించారు. జగ్గయ్య రాజకీయ రంగ ప్రవేశం ఆనాడు ఎలాంటి హంగామాలు జరగలేదు. అలాగే పదవీకాలం అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తన వారసులుగా తన కుటుంబ సభ్యులెవరినీ ఆ ప్రాంత ప్రజల నెత్తిపై పెట్టేందుకు ప్రయత్నించలేదు. తన ఎన్నికల ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌నూ రమ్మని కోరలేదు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అగ్రనటుల సంగతి అటుంచి ప్రజల్లో కొద్దో గొప్పో పేరున్న చిన్నాచితక నటులను కూడా ప్రజలను ఆకర్షించడంలో ఎలా ఉపయోగించుకోవాలనే ఆరాటంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతుండడం దురదృష్టకరం. సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోద, విజ్ఞానాలను విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతోవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి. మొత్తంమీద రాజకీయ రంగం రానురాను కలుషితమైపోతున్నది. గత పదేళ్లుగా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే కప్పదాట్లు ఎందుకు ఎక్కువవుతున్నాయో మనసు పెట్టి ఆలోచిస్తే అందరికీ అర్థమవుతుంది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు. ●

# ఇంటర్నెట్ కాదు క్రీడా నెట్‌లను విస్తరింప చేయాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

జమానా ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ప్రైవేట్ టెలికాం సంస్థలకు పలు రాయితీలు ఇస్తుంటే ఆ సంస్థ సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరగటమే కాక వాటి మధ్యపోటీ కూడా ఎక్కువై, మొబైల్ ఛార్జీలు విపరీతంగా తగ్గాయి. చివరికి ఒక సంస్థ కూడా నెలకు కేవలం 153 రూపాయల పథకం ప్రవేశపెట్టి మొబైల్ ఫోన్లోరోజుకి ఎంత సమయమైనా మాట్లాడే అవకాశమే గాక రోజుకి ఒక జిబి నెట్, 100 ఉచిత మెసేజ్‌ల సదుపాయం అందిస్తుంది. ఈ అపరిమిత కాల్స్ పథకాల ప్రలోభాలతో అధిక సెల్‌ఫోన్ సంభాషణలు ఆరోగ్యానికి హానికరం అనీ తెలిసి కూడా కొందరు, తెలియక మరి కొందరు గంటల కొద్దీ, అవసరాన్ని మించి మాట్లాడుతూ తమ సమయాన్నేగాక అవతలివారి విలువైన సమయాలను కూడా వృధా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్‌లు చౌకగా అందరికీ అందుబాటులోకి వచ్చి కొంత ప్రయోజనం ఉన్నా వాటిలో ప్రసారమయ్యే విశృంఖల, అశ్లీల వీడియోలతో పిల్లలు, పెద్దలు కూడా పెడదారి పడుతున్నారు. సెల్‌ఫోన్‌కు యువత బానిసలుగా మారి క్రీడలకు దూరమై అనారోగ్యాల పాలైపోతున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ల వంటి వాటివల్ల ఛాటింగ్‌లు, చీటింగ్‌లు యూట్యూబ్‌ల్లో అనవసర వ్యక్తిగత విషయాలు ఉన్నవీ, లేనివీ ప్రచారం చేయడం ఎక్కువైంది. మొబైల్ డేటా అతి చౌకగా ప్రజలకి అందించే అతికొద్ది దేశాల్లో మనదేశ కూడా ఉన్నదట. ఒకనాడు నిమిషానికి పది రూపాయలకుపైగా ఉన్న సెల్‌ఫోన్ ఛార్జీలు నేడు కొద్ది పైసలకే తగ్గించారు. ఇది బియ్యం, గోధుమలు, పప్పుదినుసులు, గ్యాస్ వంటి చౌకగా అందించాల్సిన నిత్యావసర సరుకు కాదు. ఈ చౌకమొబైల్ పథకాల వలన కొన్ని టెలికాం సంస్థలు నష్టాల పాలై ప్రభుత్వానికి చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయలు బకాయిపడుతున్నాయి. కనుక సెల్‌ఫోన్ల అతి వినియోగం, దుర్వినియోగం నియంత్రణకు అన్ని పథకాలకు పరిమిత కాల్స్ పెట్టి ఆ తర్వాత నిమిషానికి కనీసం ఇరవై పైసలైనా వసూలు చేస్తే టెలికాం సంస్థలకు కూడా నష్టాలు తగ్గి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఇక క్రీడా నెట్ విషయానికి వస్తే యువత తీరిక వేళల్లో క్రీడా మైదానాలు, క్రీడా సౌకర్యాలు లేక మత్తుమందులా స్మార్ట్‌ఫోన్లకి బానిసలవుతున్నారు. జనాభాపరంగా ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరిన మనదేశం క్రీడారంగంలో చైనా, జపాన్ వంటి పొరుగుదేశాల కంటే కూడా చాలా వెనుకబడి ఉంది. గతంలో హైస్కూల్, కాలేజీల్లో విశాలమైన క్రీడా మైదానాలు ఉండేవి. పాతతరం వారు నిత్యం ఆటలాడుకోవటం, విద్యాలయాలకు నడిచివెళ్లడం జరిగేది. అందుకే షుగర్, బిపి వంటి జబ్బులకు దూరంగా ఉన్నారు. నేటి చదువులేమోబండెడు సిలబస్, అపార్ట్‌మెంట్లు, ఇరుకు సందుల్లో విద్యాలయాలు, పట్టణాల్లో ఎక్కడో ఒక స్టేడియం, అందరికీ అందుబాటులోఉండదు. నేడు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దేశ ఆర్థికాభివృద్ధి, జిఎస్టీ వంటి పన్నులవల్ల ఆదాయం విపరీతంగా పెరిగిపోతోంది. కనుక ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి అక్కడ క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తే యువత తీరిక వేళల్లో ఆటలాడుకునే సౌకర్యం కలగటమేకాక ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా ఉంటాయి. కండగలవాడే మనిషోయ్ అని మన గురజాడ వారు చెప్పినట్లు యువత ఆరోగ్యవంతంగా తయారై క్రీడా రంగంలో కూడా వృద్ధి చెందితే అగ్రరాజ్యాలతో పోటీపడుతుంది. ●

# నాణ్యమైన విద్య అందరికి అందించలేమా?

జి.వెంకటేశ్వరరావు

వేద కాలంలో రాచరిక పాలనలో కొందరికే పరిమితమైన విద్య ప్రజాస్వామ్యం సార్వత్రీకరించి అందరికీ విద్యఅనేది ఆధునిక ప్రజాస్వామ్య దేశాల లక్షణమైంది. ప్రపంచాన్ని మార్చడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని హక్కుల సూర్యుడు నెల్సన్ మండేలా అంటారు. తమ పౌరులందరికీ విద్యను అందించడం ద్వారా నాణ్యమైన జీవితం గడిపేలా చేయడం రాజ్యం బాధ్యత అని ప్రముఖ గ్రీకుతత్వవేత్త ప్లేటో ప్రవచించారు. భారతదేశం 75 సంవత్సరాల అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో కూడా వందశాతం అక్షరాస్యతను సాధించడానికి ఆమడదూరంలో ఆగిపోయింది. ఆరు నుండి 14 సంవత్సరాలలోపు గల అందరికీ ఉచిత సార్వత్రిక విద్యను రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పది సంవత్సరాలలోపు అందించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించి ఆర్టికల్ 45ద్వారా ఆదేశ సూత్రాలలో పొందుపరిచారు. యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ 1959 నవంబరు 20న ఆర్టికల్ 29 ద్వారా ఆరు నుండి 14 సంవత్సరాలలోపు అందరికీ విద్య హక్కుగా అందించాలని సూచించింది. భారతదేశంలో అర్ధశతాబ్దంపాటు అనేక మంది విద్యావేత్తలు, సామాజికవేత్తలు కృషి ఫలితంగా 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21ఏ ఆర్టికల్ చేర్చడంతో విద్యాహక్కును ఈ దేశ పౌరులు పొందగలిగారు. కానీ నేటికీ ఆరు నుండి 14 సంవత్సరాలోపు పిల్లలు 13మిలియన్ల మంది బడిముఖం చూడని వారు ఉన్నారనే వాస్తవం దేశం రాజ్యాంగ లక్ష్యాలను సాధించడంలో తడబాటును తెలియచేస్తుంది. విద్యాహక్కు చట్టం చేసి 13 సంవత్సరాలు గడిచినప్పటికీ విద్యాహక్కును పొందలేని అభాగ్యులు దేశంలో నేటికీ ఉన్నారు. వీరిలో కూడా ఎస్సీ, ఎస్టీలు ఆ తర్వాత బిసిలు అధికశాతంగా ఉండడం శోచనీయం. బడిలో చేరిన పిల్లలు కూడా పదవ తరగతిలోపే 12.6శాతం మంది, ఎనిమిదో తరగతిలోపు మూడు శాతం మంది, ఐదో తరగతి లోపు రెండు శాతం మంది యుడిఐఎస్ఇ 2021-22 ప్రకారం పాఠశాల వదిలి బాల కార్మికులుగా మారుతున్నారు. మన రాష్ట్రంలో ఇది మరింత ఎక్కువగా పదో తరగతిలోపు 16.7 శాతం మంది బడి మానేస్తున్నారు. పాఠశాలలో చేరిన పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అనేది ఎండమావిగానే మారింది అని ఎఎస్ఇఆర్ రిపోర్టు 2022 ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన మూడవ తరగతి పిల్లలు 20.5 శాతం, ఐదవ తరగతి పిల్లలు 43.8 శాతం మంది మాత్రమే ఉన్నారు. 69.6శాతం మంది ఎనిమిదవ తరగతి పిల్లలు మాత్రమే చాలా సాధారణమైన టెక్స్ట్‌ని చదవగలుగుతున్నారు. మూడో తరగతిపిల్లల్లో తీసివేతలు చేయగలిగిన వారు 25.9శాతం ఐదోవ తరగతి పిల్లల్లో భాగాహారం చేయగలిగిన వారు 25.6 శాతం, ఎనిమిదో తరగతి పిల్లల్లో భాగాహారం చేయగలిగినవారు 44.7 శాతం మాత్రమే ఉన్నారు అని ఎఎస్ఇఆర్ రిపోర్టు తెలియచేస్తుంది.



ఈ రిపోర్టులోనే అంకెలు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వాల బాధ్యతను స్పష్టంగా తెలియచేస్తుంది. ఉపాధ్యాయుల కొరత, అదేవిధంగా 65.5శాతం పాఠశాలలో రెండు లేదా అంతకంటే ఎక్కువ తరగతులు ఒకే తరగతి గదిలో బోధించడం అనేది విద్య నాణ్యతలో లోపాలకి కారణాలు. ప్రపంచంలోనే అత్యధికంగా పేదలు 228.9 మిలియన్లమంది ఉన్న దేశం భారతదేశం ఆక్స్‌ఫామ్ నివేదిక 2022 తెలియచేస్తుంది. ఈ కేంద్ర ప్రభుత్వకాలంలో సంపద పంపిణీలో తీవ్ర అసమానతలు విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకంగా ఉన్నాయి. నివేదిక ప్రకారం దిగువ నుంచి 50శాతం ప్రజల వద్ద దేశ సంపదలోమూడుశాతం ఉంటే, మొదటి 30శాతం మంది వద్ద సంపదలో 90శాతం పోగుబడి ఉంది. అంతేకాక మొదటి పదిశాతం మందివద్ద 80శాతం సంపద పోగుపడిందంటే అసమానతలు ఎంత తీవ్రస్థాయిలో ఉన్నాయో అర్థం అవుతుంది. మొదటి ఒక శాతంమంది వద్ద 45.6 శాతం దేశసంపద కేంద్రీకృతమైంది. పిల్లలందరినీ పాఠశాలలో చేర్చడానికి అవసరమైన 1.4 లక్షల కోట్ల నిధిని మొదటి వంద మంది బిలియనీర్లపై 2.5 శాతం టాక్స్ వసూలు చేయడం లేదా మొదటి పది మంది బిలియనీర్ల వద్ద ఐదుశాతం చొప్పున పన్నువిధించడం ద్వారా రాబట్టవచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వ పన్నుల విధానం, అసమానతలు మరింత పెంచేవిధంగా ఉన్నాయి. కొఠారి కమిషన్ సార్వత్రిక విద్యను సాధించడం కోసం జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలని సూచించింది. కానీ ఇప్పటివరకు జిడిపిలో మూడుశాతానికి మించి నిధులను కేటాయించకపోవడం పాలకులకు రాజ్యాంగ లక్ష్యాల సాధనలో చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. బడ్జెట్లో అత్యధిక నిధులను కేటాయిస్తున్న కేరళ ప్రభుత్వం దేశంలోనే సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించిన మొదటి రాష్ట్రంగా ప్రకటించింది. 1990 నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత ప్రభుత్వం తనబాధ్యత నుండి తప్పుకుని విద్యారంగాల్లో ప్రైవేటీకరణ విధానాలు ప్రవేశపెట్టడంతో దేశంలోనే కుటుంబ ఆదాయంలో అధికశాతం విద్యకు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాక ఈ ప్రైవేటీకరణ వలన సమానత్వాన్ని సాధించడానికి బదులు విద్యలోఅసమానతలు ఆర్థిక అసమానతలకు కారణంగా మారింది. రాష్ట్రంలోజీవో 117 పేరుతో పాఠశాలలో విలీనం, ఉపాధ్యాయుల పోస్టులు కుదింపు దీనిలో భాగంగానే చూడాలి. భారతదేశంలో సామాజికంగా బాలికలకు విద్యను అందించడంలో తల్లిదండ్రుల అభిప్రాయాలు బాలికల విద్యకు ఆటంకంగా ఉన్నాయి. పాఠశాల స్థాయిలో బాలికలు బడి మానేయడానికి పాఠశాలలో టాయిలెట్ల సౌకర్యం లేకపోవడం పాఠశాల అనంతరం ఇంటి పనులు చేయవలసి రావడం, బాలికల రక్షణకు సంబంధించిన ఆందోళన వంటి కారణాలు చదువుకు ఆటంకంగా ఉన్నాయి. ఆధునిక డిజిటల్ యుగంలో విద్యార్థుల మధ్య డిజిటల్ విభజన కూడా విద్యా అసమానతలకు కారణం అవుతుంది. మానవాభివృద్ధి సూచీలో 191 దేశాల్లో 132వస్థానానికి భారతదేశం పడిపోవడం అనేది దేశఅభివృద్ధిలోని డొల్లతనాన్ని తెలియచేస్తుంది. దేశ అక్షరాస్యతను 100 శాతం పెంచడానికి, అందరికీ విద్య నుండి అందరికీ నాణ్యమైన విద్య దిశగా పయనించడానికి ప్రధాన అవరోధాలుగా ఉన్నసంపద పంపిణీని సరిచేయడం, విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించడం, లింగ వివక్షతరూపుమాపడం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు పూరించడం, టాయిలెట్ల వంటి ప్రాథమిక సౌకర్యాలను పెంచడం ద్వారా మాత్రమే భారతదేశం నిజమైన అభివృద్ధిని సాధించగలదు. ●

# ఇడి,ఐటి దాడులు మరింత పెరుగుతాయ్..జాగ్రత్త

## ఇండియా కూటమి సమావేశం తర్వాత మల్లికార్జున్‌ఖర్గే




**ముంబయి, సెప్టెంబరు 1:** ప్రతిపక్షాల మహాకూటమి ఇండియా రెండు సమావేశాలు విజయవంతం కావడంతో బిజెపి, ఎన్డీయే కూటమిలో గుబులు బయలుదేరిందని, ప్రధానిమోడీచేస్తున్న ప్రసంగాలే ఇందుకు ఉదాహరణఅని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సిబిఐ, ఇడి, ఆదాయపు పన్నుశాఖ దాడులు మరిన్ని పెరుగుతాయని, ఇండియా కూటమి నేతలందరూ సిద్ధంగా ఉండాలని సవాళ్లకు ఎదురీదే శక్తితో ముందుకు పోవాలని ఖర్గే పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఇటీవలిప్రసంగాల్లో ఇండియా కూటమిని విమర్శించారని, అంతేకాకుండా పవిత్ర భారత దేశం పేరును ఒక ఉగ్రవాద సంస్థతోను,బానిసత్వానికి గుర్తుగాను పోల్చారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నాయకులపై ఇడి,ఐటి దాడులు కొత్తకాదని పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల జరుగుతున్నాయని, గతవారంలో జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్‌లలోకూడా జరిగిన అంశాన్ని ఖర్గే గుర్తుచేసారు. సమాజంలోని ప్రతి వర్గం అంటే రైతులు, యువత, మహిళలు, సామాన్యమధ్యతరగతి ప్రజలు, మేధావులు,ఎన్జీవోలు, జర్నలిస్టులు అందరూ కూడా బిజెపి అధికార దుర్వినియోగం ఎదుర్కొంటున్నారని, 140 కోట్ల భారతీయులు ఇపుడు తమతమ సమస్యలనుంచి అధిగమించేందుకు ప్రత్యామ్నాయం బలంగా కోరుతున్నారన్నారు. విషపూరిత మతవిధానం బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు పెంచిపోషించాయని, తొమ్మిదేళ్లుగా దేశంలో విస్తృత వ్యాప్తిచేసాయని ఆయన ఆరోపించారు. విద్వేషనేరాలు కూడా అమాయక రైలు ప్రయాణీకులపైనా, అమాయకులైన పాఠశాల విద్యార్థులపైనా నమోదుచేస్తున్నారన్నారు. అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారాలుచేసిననిందితులు విడుదలయితే వారిని సత్కరించి గౌరవిస్తున్నారని, దేశంలో అత్యంత కీలక రాష్ట్రంలో ఇవి చోటుచేసుకున్నాయని, దీన్నిబట్టిచూస్తే మహిళలను నగ్నంగా ఊరేగించినా కేసులు ఉండటంలేదని మోడీజీ భారతావనిలో కార్గిల్ హీరో భార్యను కూడా విడిచిపెట్టలేదని ఆరోపించారు. దళితులు, గిరిజనులపైనా మూత్రం పోసిన నాయకులున్న దేశం మనది అని విదేశాలు విమర్శిస్తున్నాయని, నిందిఉతులు స్వేచ్ఛగా తిరిగేందుకు బిజెపి ప్రభుత్వం అనుమతిస్తోందన్నారు. రాష్ట్రాలకు పన్నులవాటా అందడంలేదని, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ఎంఎన్‌రేగా నిధులు అందడంలేదన్నారు. ప్రత్యేకగ్రాంట్లు, నిర్దిష్టపథకాల గ్రాంటులు కూడా విపక్ష పాలిత రాష్ట్రాలకు లేవని, ఆర్థికసంఘం సూచనలు విస్మరించారన్నారు. పెట్టుబడిదారులు తమతమ పెట్టుబడులు, ప్రాజెక్టులను విపక్ష పాలిత రాష్ట్రాలనుంచి తరలివెళ్లేవిధంగా బిజెపి ఒత్తిడితెస్తోందని, విధిలేక వారందరూ బిజెపి పాలిత రాష్ట్రాలకు వెళుతున్నారన్నారు. మొత్తం వ్యవస్థలను తన గుప్పిట్లో ఉంచుకోవాలని బిజెపి చూస్తోందని, ఈడీ చీఫ్ నియామకం, సిబిఐ డైరెక్టర్ల నియామకాలనుంచి ఎన్నికల సంఘం కమిషనర్లు, చివరకు ఉన్నతన్యాయస్థానాల్లో జడ్జిల నియామకాలు కూడా తమ కనుసన్నల్లో జరగాలనే కోరుతోందని ఖర్గే ఆరోపించారు. పార్లమెంటులోప్రతిపక్ష నేతల ప్రసంగాలను సంసద్ టివి సెన్సార్‌చేస్తోందని, ఇపుడు ఇండియా బలం చూసి బిజెపి, ఎన్డీయేలకు వణుకుపుడుతోందన్నారు.

## ఇండియా కూటమిలో అనుకోని అతిథి

### విస్తుపోయిన కాంగ్రెస్ నాయకులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ముంబైలో రెండు రోజులపాటు నిర్వహిస్తోన్న ఇండియా కూటమి సమావేశానికి రాజ్యసభ సభ్యుడు కపిల్‌సిబాల్ హాజరవడం కాంగ్రెస్ నాయకులను ఒకింత గందరగోళానికి గురి చేసింది. కపిల్ సిబాల్ దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఏడాది ఆ పార్టీని వీడి సమాజ్‌వాది పార్టీ మద్దతుతో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ క్రమంలో సిబాల్ రాక కాంగ్రెస్ నేతలను ఆశ్చర్యానికి గురిచేసినట్లుగాసంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ కూటమి సమావేశానికి కపిల్ సిబాల్‌కు ఆహ్వానం లేదు. ఆహ్వానంలేని కపిల్ సిబాల్ ఈ భేటీకి హాజరుకావడంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే దృష్టికి తీసుకువెళ్లారు. అయితే సిబాల్ రాకపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం అభ్యంతరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. కాగా సమావేశం అనంతరం కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీలకు దూరంగా ఇతర కూటమి నేతలతో కలిసి కపిల్ సిబాల్‌కనిపించడం గమనార్హం. పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ మాన్, సేన ఎంపి సంజయ్‌రౌత్ తదితరులతో కలిసి మాట్లాడారు. వేణుగోపాల్ అభ్యంతరాలపై సేన ఎంపి సంజయ్‌రౌత్ ఆయనకు సరి చెప్పారు. ప్రస్తుతం ఆయన స్వతంత్ర ఎంపి అయినందున ఆయన ఎక్కడికయినా రావచ్చని ఆయన చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

## రష్యాకు రామస్వామి ఆఫర్!



**మాస్కో, సెప్టెంబరు 1:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష పదవి రేసులో నిలిచేందుకు పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి రష్యా విషయంలో విభిన్న వైఖరిని ప్రకటించారు. అమెరికాకు ప్రధాన అడ్డంకిగా మారిన చైనాను ఎదుర్కొనే సమయంలో రష్యా చాలా కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. మాస్కోను ఎట్టి పరిస్థితుల్లో బీజింగ్ పక్షాన చేరనీయకూడదన్నారు., తాను ఎన్నికల్లో గెలిచి శ్వేత సౌధంలో అడుగుపెడితే ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రష్యాకు మంచి డీల్‌ను ఆఫర్ చేస్తానని ప్రకటించారు. రామస్వామి మీడియా సంస్థతో మాట్లాడుతూ తాను అధ్యక్షుడినైతే, ప్రస్తుతం ఉక్రెయిన్-రష్యా మధ్య ఉన్న సరిహద్దులను యథాతథంగా ఉంచేసేలా చేయడంతో పాటు, నాటోలో ఉక్రెయిన్‌కు స్థానం ఇవ్వకపోవడం, ఆంక్షల తొలగింపు వంటి నిర్ణయాలు తీసుకొంటారని వెల్లడించారు. దీనికి ప్రతిగా రష్యా కూడా చైనాతో సైనిక బంధం నుంచి వైదొలగాల్సి ఉంటుందన్నారు. స్పష్టమైన దార్శనికతతో ఉన్నాను. పుతిన్ అంగీకరించేలా ఓ ఒప్పందం చేసుకొంటాను, అది అమెరికన్ల ప్రయోజనాలను కూడా కాపాడుతుంది. అదేంటంటే, ప్రస్తుత్తం రష్యా- ఉక్రెయిన్ మధ్య నియంత్రణ రేఖలను యథాతథంగా ఉంచేస్తాను. కీవ్‌కు నాటోలో స్థానం ఇవ్వం. పుతిన్ ఒప్పందాన్ని అంగీకరించేందుకు ఇవి చాలు. ఇందుకు ప్రతిగా మెరుగైన ఆఫర్లు కూడా అమెరికాకు లభించాలి. చైనాతో సైనిక బంధం నుంచి వైదొలగాలి. వాస్తవానికి ఈ బంధం నేడు అమెరికా ఎదుట ఉన్న అతిపెద్ద ముప్పు. 1972లో నిక్సన్ చేసిన దానికి పూర్తిగా రివర్స్‌లో చేస్తాను' అని వివరించారు. పశ్చిమార్థ గోళం నుంచి రష్యా సైనిక బలగాలు తగ్గించుకొనేలా చేస్తానని రామస్వామి పేర్కొన్నారు. మాస్కోతో ఆర్థికసంబంధాలను పునరుద్ధరిస్తానన్నారు. అప్పుడు చైనాతో అవసరం మాస్కోకు తగ్గిపోతుందని వివరించారు. ప్రస్తుతం తాము రష్యాతో సంబంధాలు తెంచుకోవడం వల్లే చైనా పశ్చిమ దేశాలకు విలువైనదిగా మారిందన్నారు.

## ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్ ప్రయోగాలు

### ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్



**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం తర్వాత ఈ ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నట్లు ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రాకెట్ ప్రయోగానికి ముందు ఆనవాయితీగా సమీపంలోని సూళ్లూరుపేటలో వెలసిన శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవిని దర్శించుకొని పూజలు చేశారు. ఇటీవల సైన్స్ కార్యక్రమాలలో దైవ పూజలు ఎందుకన్న విమర్శలు వినిపిస్తున్నప్పటికీ సోమనాథ్ తన నమ్మకాన్ని మరోసారి స్పష్టం చేశారు. చెంగాళమ్మ ఆలయంలో పూజల అనంతరం స్థానికులు సోమనాథ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని అమ్మవారిని దర్శించి మొక్కుకున్నట్లు చెప్పారు. శనివారం జరిగే ఈ ప్రయోగ విజయంపై తమకు ఎంతో నమ్మకం ఉందన్నారు. చంద్రయాన్-3 సక్సెస్‌తో తమ బాధ్యత మరింత పెరిగిందని, ప్రస్తుతం జాబిల్లిపై ప్రజ్ఞాన్ రోవర్ బుడిబుడి అడుగుల సన్నివేశాలను మీరంతా చూస్తున్నారు కదా అని నవ్వుతూ మాట్లాడారు. భవిష్యత్తులో జరిగే ప్రయోగాల గురించి ఆయన చెప్తూ అక్టోబర్‌లో గగన్‌యాన్‌కు సంబంధించిన ముందస్తు ప్రయోగం ఉంటుందన్నారు. మానవ రహిత గగన్‌యాన్‌ను ఖచ్చితంగా ప్రయోగిస్తామని చెప్పారు. అనంతరం జిఎస్‌ఎల్‌వి మార్క్2 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని సోమనాథ్ చెప్పారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో మూడవ ప్రయోగం కూడా త్వరలోనే జరుగుతుందన్నారు. ఆ తర్వాత మరొక పిఎస్‌ఎల్‌వి, వీలయితే ఎల్‌విఎం3 ప్రయోగాలు కూడా ఇదే ఏడాది నిర్వహిస్తామని చెప్పారు. ఆదిత్య ఎల్1ను గురించి ఆయన మాట్లాడుతూ తాము ఎల్1 పాయింట్‌కి ఉపగ్రహాన్ని చేర్చడం కోసం 125 రోజుల సమయం పడుతుందని చెప్పారు. రాకెట్ ప్రయోగం తర్వాత ఎన్నిమార్లు భూకేంద్రాల నుంచి దాన్ని నియంత్రిస్తామన్నది చెబుతామని పేర్కొన్నారు. చైర్మన్ వెంట షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ ఇంట్లో యువకుడు దారుణ హత్య

**లక్నో, సెప్టెంబరు 1:** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో దారుణం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ నివాసంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. కాగా మంత్రి ఇంట్లో మృతి చెందిన యువకుడు కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ కొడుకు వికాశ్ కిషోర్ స్నేహితుడిగా పోలీసులు గుర్తించారు. మృతుడి పేరు వినయ్ శ్రీవాస్తవగా పోలీసులు నిర్ధారించారు. సోమవారం తెల్లవారుజాము 4.15 గంటలకు ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ఘటనాస్థలి నుంచి మంత్రి కుమారుడి పేరుతో ఉన్న లైసెన్స్ పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసునమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ఘటనపై కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ స్పందించారు. తన నివాసంలో యువకుడి హత్య జరిగిన సమయంలో తన కొడుకు ఇంట్లో లేడని కేంద్ర మంత్రి తెలిపారు. కాగా కౌశల్ కిషోర్ ప్రస్తుతం కేంద్ర గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ సహాయశాఖ మంత్రిగా ఉన్నారు. స్వయంగా కేంద్ర మంత్రి ఇంట్లోనే యువకుడు దారుణ హత్యకు గురికావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానంద కుటుంబంతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** గతవారం చెస్ ప్రపంచకప్‌లో రజత పతకం సాధించి చరిత్ర సృష్టించిన తమిళనాడు చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానందను ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. ప్రజ్ఞా, అతని తల్లి దండ్రులను ప్రధాని నిన్న ఆయన నివాసానికి పిలిపించుకున్నారు. చెస్ మేధావిని అభినందించిన ప్రధాని అతని తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడారు.

వారితో ఫొటోలు దిగారు. వీటిని సోషల్ మీడియాలో షేర్ చేసిన మోడీ తన ఇంటికి విశిష్ట అతిథులు వచ్చారని ట్వీట్ చేశారు. ప్రజ్ఞానందను అతని కుటుంబంతో సహా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. పట్టుదల, తపనకు నిదర్శనం ప్రజ్ఞానంద, నిన్ను చూసి గర్విస్తున్నా అని పేర్కొన్నారు. మరోవైపు ప్రజ్ఞానందపై ప్రశంసలు, ప్రోత్సాహకాల వర్షం కురుస్తోంది.

తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రోత్సాహక బహుమతి కింద రూ.30 లక్షల నజరానా అందించారు. వ్యాపార దిగ్గజం ఆనంద్ మహీంద్రా అతని తల్లిదండ్రులకు ఎక్స్ యూవీ 400 ఎలక్ట్రిక్ కారును బహుమతిగా ఇస్తానని ప్రకటించారు.

## 12 యేళ్లలో 42.5 కోట్లకు విమానప్రయాణికులు

### దేశీయంగా పెరుగుతున్న ఎయిర్‌ట్రాఫిక్

### కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత్‌లో విమాన యానం చేసే ప్రయాణీకుల సంఖ్య 2035 నాటికి 42.5 కోట్లకు చేరుతుందని పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. దేశీయ ఎయిర్‌ట్రాఫిక్‌లో 25శాతంపెరిగి 1.21 కోట్లమందికి ప్రయాణీకులు పెరిగారని, అంతకుముందు ఏడాదితోపోలిస్తే 25శాతంపెరిగినట్లు తేలిందన్నారు. ప్రస్తుతం 14.5 కోట్లమంది విమానాల్లోప్రయాణిస్తున్నారని, రానురాను ఈసంఖ్య 42.5 కోట్లకు చేరుతుందని అన్నారు. దేశంలోని పౌరవిమానయాన రంగం అంతర్జాతీయ సంస్థలను కూడా ఆహ్వానిస్తోందని, భారత్‌లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని ప్రోత్సహిస్తోందన్నారు. గ్వాలియర్‌లో జరిగిన అంతర్జాతీయ ఏరోస్పేస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ పౌరవిమానయానరంగంలో ప్రాంతీయ ఎయిర్ కనెక్టివిటీని పెంచామని, దీనివల్ల దేశంలో నాలుగు ప్రాంతీయ క్యారియర్లు వచ్చాయని అన్నారు. దేశంలో పౌరవిమానయాన రంగానికి మంచి భవిష్యత్తు ఉందని, అందువల్లనే ఏరోస్పేస్ కంపెనీలు తమతమ యూనిట్లను భారత్‌లో ఏర్పాటుచేయాలని మంత్రి సింధియా ఆహ్వానించారు. కేవలం సేవల పరంగానే కాకుండా,ఉత్పత్తిపరంగాకూడా భారత్‌లో వైమానిక రంగానికి అపార అవకాశాలున్నాయని అన్నారు. సమ్మిళిత అంతర్జాతీయ విలువల సమాహారంవైపు కదలిక అన్న సందేశంతో ఈ ఏరోస్పేస్ సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐఐ నిర్వాహకులు వెల్లడించారు.

## ఓవైసీ ర్యాలీలో పాక్ అనుకూల నినాదాలు, కేసు నమోదు



**రాంచీ, సెప్టెంబరు 1:** ఝార్ఖండ్‌లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ పాల్గొన్న ఎన్నికల ప్రచార ర్యాలీలో ఓ యువకుడు పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేయడంపై తాజాగా కేసు నమోదైంది. డుమరీ నియోజకవర్గ ఎమ్మెల్యే జగర్నాత్ మహాతో మృతితో ఖాళీ అయిన స్థానానికి సెప్టెంబరు 5న ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో ఎంఐఎం తరఫున అబ్దుల్ మొబిన్ రిజ్వీ పాల్గొంటున్నారు. మొబిన్‌కు మద్దతుగా మజ్లిస్ పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కూడా పాల్గొన్నారు. అయితే ఓవైసీ ప్రసంగిస్తున్న సమయంలో ర్యాలీకి హాజరైన ఓ యువకుడు పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో పోలీసులు యువకుడితో పాటు మజ్లిస్ అభ్యర్థి ఎండిఅబ్దుల్ మొబిన్ రిజ్వి, ర్యాలీ నిర్వాహకుడు ముజఫర్ హాసన్‌నురానీ, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినందుకు కేసు పెట్టారు. అయితే వైరల్ అవుతున్న వీడియో నకిలీదని, ట్యాంపరింగ్ జరిగిందని ఝార్ఖండ్ ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డిషాకిర్ పేర్కొన్నారు.

## హాసన్ ఎంపి ప్రజ్వాల్‌రేవన్న ఎన్నికచెల్లదు - కర్ణాటక హైకోర్టు తీర్పు



**బెంగళూరు, సెప్టెంబరు 1:** కర్ణాటకలోని హాసన్ నియోజకవర్గటంనుంచి జెడిఎస్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయిన ప్రజ్వాల్‌రేవణ్ణ ఎన్నిక చెల్లదనికర్ణాటక హైకోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. మాజీ ప్రధాని దేవెగౌడ మనుమడు అయిన ప్రజ్వాల్ రేవణ్ణ హాసన్‌నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. జస్టిస్ కె నటరాజన్ తన తీర్పులో రేవణ్ణ ఎన్నిక చెల్లదని నిర్ధారించారు. జి.వేవరాజెగౌడ అనే ఓటరు ఈనియోజకవర్గం పరిధిలోని ఓటరు ఈ కేసును దాఖలుచేసారు. బిజెపినుంచి పోటీచేసి ఓటమి చెందినఎ మంజు అనే నాయకుడు కూడా రేవన్న ఎన్నిక చెల్లందని సవాల్‌చేసారు. ఎన్నికల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డారని, ఎన్నికలప్రక్రియ నియమనిబంధనలకు విరుద్ధంగా ప్రజ్వాల్‌రేవన్న ఎన్నిక జరిగిందని వారు వాదించారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజ్వాల్‌రేవన్న ఒక్కరు మాత్రమే జెడిఎస్‌నుంచి ఎన్నికయ్యారు. ఆనాడు బిజెపి టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయిన మంజు ప్రస్తుతం జెడిఎస్‌లోనే చేరి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఎన్నికల్లో రేవన్న అక్రమాలకు పాల్పడ్డారని, ఆయన ఆస్తులను ఎన్నికల సంఘానికి నివేదించలేదని వాదించారు. జస్టిస్ నటరాజన్ ఈ తీర్పు వివరాలను కోర్టు హాలులో చదివి వినిపించారు. పిటిషనర్లు దాఖలుచేసిన పత్రాలను కోర్టు అనుమతించిందని, సమగ్ర వాదనల అనంతరం ప్రజ్వాల్‌రేవన్నను తిరిగి వచ్చిన అభ్యర్థిగా మాత్రమే పరిగణిస్తున్నట్లు చెపుతూ ఆయన ఎన్నిక చెల్లనిదిగా నిర్ధారిస్తున్నట్లు తెలిపారు. అయితే పిటిషనర్లు కోరినవిధంగా మంజూను విజేతగాప్రకటించాలన్న అభ్యర్థనను కొట్టివేసారు. మంజు కూడా ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలున్నందున విజేతగా ప్రకటించలేమని ప్రకటించింది. ఎన్నికల సంఘం ప్రజ్వాల్ తండ్రి హెచ్‌డి రేవన్నపై చర్యలు తీసుకోవాలని రేవన్నతోపాటు సోదరుడు ఎమ్మెల్సీ సూరజ్ రేవన్నలపైనా ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధ్య చట్టం కింద దాఖలయిన ఈకేసులో హెచ్‌డి రేవన్న, సూరజ్ రేవన్నలపేర్లను కూడాచేర్చారు. వీరందరికీ నోటీసులు జారీచేసి అందుకు తగిన చర్యలు తీసుకోవాలనికోరారు. ప్రధానంగాప్రజ్వాల్ తన ఆస్తుల వివరాలను వెల్లడించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. చెన్నాంబికా కన్వెన్షనల్ హాల్ కనీసం ఐదు కోట్ల విలువచేస్తుందని, కేవలం 14 లక్షలుగా మాత్రమే ప్రజ్వాల్‌చూపించారన్నారు. బ్యాంకు నిల్వలు తమ ఖాతాలో ఐదు లక్షలు ఉన్నాయని చెప్పారని, కాని 48 లక్షలమేర డిపాజిట్లు ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. బినామీలపేరిట అనేక ఆస్తులు ఎంపికి ఉన్నాయని ఆదాయపుపన్ను శాఖపరిధిలో మోసానికి పాల్పడిన కేసులున్నాయన్నారు.

## హరిద్వార్‌లో పంజా విసురుతోన్న డెంగ్యూ - 103కి చేరిన రోగుల సంఖ్య

**హరిద్వార్, సెప్టెంబరు 1:** హరిద్వార్‌లో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వానల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడడంతో ఒక్క సారిగా డెంగ్యూ వ్యాపించింది. దాంతో ప్రజలు రోగాల బారిపడుతున్నారు. వీరిలో ప్రస్తుతం డెంగ్యూ సోకిన రోగుల సంఖ్య 103గా ఉంది. ఆకస్మాత్తుగా డెంగ్యూ ప్రబలడంతో జిల్లాలో భయానక వాతావరణం నెలకొంది. అయితే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులతో నిండి ఉన్నాయి. ఎక్కడ చూసినా చాంతాడంత క్యూలే దర్శనమిస్తున్నాయి. ఇకపోతే కంఖాల్, రుహాల్కి, రూక్కి ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో దుర్భరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా హరిద్వార్ జిల్లాలో డెంగ్యూ కేసుల సంఖ్య 103కు చేరిందని, అలాగే ఇలిసా పాజిటివ్ కేసులు కూడా అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయని హరిద్వార్ సిఎంఒ డా. మనీష్‌దత్ తెలిపారు. సెప్టెంబరు, అక్టోబరులో కూడా ఉష్ణోగ్రతలు ఇలాగే కొనసాగితే డెంగ్యూ కేసులు అధికమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాగా, డెంగ్యూను నివారించడంలో భాగంగా.. ప్రభావిత ప్రాంతాల్లో ఆరోగ్య విభాగం తరుచుగా వైద్య బృందాలను పంపుతున్నది. అలాగే ప్రజలకు ముందుజాగ్రత్త చర్యగా ఇలిసా పరీక్షలు చేస్తు న్నారు. ఇందులో భాగంగా పొరుగు ప్రాంతాల నుంచి వచ్చిన వారిని సైతం తనిఖీ చేస్తున్నారు. ఇటీవల హరిద్వార్‌ను సందర్శించిన ఇద్దరు పర్యాటకులకు కూడా డెంగ్యూ సోకినట్లు నిర్ధా రించారు. ఈ ప్రాంతంలో డెంగ్యూ నిరంతరంగా వ్యాప్తి చెందడంతో మున్సిపల్ కార్పొరేషన్ వారు ఫాగింగ్ చేయడంతో విఫలమవుతున్నారనే వాదనలు వినవస్తున్నాయి.

## సేవా సంస్థనే రాజకీయ పార్టీగా మార్చబోతున్న స్టార్ హీరో విజయ్!



**చెన్నై, సెప్టెంబరు 1:** ప్రముఖ తమిళ నటుడు, దక్షిణాదిలో పాపులారిటీ ఉన్న విజయ్ జోసెఫ్ రాజకీయాల్లోకి వస్తున్న విషయం తెలిసిందే. అసెంబ్లీ కంటే ముందే ఆయన పార్లమెంట్ బరిలోకి దిగ నున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపే రాజకీయ ప్రవేశానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సమాజసేవ కోసం స్థాపించిన తన విజయ్ మక్కల్ ఇయక్కమ్ సంస్థను రాజకీయ పార్టీగా మారుస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ కార్యకలాపాలను తీవ్రతరం చేశారు. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలో పది, ఇంటర్, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లాలవారీగా ఉపకార వేతనాలు అందించారు. సంస్థ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## 11యేళ్ల తర్వాత ఓపిఎస్ అక్రమసంపాదన కేసు విచారణ



**చెన్నై, సెప్టెంబరు 1:** తమిళనాడు మాజీ సిఎం పనీర్ సెల్వంకు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. అక్రమ సంపాదన కేసు పునర్విచారణను సుమోటోగా స్వీకరించింది. ఈ కేసు నుంచి పన్నీర్ సెల్వంకు విముక్తి కల్పించిన దిగువ కోర్టుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే 2001, 06 మధ్య కాలంలో దివంగత జయలలిత ప్రభుత్వంలో పన్నీర్ సెల్వం రెవన్యూశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఆదాయానికి మించి రూ.1.77 కోట్ల మేర అక్రమంగా సంపాదించారంటూ 2006లో అధికారంలోకి వచ్చిన డిఎంకె ప్రభుత్వం ఆయనపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో పనీర్‌తో పాటు ఆయన భార్య విజయలక్ష్మి, కుమారుడు రవీంద్రనాథ్‌లతో పాటు ఆరుగురిపై ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. 2011లో అన్నాడిఎంకె మళ్లీ అధికారంలోకి రాగానే అక్రమార్జన కేసుపై విచారణ జరిపేందుకు అనుమతిని వెనక్కి తీసుకుంది. ఇదే సమయంలో నిందితులపై ఆరోపణలు రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లభించలేదంటూ ఎసిబి అధికారులు కోర్టుకు నివేదికలు అందించారు. దీంతో శివగంగ కోర్టు 2012లో వీరందరినీ నిర్దోషులగా ప్రకటించింది. ఈ తీర్పు వెలువడిన 11 ఏళ్ల తర్వాత సుమోటోగా కేసుపై పునర్విచారణ జరపాలని మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఆనంద్ వెంకటేష్ నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత ప్రతిపక్షాలు అధికారంలోకి రాగానే కేసులను రద్దు చేయడం వంటివి పరిపాటిగా మారాయని జస్టిస్ ఆనంద్ అన్నారు. ఎసిబి అధికారుల వైఖరి కూడా అధికార పక్షాలకు అనుకూలంగా ఉంటోందని విమర్శించారు. దిగువ కోర్టుల తీర్పుపై 12 ఏళ్ల గడిచినా పునర్విచారణ జరిపేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని గతంలో సుప్రీంకోర్టు చేసిందని ఆ ఉత్తర్వులకు అనుగుణంగానే పనీర్ సెల్వం కేసుపై పునర్విచారణ జరుపుతామని తెలిపారు.

## మణిపూర్‌లో 'కోమ్' తెగ గిరిజనులకు రక్షణ కల్పించాలి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు మేరీకోమ్ లేఖ



**ఇంఫాల్, సెప్టెంబరు 1:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో కోమ్‌గ్రామాలకు మిలిటెంట్‌గ్రూపులు చొరబడటాన్ని అరికట్టాలని బాక్సింగ్ స్టార్ మేరీకోమ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖరాసింది. తక్షణమే ఈ చొరబాట్లను అరికట్టేందుకు హోంమంత్రిజోక్యంచేసుకోవాలని ఆమె కోరింది. కోమ్ తెగ దేశీయంగా గిరిజన తెగకు చెందిన ఒక విభాగమని, మైనార్టీల్లో అత్యంత చిన్న తెగ అయినందున వారిపై యుద్ధభేరి మోగిస్తున్నారని ఆమెఓ వాపోయింది. ఘర్షణలకు దిగుతున్న రెండు తెగలమధ్య తాము నలిగిపోతున్నామని, రెండువైపులా తమ కులస్తులపై దాడులుజరుగుతాయని ముందునుంచే భయాందోళనలు ఉన్నాయని, అన్ని సమస్యలకు మధ్యలో నిలుచుని ఉన్నామని, అంతర్గతంగా నిస్తేజమైన పాలనాయంత్రాంగం, దీనికితోడు చిన్నపాటి తెగ కావడం, మైనార్టీ గిరిజనులయిన తమను కాపాడాలని ఆమె కోరింది. హింసకు పాల్పడుతున్న రెండుగ్రూపులను తమ తెగ గిరిజనులపై ఎటువంటి దాడులకు పాల్పడకుండా రక్షణ కల్పించాలని పద్మవిభూషణ్‌గ్రహీత కూడా అయిన మేరీకోమ్ వెల్లడించింది. రాష్ట్రంలో శాంతిసామరస్య వాతావరణం ఏర్పాటుకు కేంద్రం మరింత చొరవచూపించాలని ఆమె అభ్యర్థించింది. అన్ని తెగలు శాంతియుత సామరస్య వాతావరణంలో జీవించేందుకు అనువైన వాతావరణంకల్పించాలని మేరీకోమ్ అభ్యర్థించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## విద్యార్థులు దురలవాట్లకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

## సీఐ శివాజీ సూచన



ప్రభాతవార్త–ఏలూరు : విద్యాభ్యాసం సమయంలో దురలవాట్లకు అత్యంత విలువైన సమయాన్ని వృధా చేసుకొని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏలూరు త్రీ టౌన్ సిఐ కోమాకుల శివాజీ విద్యార్థులను హెచ్చరించారు. యువత అభివృద్ధిపైనే దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం అవుతుందనే విషయాన్ని విద్యార్థులు గుర్తుతెరగాలని సూచించారు. ప్రతినిత్యం కళాశాలకు వెళ్లకుండా ఆకతాయిగా తిరుగుతూ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల జన్మభూమి పార్క్ పరిసర ప్రాంతాలలో సమయాన్ని వృధా చేస్తున్న విద్యార్థులను గుర్తించి శుక్రవారం వారితోపాటు వారి తల్లిదండ్రులు, సంరక్షకులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసులో క్రమశిక్షణతో మెలగాలని ఎంతో విలువైన సమయాన్ని సద్వినియోగం వేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. చెడు నడత వలన విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, ఒకవేళ క్రిమినల్ కేసులు నమోదు అయినట్లయితే ఏ ప్రభుత్వ, కార్పొరేట్ ఉద్యోగానికి అనర్హులవుతారని హెచ్చరించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంరక్షకులు ఎప్పటికప్పుడు వారి కదలికలు, ప్రవర్తనపై ప్రత్యేక దృష్టిసారించి సన్మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందనే విషయాన్ని విషయాన్ని గమనించాలని సూచించారు.

## లింగపాలెం లో అదృశ్యమైన వ్యక్తి

## చాట్రాయిలో శవమై తేలాడు

చాట్రాయి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : ఏలూరు జిల్లా లింగపాలెం శివారు తోచిలక గ్రామానికి చెందిన వ్యక్తి చాట్రాయిలో వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద శవమై కనిపించాడు. వివరాలు ప్రకారం తోచిలక గ్రామానికి చెందిన వేంపాటి ప్రసాదరావు(58) గత కొన్ని రోజుల నుంచి కనపడటం లేదని వెతుకుతున్నట్లు సమాచారం. అయితే శుక్రవారం ఉదయం చాట్రాయి వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద గుర్తు తెలియని శవం లభ్యం కావడంతో పోలీసులు విచారణ చేపట్టగా ఏం పార్టీ ప్రసాద్ గా గుర్తించారు. ఇంటి నుండి బయలుదేరి వెళ్లే సమయంలో గళ్ళ లుంగీ తెల్లచొక్కా వేసుకుని ద్విచక్ర వాహనంపై వెళ్ళినట్టు కుటుంబీకులు పలు పోలీస్ స్టేషన్లో సమాచారం అందించడంతో మృతదేహాన్ని త్వరగా గుర్తించారు. అయితే మృతుడు ప్రసాద్ రావుకు చాట్రాయి మండలం, చీపురు గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సొమ్ము ఇవ్వాల్సి ఉండగా వచ్చినట్టు తెలుస్తోంది. చీపురుగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి పైకం ఇవ్వకపోవడంతో అతనిపై కేసు పెట్టేందుకు చాట్రాయి వెళుతున్నట్టు మందులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. మూడు రోజులైనప్పటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో చాట్రాయి మండలంలోని పలు గ్రామాల్లో ఆచూకీ కోసం బంధువులు తిరిగారు. శుక్రవారం ఉదయం వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించడంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు బంధువులకు సమాచారం అందించారు.మృతదేహాన్ని చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపినట్లు పోలీసులు తెలియజేశారు.

## మెరుగైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం : ఆళ్ళ నాని

ప్రభాతవార్త–ఏలూరు : ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. 111 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం 9వ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏలూరు నియోజకవర్గంలో సుమారు 30 వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశామన్నారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.365.55 కోట్ల అమృత్ నిధులతో ఏలూరు నియోజక వర్గం పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులు ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో




మేయర్ షేక్ నూర్జహాన్, కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు, అదనపు కమీషనర్ బాపిరాజు, డిప్యూటీ మేయర్ లు గుడిదేసి శ్రీనివాస రావు, సుధీర్ బాబు, తహశీల్దార్ సోమశేఖర రావు, పలువురు కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా కౌలురైతుకు దన్ను :కలెక్టర్ పి. ప్రశాంతి



భీమవరం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : కౌలు రైతులకు వెన్నుదన్నుగా రైతు భరోసా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రాష్ట్రంలోని పంట సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్సీలు) పొందిన వారిలో అర్హులైన 1,46,324 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకు తొలి విడత రూ.7500 చొప్పున వరుసగా ఐదవ విడత వైఎస్సార్ రైతు భరోసా సాయంగా రూ.109.74కోట్లు, పంట నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.11.01కోట్లు మొత్తం రూ.120.75 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, సభ్యులు కొట్టి కుటుంబరావు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎ.దుర్గేష్, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు తదితరులు కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులు పెట్టుబడి సాయం వినియోగించుకుని ఆర్థిక లబ్ధి పొందాలన్నారు. మన జిల్లా కోస్తా తీరంలో ఉండటం, గోదావరి నది డెల్టా ప్రాంతం కావడం కారణంగా తరచూ తుఫాను, వరదలు సంభవించి రైతులు పంటను నష్టపోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ పంటకాలంలో దెబ్బతిన్న పంటలకు ఆ వంట కాలం ముగిసే లోపల పెట్టుబడి సహాయాన్ని కూడా అందించడం జరుగుచున్నదన్నారు. రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు మరింతగా బలపడాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా ద్వారా 6,030 కౌలు రైతులకు రూ.7500/– చొప్పున ఐదవ విడత మొదటి దఫా ఆర్థిక సాయంగా రూ.4.52 కోట్లు, అలాగే పంట నష్టపోయిన 512 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.33.45 లక్షలు నేడు రైతులు ఖాతాల్లో జమచేయడం జరిగింది. చివరిగా లబ్ధిదారు రైతులకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా నమూనా చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, సభ్యులు కొట్టి కుటుంబరావు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎ.దుర్గేష్, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం సెప్టెంబరు 1 ప్రభాతవార్త : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరుపి.ప్రశాంతిఅన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రీ సర్వే, అసైన్డ్ భూములు, సివిల్ సప్లై ,గృహ నిర్మాణం, అడంగల్స్, ఎలక్షన్స్, హౌస్ టూ హౌస్ వెరిఫికేషన్, భూ సేకరణ, టూరిజం ప్రాజెక్ట్స్, మీసేవ, వాటర్ టాక్స్, ఓటిఎస్, సిసిఆర్ సి, ఓటియస్ రిజిస్ట్రేషన్లు, పియం కిసాన్ తదితర 16 అంశాలుపై జిల్లాలోని అన్ని మండల అధికారులతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలు వారీగా ప్రగతిని ఆమె అడిగి తెలుసుకున్నారు. లక్ష్యసాధనలో వెనుక బడిన మండలాలు అధికారులపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో మూడవ దశ రీసర్వే పనులు నేటి నుండి మొదలు అయ్యాయని, 18 మండలాల్లో 104 గ్రామాలు పనులు వేగవంతంగా జరగాలన్నారు. రెండవ దశ రీసర్వే విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, మిగిలిన సర్వే రాళ్ళను పాతించి రైతులకు అప్పగించాలని తహశీల్దార్లను ఆమె ఆదేశించారు. మూడవ దశ 104 గ్రామాలకు 100 ఓఆర్ఐలు వచ్చాయని మిగిలిన 4 ఓఆర్ఐలు సర్వే ఆఫ్ ఇండియా నుండి త్వరి తగతిన రప్పించాలని జిల్లా సర్వే అధికారిని ఆమె ఆదేశించారు. మూడవ దశ రీ సర్వే గ్రామాల్లో ప్రతి రైతుకు సమా చారం ఇవ్వాలని వారి సమక్షంలోనే రీ సర్వే జరిగితే అనుమానాలకు, వివాదాలకు తావు ఉండదన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మూడవ దశ సర్వే కు సంబంధించి డివిజన్ స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆర్డీవోలకు జిల్లా కలెక్టరు ఆదేశించారు. స్పెషల్ సమ్మర్ రివిజన్ – 2024 లో భాగంగా ఇంటింటి సర్వే ఈనెల 21న పూర్తి కాబడినదని, అలాగే క్షేత్రస్థాయిలో బిఎల్ఓలు పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి వారి క్లెయిమ్స్ పరిశీలన పూర్తి చేయాల న్నారు. పియం కిసాన్ క్రింద ప్రతి రైతుకు తమ పంట భూమి, ఆధార్ తో అనుసంధానం పై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పియం కిసాన్ క్రింద ప్రతి రైతుకు తమ పంట భూమి, ఆధార్ తో అనుసంధానం చేయించాలని, చేసుకుంటేనే పి యం కిసాన్ పథకం లబ్ధి చేకూరుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే పూర్తయిన గృహాలలో మౌళిక వసతులను గృహప్రవేశాలు నాటికి పూర్తి చేయాలన్నారు. విద్యుద్దీకరణ, అంతర్గత రోడ్లు, త్రాగునీటి పనులు తదితర మౌళిక సదుపాయాలు పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సర్వే అధికారి కె జాషువా, గృహ నిర్మాణ శాఖ పిడి డా. ఆర్ సి ఆనంద కుమార్, డియల్డివో కె సిహెచ్ అప్పారావు, డియస్ వో యన్.సరోజ, డ్వామా పిడి యస్టివి రాజేశ్వర రావు, జిల్లా కలెక్టరు కార్యాలయం పరిపాలనా అధికారి అప్పారావు, భూ సేకరణ సెక్షన్ తహశీల్దారు సి హెచ్ రవికుమార్, ఎలక్షన్ సెక్షన్ తహశీల్దారు లక్కు నరసింహా రావు, తదితరులు పాల్గొన్నారు.

## వానకు వడగాల్పు

- మాయమవుతున్న మబ్బులు
- మలమల మాడిపోతున్న మనుషులు
- మంచినీటికి కటకట
- తీరంలోనూ తీరని వర్షాభావం









ఒక గుక్కెడు నీళ్లు దొరికితే బాగుండు ..వర్షం పడితే ఎంత బాగుంటుంది ....సెప్టెంబర్ నెలలోనూ ఏసీలు వేస్తే ఎలా బ్రతికేది .కరెంటు బిల్లు ఎక్కడ నుంచి తెచ్చేది .వర్షాలు లేకపోవడంతో కాయగూరల ధరలు విపరీతంగా పెరుగుతుంది. మహావృక్షాలు మాడి రాలిపోతున్నవి. పల్లె వెలుగు బస్సు ఎక్కామా ఇక అంతే సంగతులు బస్సులో కిక్కిరిసిన ప్రయాణికులతో అగచాట్లు .రైల్వే జనరల్ కంపార్ట్మెంట్లోనూ పగటి ప్రయాణం మరి నరకం .గోదారి ప్రాంతంలోనూ గుబులు గడగడలాడిస్తోంది. గజగజ వనికే రోజుల్లో వడగల్పుకు విల విల లాడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావం రోజురోజుకు పెరుగుతుంది .జూలై నెలలో వరదలు వచ్చిన వర్షాలు లేవు . ఆగస్టులోనూ మొకం చాటేసాయి. చవితి ముందే నా చల్లబడుతుందా అనే ప్రశ్న అందరిలోనూ ఉంది .ఎప్పుడు లేనంత దారుణమైన వర్షాభావం వడగల్పు. వెదర్ రెండు మూడు నెలలుగా అనుభవిస్తున్నారు. ఇక్కడ వెరీ బ్యాడ్ అన్నట్లుగా మారింది. హైదరాబాదులో రోజు వర్షం పడటం చల్లని వాతావరణం కనబడుతుంటే కోనసీమ కోస్తా ప్రాంతాల్లో మాత్రం వర్షాభావం వడగాల్పు జనాన్ని నరకం చూపిస్తున్నడి. ఈ ఏడాదికి వర్షం లేనట్టే అనే రైతులే అంటున్నారు. వర్షాలు వల్ల ముంపు వస్తుందని రైతులు భయపడే పంట వేయలేదు పరిస్థితి మాత్రం తారు మారయ్యింది. ఎవరి నోట విన్నా ఈ ఎండలు పోవా అని అడుగుతున్నారు. వడగాల్పు దారుణమైన ఎండ జనాన్ని పీడిస్తున్నా .... బతుకు చక్రం కదలక తప్పదు కదా. ప్రభాతవార్త నరసాపురం






## హై స్కూల్ పనులు ఆకస్మికతనికి



నరసాపురం: సెప్టెంబర్ 1 ప్రభాత వార్త : హై స్కూల్ అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో నాడు – నేడు కార్యక్రమంలో భాగంగా 1 కోటి 17 లక్షల రూపాయల నిధులతో ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణంలో ఉన్న నూతన భవనాలను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, దొంగ మురళీకృష్ణ ,తాడి లక్ష్మణరావు, కొల్ల శ్రీనివాస్, చెల్లా సత్యనారాయణ, సంబంధిత అధికారులు ఉన్నారు.



## ఎస్సై దేహదారుఢ్య పరీక్షల్లో అపోహలకు తావివ్వకుండా పూర్తి చేయండి : చైర్మన్ అతుల్



ప్రభాతవార్త–ఏలూరు : సబ్ ఇన్స్పెక్టర్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు అత్యంత పారదర్శకంగా, ఎటువంటి అపోహలకు తావివ్వకుండా పూర్తి చేయాలని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ అతుల్ సింగ్ సూచించారు. సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులకు సంబంధించి ప్రిలిమినరి పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు ఈ ఏడాది ఆగస్టు 25వ తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఏలూరు రేంజ్ పరిధిలోని ఆరు జిల్లాల ఎస్సై పురుష మరియు మహిళ అభ్యర్థులకు ఏలూరు నగరంలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈవెంట్ నిర్వహణ తీరును శుక్రవారం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ అతుల్ సింగ్ పరిశీలించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అభ్యర్థులకు జరుగుతున్న పరుగుపందెం, లాంగ్ జంప్, బరువు, ఎత్తు కొలతల ఈవెంట్లను ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లతో కలిసి స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేయడంతోపాటు ఈవెంట్లను నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఈవెంట్లు నిర్వహిస్తున్న పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎస్ఐ అభ్యర్థుల సెలక్షన్స్ కు సంబంధించిన పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ అతుల్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రేంజ్ పరిధిలో ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 25 తేదీ నుంచి ప్రారంభించినట్లు చెప్పారు. ఏలూరు రేంజ్ పరిధిలో జరుగుతున్న ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన పురుష మరియు మహిళా అభ్యర్థులకు డీఐజీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, బి.అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీదర్, కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కృష్ణ జిల్లా ఎస్పీ జాషువా పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న ఏలూరు అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి.భాస్కర రావు, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఏఆర్ ఆర్ఐలు, అర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ద్వారా పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా, నిష్పక్షపాతంగా,



పారదర్శకంగా పోటీలను నిర్వహిస్తున్నామని డిఐజి అశోక్ కుమార్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ అతుల్ సింగ్ కు వివరించారు. అలాగే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకుని వైద్య పరమైనటు వంటి అంశాలతో పాటు పోటీ పరీక్షలు జరిగే చోటే అంబులెన్సులు ఏర్పాటు చేసినట్లు డీఐజీ చెప్పారు. శుక్రవారం జరిగిన పరీక్షలకు 800 మందికి అడ్మిట్ కార్డ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అందజేయగా 541 మంది పోటీ పరీక్షలకు హాజరైనట్లు వివరించారు. అంతే కాకుండా పోటీ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, బరువు వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహిస్తునట్లు డిఐజి చెప్పారు. కాగా అభ్యర్థులకు ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు జరిగాయి.

# తెల్లవారుజామున కొత్త పెన్షన్ లో పంపిణీ

నరసాపురం: సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : పట్టణ పరిధిలో నూతనంగా మంజూరైన 675 పెన్షన్లు తెల్లవారుజామున లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. నరసాపురం పట్టణం పరిధిలో 13,14,31 వార్డులలో శుక్రవారం పర్యటిస్తూ నూతనంగా మంజూరైన 675 పెన్షన్లు తెల్లవారుజామున లబ్ధిదారుల గడపకు వెళ్లి స్వయంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతీ నెల 5వ తేదీలోగానే దాదాపుగా పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. వృద్ధులు, ఒంటిరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వారి ఇల్ల వద్దకే వెళ్లి పింఛన్ ను వలంటీర్లు అందిస్తున్నారు. ప్రతీయేటా లబ్ధిదారుల సంఖ్య పెరుగుతూ వస్తున్నప్పటికీ ప్రభుత్వం ప్రతీ ఒక్కరికి పెన్షన్ నగదు అందేలా చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, తోట తాతాజీ, మోకా రాజు, బల్ల తాతాజీ,



చాగంటి సత్యనారాయణ, రెడ్డప్ప దవేజి, కడలి పెద్దిరాజు, గోరి సత్తిబాబు, మండేల కొండల రాయుడు, భషాఖాన్, చిట్టూరి కృష్ణ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మొద్దు నిద్రతోనే కష్టాలు



పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లులో నియోజకవర్గం శాసనసభ్యులు రామానాయుడు ఎన్టీఆర్ టిట్కో హౌస్ నందు నివాసం ఉంటున్నటువంటి ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారి కల నెరవేర్చాలని చెప్పి ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 90 శాతం ఇళ్ళు పూర్తి చేస్తే నాలుగు సంవత్సరాల అయినప్పటికీ కూడా ఒక్క అర బస్తా సిమెంటు కూడా వేసి ఎటువంటి పని కూడా పూర్తి చేయకుండా ఈ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఆ పది శాతం పనులను పూర్తి చేస్తే పేదవారికి ఎంతో ఆసరాగా ఉండేదని అన్నారు. మేము ఆరోజు పోరాటం చేసి ఉద్యమాలు చేస్తే గాని ఈ ప్రభుత్వం ఏదో కొంతమందికి మాత్రమే గృహాలు ఇవ్వడం జరిగిందని కానీ వీరికి కావలసిన మౌలిక వస్తువుల విషయంలో ఇప్పటికీ కూడా నిర్లక్ష్యంగా ఈ ప్రభుత్వం ఉందని అన్నారు చీకట్లోనే ప్రజలు మగ్గిపోతుంటే అప్పట్లో కమిషనర్ మీద అధికారంతో మాట్లాడి ఆ రోజు ఫిబ్రవరిలోనే ఈ వీధిలైట్ల కోసం మున్సిపాలిటీ నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించి ఫిబ్రవరిలోనే టెండర్లు పిలిస్తే నిన్న కొత్తగా వచ్చినటువంటి వైసీపీ నాయకుడు నేను రావడంతోనే ఈ విధంగా చేశానని ఆయన జేబులోంచి చేసినట్టు విధంగా మాట్లాడుతున్నాడని ప్రజలందరూ కూడా ఇది హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వైసీపీ నాయకులు మాట్లాడేటప్పుడే ఆచితూచి మాట్లాడాలని అన్నారు ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకూడదని గతంలోనే 2018 లోనే 33 కెవి సబ్ స్టేషన్ ను అదేవిధంగా స్ట్రీట్ లైట్లు కూడా ఆరోజు మనం అమౌంట్ చెల్లించడం జరిగిందని ఎన్టీఆర్ లో ఉన్న ప్రజల కోసం గతంలోని ప్రతి దానికి అమౌంట్ చెల్లించామని అన్నారు . ఎలక్షన్ టైం లో ఉచితంగా ఇస్తానని చెప్పి ప్రజలను పెట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు బ్యాంకులకు రుణగస్తులను చేయడం ఏమాత్రం తగదని అన్నారు ... మళ్లీ మేము అధికారంలోకి వస్తామని మీరు మాట తప్పునా మేము మాట తప్పుమని మాట చెప్పిన ప్రకారమే ఎన్టీఆర్ ఇళ్లను పేదలకు ఉచితంగా ఇస్తామని రామానాయుడు అన్నారు

# అసంఘటత కార్మికుల హక్కులకై న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : "అసంఘటిత కార్మికులకు ఎన్నో హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన కలిగి ఉండాలని, న్యాయపరమైన సలహాలు, సహాయం అవసరమైనవారు మండల న్యాయ సేవా సంస్థను సంప్రదిస్తే ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని" నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు అన్నారు. అసంఘటిత కార్మికుల హక్కుల పై అవగాహన సదస్సును మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, ఉచిత న్యాయవాదులు నక్కా ఆనందబాబు, ధనాల చాముండేశ్వరి, సీనియర్ న్యాయవాదులు ఇంజేటి జాన్ కెనడి, నారిన శ్రీనివాసరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ %ఖ.దీ.=%. శర్మ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అధికారి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో త్వరలో లోకేష్ పాదయాత్ర



ప్రభాతవార్త పాలకొల్లు :పాలకొల్లు పట్నం శాసన సభ్యుల వారి కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మరియు సమన్వయ కమిటీ సభ్యులు టిడిపి అభిమానులతో కార్యాలయం వద్ద సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఈ నెలలో పాలకొల్లు నియోజకవర్గం లో జరగబోవు నారా లోకేష్ పాదయాత్ర అంశంపై విజయవంతం చేయాలని, అదేవిధంగా కాకినాడలో రేపు చంద్రబాబు నాయుడు గారితో రేపు జరగబోవు క్లస్టర్ యూనిట్ , మీటింగ్లో కూడా అందరూ హాజరై విజయవంతం చేయాలని అదేవిధంగా ఎలక్షన్ టైం దగ్గరగా ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా యాక్టివ్ గా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ అంగర పాల్గొన్నారు...

# కృష్ణా మిల్క్ ద్వారా కళ్యాణమస్తు

చాట్రాయి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : కృష్ణా మిల్క్ యూనియన్ ద్వారా కళ్యాణమస్తు పథకాన్ని అమలు చేస్తున్నామని జిల్లా పాలసీతల కేంద్రం డైరెక్టర్ బొట్టు రామచంద్ర రావు అన్నారు. చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో పాల ఉత్పత్తిదారుడు మాకం రాజు శేషం రాజు కుమారుడు నాగేంద్ర రాజు కుమారుడు వివాహం సందర్భంగా బంగారు నాణ్యాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ మిల్క్ యూనియన్ లో పాలు పోసిన లబ్ధిదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. అంతేకాకుండా యూనియన్ లాభాలు నుండి పాల ఉత్పత్తిదారులకు బోనస్ కూడా అందించే ఏకైక సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ మాత్రమేనని చెప్పారు. సబ్సిడీపై దాణా కూడా అందజేస్తున్నందున పాలవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సచ్చి ధర్మారావు, తిరువూరు పాలసీతల కేంద్రం మేనేజర్ సాంబశివమూర్తి, చెలికాని శ్రీరామ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రతో వైసీపీ ఖేల్ ఖతం

చాట్రాయి, సెప్టెంబర్ 1 , ప్రభాతవార్త : యువగళం పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యాత్ర రోజు రోజుకి ప్రజాదరణ పొందడంతో వైసీపీ గుండెల్లో గుబులు మొదలైంది అని ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. యువగళం పాదయాత్ర నేటికి 200 రోజులు పూర్తయిన సందర్భంగా చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగడం పాదయాత్రతో వైసిపి ఖేల్ ఖతం కావటం ఖాయమని దీంట్లో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. పాదయాత్ర స్పందన చూసి వైసిపి ప్రభుత్వం నిత్యం ఆగడాలకు పాల్పడుతుందని మరో 8 మాసాల్లో ప్రజలు దుష్టపాలనకు చరమగీతం పడతారని జోష్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా పంచాయతీరాజ్ ఐటీ శాఖ మంత్రిగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేశారని 25 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు వేసిన ఘనత ఆయనకే ఉందని చెప్పారు. వైసీపీకి అధికారంలోకి వచ్చాక రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయని పట్టించుకునే నాధుడే కరువయ్యారని దుయ్యబట్టారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయం అని కార్యకర్తలు ఇప్పటినుండె ధైర్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొర్రా నాగేశ్వరావు,షేక్ దిలీప్ కుమార్, భూబత్తులు చెన్నారావు, మల్లేశ్వరరావు, పలగాని నారాయణ, పర్స శ్రీనివాసరావు, పలగాని రంగారావు, కళ్యాణ్ రావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన

నిడమర్రు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రు పెద తూర్పుగూడెం చెరువు గట్టున వేంచేసియున్న కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి నిత్య పూజలతో పాటు కుంకుమార్చనలను ఆలయ అర్చకులు జరిపించారు. అనంతరం జరిగిన అన్నసమారాధనలో స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అంబళ్ళ సత్యనారాయణ దంపతులు ఈ కార్యక్రమానికి సహకారం అందించినట్లు ఆలయ కమిటి సభ్యులు తాటి రాంబాబు తెలిపారు.



# బువ్వనపల్లిలో పెదబాబుకు ఘన స్వాగతం

నిడమర్రు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్గా మందలపర్రు గ్రామానికి చెందిన గాదిరాజు వెంకట సుబ్బరాజు (పెదబాబు) నియమితులైన సంగతి పాఠకులకు విదితమే. శుక్రవారం ఆకివీడు నుంచి పాదయాత్రగా నిడమర్రు మండలం బువ్వనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పెదబాబు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాచూరు, పత్తేపురం వరకు పాదయాత్ర సాగింది. అనంతరం పత్తేపురంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు సర్పంచ్ పొట్నూరి ఉమామహేశ్వరరావు, వైసీపీ నాయకులు పోలిశెట్టి రమేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పెనుమంట్ర ఎస్ఐ గా షేక్ మదీన భాషా



పెనుమంట్ర, సెప్టెంబరు-01, ప్రభాతవార్త: పెనుమంట్ర సబ్-ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా శుక్రవారం షేక్ మదీన బాషా బాధ్యతలు స్వీకరించారు. ఈయన భీమవరం విఆర్ నుండి వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు ఎటువంటి భంగం కలిగించ కూడదని అన్నారు. వాహనదారులకు ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలని అన్నారు. ఇప్పటి వరకు పని చేసిన బి సురేంద్ర బాబును బదిలీపై టి నరసాపురం కు బదిలీ అయ్యారు. భాషా కు పలువురు అభినందనలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సంయుక్త భోజనాలు



పెనుమంట్ర, సెప్టెంబర్-01, ప్రభాతవార్త: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని మండలంలోని మార్టేరు గ్రామంలో భవన కార్మికుల అధ్యక్షులు బావిశెట్టి వెంకన్న నీలం నాగేంద్ర సమక్షంలో భవన కార్మికులకు సంయుక్త భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజనాలు చిరంజీవి యువత నియోజవర్గ ఇన్చార్జ్ దార్లంక మారుతి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్టేరు గ్రామంలో జనసేన పార్టీ పెనుమంట్ర మండల జనసేన పార్టీ అధ్యక్షులు కోయ కార్తీక్, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ ముంతాజ్ బేగం ఆలీ, జనసేన పార్టీ పెనుమంట్ర మండల ఉపాధ్యక్షుడు భయ్యా బాలాజీ, మిరియాల శ్రీను, జగదీష్ కిరణ్ కుమార్ నాయుడు, పట్నాల రవి, ఏళ్ల పనీంద్ర కుమార్ మొదలగు జన సైనికులు భవన కార్మికులు పాల్గొనడం జరిగింది.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సంయుక్త భోజనాలు



పెనుమంట్ర, సెప్టెంబర్-01, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ ముంతాజ్ బేగం ఆలీ అధ్యక్షతన రెల్లి కార్మికుల సమక్షంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.అనంతరం రెల్లి కార్మికులకు సంయుక్త భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పెనుమంట్ర మండల ప్రెసిడెంట్ కోయ కార్తీక్, మిరియాల శ్రీను, కిరణ్ నాయుడు మొదలైన జనసైనికులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ నెలాఖరుకి పోలింగ్ కేంద్రాల పునర్విభజన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రశాంతి



కాళ్ళ, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) ఓటర్ల సవరణ ప్రక్రియ పారదర్శంగా జరగాలని, సెప్టెంబరు నెలాఖరు నాటికి పోలింగ్ కేంద్రాల పునర్విభజన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. మండలంలోని సీసలి , ఏలూరుపాడు సచివాలయాలను గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల తొలగింపులు, చేర్పులు, మార్పులు జాబితాలు ఆయా సచివాలయాలలో డిస్ ప్లే చెయ్యాలన్నారు. తొలగింపులు, మార్పులు, చేర్పులు జాబితాల రిజిస్టర్లను, కంప్యూటరు డెటాను పరిశీలించి అధికారులకు జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు. 1500 ఓటర్లు కన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్ పరిధిలో కొత్త పోలింగ్ స్టేషన్ల ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాల వారీగా పోలింగ్ కేంద్రాలు పునర్విభజన ప్రక్రియ అత్యంత పకడ్బందీగా చేయాలన్నారు. సెప్టెంబరు నెలాఖరు నాటికి పోలింగ్ కేంద్రాల పునర్వి భజన కార్యక్రమం పూర్తిచేయవలసి వుందన్నారు. దీనిలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించి భవనాల మార్పుగానీ, పేరు మార్పుగానీ ఏమైనా ఉంటే ప్రతిపాధించవలసిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితాల వారీగా పోలింగ్ కేంద్రాలు పునర్విభజన ప్రక్రియ ఎటువంటి పొర పాట్లకు తావులేకుండా నిర్వహించ వలసివుందన్నారు. మండలంలో ఉన్న 62 పోలింగు స్టేషన్లు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని తహశీల్దారును జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట తహశీల్దారు టి.ఏ. కృష్ణా రావు, బియల్వో లు, సచివాలయ, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి

## వైసీపీ కన్వీనర్ పీవీఎల్ నరసింహారాజు



కాళ్ల సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త) : ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా, రైతు భరోసా వచ్చిందా, డ్వాక్రా పథకంలో లబ్ధి పొందారా, లేదా, అనే విషయాలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ పివిఎల్ నరసింహారాజు ప్రశ్నించారు. మండలంలోని పెదఅమిరంలో గడపగడపకు మన ప్రభుత్వంకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరిని అడిగి ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు. అర్హత గల అందరికీ ప్రభుత్వ పథకాలు అందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, మండల వైసిపి అధ్యక్షుడు గణేష్ నా రాంబాబు, వి. జయ రామకృష్ణంరాజు, జవ్వాది సత్యనారాయణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేఎస్ గట్టులో భవిష్యత్ కు గ్యారంటీ పై ప్రచారం

అత్తిలి - సెప్టెంబరు1( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోహౌ 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాలపై ప్రజలకుహౌ అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అత్తిలి మండలం కేఎస్ గట్టు గ్రామంలో నిర్వహించారు. . ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు అనాల ఆదినారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో స్త్రీలకు ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోమినీ మానిఫెస్టో ను గుర్తించాలని కోరారు. కార్యక్రమం లో ఆల్తి సత్యన్నారాయణ మాజీ జెడ్పిటిసి మేడపాటి కృష్ణ కుమారి , అల్లూరి ధనరాజు , బొబ్బా చంటి గారపాటి బాబ్జి , బాలకృష్ణం రాజు , కొరిపల్లి హరి , పూతినీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ రైతు భరోసా-పియం కిసాన్ కింద 11,676 మంది కౌలు రైతులకు రూ. 8.76 కోట్లు లబ్ది : ఇంఛార్జి కలెక్టర్ లావణ్య

**ప్రభాతవార్త-ఏలూరు :** జిల్లాలో రైతు భరోసా - పిఎం కిసాన్ పథకం కింద ప్రస్తుత ఏడాదిలో మొదటి విడతలో 11 వేల 676 మంది కౌలు రైతుల ఖాతాలకు 8.76 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ బి.లావణ్యవేణి చెప్పారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వరుసగా 5వ ఏడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా కింద రూ.7500 చొప్పున 1.46 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగుదారులకు కలిపి రూ. 109.74 కోట్లు మరియు ఏసీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందిస్తున్నామన్న మాట మరోసారి నిలబెట్టుకుంటూ ఈ ఏడాది మే నుంచి ఆగస్టు నెల వరకు కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన 11 వేల 373 మంది రూ.11.01కోట్లు రైతన్నలకు ఇన్ పుట్ సబ్సిడీని మొత్తం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ బి.లావణ్యవేణి, జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, ఉద్యానశాఖ డిడి ఎస్.రామ్మోహన్, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలో 5వ ఏడాది వైఎస్ఆర్ రైతు భరోసా %--% పియం కిసాన్ పథకం కింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొదటి దఫా కింద 7 వేల 500 రూపాయలు చొప్పున 11,621 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతుల ఖాతాలకు రూ. 8.72 కోట్లు, ఎండోమెంట్ రైతులు 55 మందికి రూ.4 లక్షలు వారి ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. అదే విధంగా గత మే,జూన్ మాసాల్లో అధిక వర్షాలు వల్ల పంట దెబ్బతిన్న 48 మంది రైతులకు 7,66,550 రూపాయలు వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో 2851 మంది కౌలు (సిసిఆర్ సి)రైతులకు రూ. 2.14 కోట్లు, దెందులూరు నియోజకవర్గంలో 2964 మంది రైతులకు రూ. 2.22 కోట్లు, ఇద్దరు ఎండోమెంట్ రైతులకు 15 వేల రూపాయలు, ఏలూరు నియోజకవర్గంలో 476 మంది కౌలు రైతులకు రూ. 35.70 లక్షలు,గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమలలో 427 మంది కౌలు రైతులకు రూ.32.02 లక్షలు, కైకలూరు నియోజకవర్గంలో 482 మంది కౌలు రైతులకు రూ. 36.15 కోట్లు, ఎండోమెంట్ రైతులైన 44 మందికి రూ. 3.30 లక్షలు, నూజివీడు నియోజకవర్గంలో 1024 మంది కౌలు రైతులకు రూ. 76.80 లక్షలు, ఎండోమెంట్ రైతులైన 5 మందికి 37 వేల 500 రూపాయలు, పోలవరం నియోజకవర్గంలో 1691 మంది కౌలు రైతులకు రూ. 1.27



కోట్లు, ఎండోమెంట్ రైతులైన ఇద్దరికి 15 వేల రూపాయలు, ఉంగుటూరు నియోజకవర్గంలో 1969 మంది కౌలు రైతులకు రూ. 1.48 కోట్లు, ఎండోమెంట్ రైతులైన ముగ్గురికి 25 వేల 500 రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. రైతు భరోసా కింద సంవత్సరానికి రూ. 13వేల 500 చొప్పున 5 సంవత్సరాలకు రూ. 67,500 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు గత నాలుగు సంవత్సరాలుగా సంవత్సరానికి రూ.13,500 చొప్పున రూ.61,500 అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

## వాసవి మాతకు పసుపు కొమ్ముల అలంకరణ




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో వేంచేసియున్న శ్రీవాసవి మాతను శ్రావణ శుక్రవారం సందర్భంగా పసుపుకొమ్ములతో విశేషంగా అలంకరించారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుడిమెట్ల ప్రభాకరబాబు - లక్ష్మీ కుమార్తె చిరంజీవి సంహిత ద్రవ్య సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం సామూహిక లలిత సహస్ర నామ పారాయణ, మణిద్వీప వర్ణన, వాసవి నామ జపం, ప్రసాద వినియోగం చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దూబగుంట్ల బాపిరాజు, చిన్ని నాగేశ్వరరావు సహకారంతో మహిళలకు జాకెట్, మట్టి గాజులు బహూకరించారు.

## భావిభారత పౌరులుగా ఎదగాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : విద్యార్థులు మంచి లక్షణాలు అలవర్చుకుని భావిభారత పౌరులుగా ఎదగాలని బార్అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలబాలికలు అవాంఛనీయ దాడులు, ఇబ్బందులకు గురైతే పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రలోభాలకు గురి కాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మేకల రామ్మోహన్‌రావు, ఎం.నాగులు, బి.లతాకుమారి, హెచ్ఎం గ్లోరి ప్రశాంతి, సోషల్ ఉపాధ్యాయిని ప్రమీల రాణి తదితరులు పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయ స్వామికి విశేష పూజలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన పూర్వాభాద్ర కావడంతో గంగసింధూర అర్చన, తమలపాకుల అర్చనలనుఆలయ అర్చకుల జరిపించారు. అనంతరం అన్నప్రసాద వినియోగం చేశారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ,కురగంటి రంగారావు పర్యవేక్షణలో భక్తులకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహనాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## 108 మంది ముత్తైదువులతో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు

భీమవరం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి దేవస్థానంలో సంప్రదాయబద్ధంగా 108 మంది ముత్తైదువులతో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పుప్పల మల్లేశ్వరరావు, నాగమణి దంపతులచే అమ్మవారికి గాజులతో అలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణంలో 108 మంది ముత్తైదువులతో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం నాయుడు



నాగేంద్ర దంపతుల సహకారంతో భక్తులకు హ్యాండ్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## గుమ్మంపాడు అంగన్వాడీ తనిఖీ



అత్తిలి –సెప్టెంబర్1( ప్రభాత వార్త ): తిరుపతిపురం సెక్టార్ పరిధిలోని గుమ్మంపాడు అంగన్వాడీ కేంద్రాన్ని తణుకు ఐసిడిఎస్ సిడిపిఓ ప్రమోదకుమారి తణిఖీచేశారు .పౌష్టికాహార పంపిణీని యాప్ నందు తనిఖీచేశారు. పిల్లల బరువులను పరిశీలించారు. బలహీనంగా ఉన్న పిల్లల తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు .చిరుధాన్యాలగురించి అవగాహన కల్పించారు .సమతుల్య ఆహారం తీసుకోవటంవల్ల రక్తహీనత దరిచేరదన్నారు .మునగాకును రోజువారీ ఆహారంలో స్వీకరించాలని తెలిపారు .ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం .శ్రీదేవి ,ఎంఎల్ హెచ్ పి సుభద్ర, జీఎం ఎస్కె దయా మణి, ఆశా , అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు .

## అన్న కాంటీన్ వద్ద 353వ రోజు అన్నదానం



అత్తిలి –సెప్టెంబర్1( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నకాంటీన్ 353వ రోజు కు చేరుకుంది. ఏఎంసీ మాజీ ఛైర్మన్ పోలిశెట్టి చంటి సహకారంతో అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి,పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినిడి శ్రీనివాస్, మండల టిడిపి కార్యదర్శి అల్తి సత్యన్నారాయణ, బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,కొరిపల్లి ప్రసాద్,బలుసు వెంకటేశ్వరరావు,కందుల చైతన్య, చిట్టాల పార్వతి, బడేటి సత్రామూర్తి,మన్యం దానయ్య ,జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి ...



ఉండి. సెప్టెంబర్.1. ప్రభాతవార్త : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి మాదాస్ గోపి పిలుపునిచ్చారు.ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమరభేరిలో భాగంగా శుక్రవారం పాందువ గ్రామంలో సచివాలయ కార్యదర్శి కిడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని పేర్కొన్నారు ..ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని విమర్శించారు .విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా పంపిణీ ద్వారా నూనె ,చింతపండు, కందిపప్పు,గోధుమపిండి పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు ఎంపీపీ వాసురెడ్డి



పెనుమంట్ర, సెప్టెంబర్–01, ప్రభాతవార్త: ఎవరికైనా కష్టం వస్తే మనకెందుకులే అనుకునే రోజులు ఇవి.. అలాంటిది కష్టకాలంలో ఉన్న జర్నలిస్టును ఆదుకునేందుకు తన వంతు సహాయంగా ముందుకు వచ్చిన వాసు రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలుపుకునేందుకు గర్విస్తున్నామని ఆచంట నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా శుక్రవారం తెలిపింది. ఇటీవల తీవ్ర అనారోగ్యం(క్యాన్సర్) తో బాధపడుతున్న, అందరికీ సుపరిచితుడు పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామానికి చెందిన జర్నలిస్టు వార్తా నాగ భూషణం ఆర్థిక ఇబ్బందులతో ( క్యాన్సర్ కు) ట్రీట్మెంట్ చేయించు కోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం వాసిరెడ్డి దృష్టికి వచ్చింది. వాసు రెడ్డి స్పందించి నాగభూషణం కుటుంబానికి రూ. 25,000/– రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో నాగ భూషణం కుటుంబం ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని ఆర్థిక సహాయం అందించిన వాసు రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితో పాటు రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరు వేణుమాధవ్ రెడ్డి, మార్టేరు వైసిపి గ్రామ అధ్యక్షులు చిర్ల సత్యనారాయణ రెడ్డి, వెలగలేరు గ్రామ అధ్యక్షులు కర్రీ సురేష్ రెడ్డి మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పాములపర్రులో టీటీడీ బోర్డు మెంబర్ సుబ్బరాజు కు ఘన స్వాగతం ..



ఉండి. సెప్టెంబర్1. ప్రభాతవార్త : ఇటీవల టీటీడీ బోర్డు మెంబర్గా నియమాకమైన గాదిరాజు సుబ్బరాజు కు పాములపరు వైసిపి నాయకులు మోపిదేవి గంగయ్య ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు పాముల పర్రు లో సుబ్బరాజు కుశుక్రవారం తీన్మార్ డబ్బులతో బాణాసంచా తో ఘన స్వాగతం పలికారు. సుబ్బరాజు మెయిన్ రోడ్డు పక్కనున్న ఆంజనేయస్వామి విగ్రహాన్నిసందర్శించి ప్రత్యేక పూజలునిర్వహించారు .వైసీపీ శ్రేణులు తనకు బ్రహ్మరథం పట్టడంతో ఆనందం వ్యక్తం చేశారు .పాములపర్రు ప్రజలు ఇంత భారీ ఎత్తున వచ్చి తనకు ఘన స్వాగతం పలికినందుకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ కన్నతల్లిని ఉన్న ఊరిని ఏ విధంగా మర్చిపోలేమో పాములపర్రు ప్రజల ఆదరభిమానాలను ఎన్నటికీ మర్చిపోలేనని వెల్లడించారు .మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన అవసరం ఎప్పుడున్న తను నేరుగా కలవవచ్చునని తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## తొమ్మిదవ వార్డులో సంతకాల సేకరణ



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : పెంచిన విద్యుత్ ఛార్జీలు, పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా జంగారెడ్డిగూడెం తొమ్మిదవ వార్డులో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాసంఘాల నాయకులు షేక్ మాబు సుభాణి, బొడ్డు యశ్వంత్, సీపీఎం పట్టణ కన్వీనర్ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మను దర్శించిన భక్తులు



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని శ్రీముత్యాలమ్మవారిని మహిళలు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. శ్రావణ శుక్రవారం పర్వదినం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు విశ్వనాథ శ్రీనివాసశర్మ జరిపించారు. ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ పలువురు దాతలు నాలుగు కిలోల వెండిని అమ్మవారికి బహూకరించారన్నారు. కేఎల్ఎన్.ధనకుమార్, భక్తులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి లో నూతనంగా మంజూరైన పెన్షన్



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 1.... లింగపాలెం మండలం కొత్తపల్లి లో సర్పంచ్ గుఱ్రాల.కృష్ణ కుమారి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో నూతన పెన్షన్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ కృష్ణకుమారి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి ఎప్పుడూ ముందు ఉంటారని కొనియాడారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ గుఱ్రాల.కృష్ణకుమారి సత్యనారాయణ, వై.సి.పి నాయకులు గుఱ్రాల. సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ పొన్నగంటి.గణేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం అత్తిలి లోధ్యానంపై శిక్షణ

అత్తిలి –సెప్టెంబర్ 1( ప్రభాత వార్త ):ఆదివారము అత్తిలి లో ధ్యానంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు దాసం ప్రసాద్ , మాణిక్యాలరావు తెలిపారు . దాసం వెంకట ప్రసాద్ ఇంటి వద్ద సీనియర్ పిరమిడ్ మాస్టర్ భీమవరం కు చెందిన ఎం పార్వతి శిక్షణ ఇస్తారని తెలిపారు.అందరూ తప్పక హాజరు కావల్సిందిగా కోరారు.

## పల్లెప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

నిడమర్రు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : పల్లె ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మండలంలోని గోపీనాథపట్నం లక్ష్మీనారాయణ అన్నదాన సత్రంలో శుక్రవారం జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత శిబిరాన్ని ధర్మరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఏలూరు ఆశ్రమం, విజయవాడ మణిపాల్, భీమవరం విష్ణు డెంటల్ కళాశాల వారి వైద్య సహకారంతో 170మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పీఏసీ సభ్యులు వేగేశ్న కనకరాజు, రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల



వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శులు కరాటం సాయి, చనమాల చంద్రశేఖర్, రవి, జిల్లా ఉపాధ్యక్షుడు ఇళ్ల శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి తదితరులు పాల్గొన్నారు.

# నూకాలమ్మకు లక్ష గాజుల అలంకరణ



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీనూకాలమ్మవారిని శ్రావణ శుక్రవారం పర్వదినం సందర్భంగా లక్ష గాజులతో విశేషంగా అలంకరించారు. ఈస ందర్భంగా అమ్మవారిని దర్శించేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తొలుత అమ్మవారికి ఆలయ కళ్యాణ వేదిక వద్ద పంచామృతాలతో అభిషేకం, మూలవిరాట్కు విశేష హారతినిచ్చారు. కాగా, అమ్మవారిని మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ఇస్రో లో వివేకానంద స్కూల్ పూర్వ విద్యార్థి





పెనుమంట్ర, సెప్టెంబర్–01, ప్రభాతవార్త: ప్రపంచ దేశాల సాంకేతిక విప్లవంలో తనదంటూ ఒక కీర్తి పతాకాన్ని చంద్రయాన్–3 ద్వారా ఎగురవేసిన భారత ఇస్రో సైంటిస్టులలో ఒకరైన గుబ్బల కిరణ్ పశ్చిమగోదావరి జిల్లా జగన్నాధపురం లో ఉంటూ మారుటేరు వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు తన బాల్య విద్యాభ్యాసం పూర్తిచేశాడని స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ గుడిమెట్ల రామారెడ్డి అన్నారు. ఈ స్కూల్ నందు చదివిన విద్యార్థి భారతదేశం గర్వించదగ్గ చంద్రయాన్–03 మిషన్ నందు సైంటిస్ట్ అయినందుకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. చంద్రయాంత్రి విజయవంతం అయినందుకు వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి లాభాపేక్షలేని విద్యను అందిస్తూ, సరైన పరిపూర్ణ జ్ఞానాన్ని అందించడంలో మన వివేకానందు ఎప్పుడూ ముందుంటదనే విషయం మరొకసారి నిరూపించబడిందని అన్నారు. ఇలాంటి .విద్యా కుసుమాలు భారతదేశంలో అనేక సంస్థల్లో వికసిస్తూనే ఉన్నారని స్కూల్ డైరెక్టర్ శ్రీ కోనాల శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బాలమాణిక్యం, సుజాత, విమల, తులసి, సత్యహరి, పెద్దిరాజులు, గుబ్బల కిరణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ



గణపవరం ప్రభాతవార్త సెప్టెంబర్ 1: శుక్రవారం జడ్పీహెచ్ స్కూల్ గణపవరం బాలుర పాఠశాల, నూతన గదుల ప్రారంభోత్సవ సందర్భంగా సభలో గణపవరం జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలికలు )మరియు జిల్లా పరిషత్ హై స్కూల్( బాలుర) లలో పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ పాసులను, ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) చేతుల మీదుగా అందజేసినారు 250 మంది విద్యార్థులకు ,రెండు పాఠశాలలో చదువుచున్న బాలికలు, బాలుర లకు బస్సు పాసులకు అగు ఖర్చును దాత వైఎస్ఆర్సిపి నాయకులు కాకర్ల విష్ణు శ్రీనివాస్ రావు ఆర్థిక సౌజన్యముతో అందజేసినారు గత మూడు సంవత్సరాలుగా కాకర్లవిష్ణు శ్రీనివాసరావు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఈ బస్సు పాసులను అందజేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏ.పీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ వై.ఎస్ .ఎన్. మూర్తి గణపవరం, నిడమర్రు మండలాల ఎంఈఓ మరియు స్థానిక గణపవరం ఎంపీపీ జడ్పిటిసి, సర్పంచ్, ఎంపీటీసీలు, ఎమ్మార్వో, ఎండిఓ ఉప సర్పంచ్ దండు రాము ఏ.పీ.ఎస్.ఆర్టీసీ పి ఆర్వో దొంతల విజయకుమార్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉభయ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. సభా కార్యక్రమంలో బస్సులు దాత కాకర్ల విష్ణు శ్రీనివాసరావుకు ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ వైయస్ ఎన్ మూర్తి, ఎమ్మెల్యే వాసు బాబుకు మేమంటూ అందజేశారు.

## 14 ,15 తేదీల్లో కంప్యూటర్ విజన్ పై వర్క్ షాప్

భీమవరం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ డిపార్ట్మెంట్ల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14 ,15 తేదీలలో " కంప్యూటర్ విజన్" అనే అంశంపై వర్క్ షాప్ నిర్మిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జగపతి రాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను ఆయన శుక్రవారం కళాశాల లో జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్, ఏఐ ఎంఎల్ విభాగం హెడ్, డాక్టర్ జి ఎన్ వి జి శిరీష తెలిపారు. కార్యక్రమానికి రిసోర్సెస్ పర్సన్ గా సాఫ్ట్వేర్ రంగ నిపుణులు డి భరణి కుమార్ హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అన్ని బ్రాంచ్ లకు చెందిన



విద్యార్థుల అధ్యాపకులు కూడా పాల్గొనే అవకాశం ఉందన్నారు. వర్క్ షాప్ లో పాల్గొనేవారు ముందుగా రిజిస్టర్ చేయించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ శివకుమార్, విద్యార్థి ప్రతినిధి కే లీల సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోపీనాథపట్నంలో రక్తదాన శిబిరం

నిడమర్రు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 8 గంటలకు ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం లక్ష్మీనారాయణ అన్నదాన సత్రంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఎమ్మెల్యే వాసుబాబు



గణపవరం ప్రభాతవార్త సెప్టెంబర్01: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేయడం జరిగిందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. శుక్రవారం గణపవరం ప్రభుత్వ బాలుర హైస్కూల్లో రెండు కోట్ల అంచనా వ్యయంతో 12 అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో పాఠశాలలు మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర అలంకారం రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ చిట్టి అనంతలక్ష్మి ఎంపీపీ దండు వెంకటరామరాజు అర్థవరం రాము జడ్పిటిసి సభ్యులు దేవరపు సోమలక్ష్మి మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ దండు రాము కాకర్ల విష్ణు శ్రీనివాసరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఎస్ వి ఎన్ మూర్తి హై స్కూల్ పిడి ఎం పద్మావతి రోంగల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఇళ్లలో చోరీలకు పాల్పడే ఇరువురు నిందితులు అరెస్టు : 15 కాసుల బంగారం స్వాధీనం

ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇరువురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 7.50 లక్షలు రూపాయలు విలువ కలిగిన 15 కాసుల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏలూరు వన్ టౌన్ సీఐ ఎన్.రాజశేఖర్



చెప్పారు. శుక్రవారం ఏలూరులోని వన్ టౌన్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వన్ టౌన్ ఎస్ఐ రామకృష్ణతో కలిసి సిఐ రాజశేఖర్ వివరాలు వెల్లడించారు. నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వంగాయగూడెం మహాలక్ష్మి గుడి ప్రాంతానికి చెందిన ఇసుకలేటి మొజేష్, నగరంలోని టూ టౌన్ పరిధిలోని తంగెళ్ళమూడి ప్రాంతానికి చెందిన ఇసుకలేటి గాంధీ గత కొంతకాలంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలల్లో ఏలూరు ఒకటవ, రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇళ్ళల్లో చోరీలు జరిగాయి. దీంతో ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాలతో ఏలూరు డిఎస్పి ఈ.శ్రీనివాసులు పర్యవేక్షణలో ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది బి.నాగార్జున, ఎంఆర్వి.దుర్గారావు, సి హెచ్.లక్ష్మి నారాయణ ఒక బృందంగా ఏర్పడి శుక్రవారం ఒకటవ పట్టణ పరిధిలోని 16వ డివిజన్ పరిధిలో గల గాంధీ మైదానం ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ వైన్స్ షాప్ సమీపంలో ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా సంచరిస్తున్న మోజస్, గాంధీలను అదుపులోనికి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. దీంతో వారిద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 15 కాసుల విలువైన బంగారంతో పాటు లాప్టాప్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ రోజు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సిఐ రాజశేఖర్ చెప్పారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా నాగేశ్వరరావు ఎంపిక



కామవరపుకోట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా కామవరపుకోట మండలం రావికంపాడు హైస్కూల్ లో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బిరుదు గద్ద నాగేశ్వరరావు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి నుండి శుక్రవారం ఉత్తర్వులు అందినట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరు సి ఆర్ రెడ్డి కళాశాలలో జరిగే సన్మాన కార్యక్రమంలో పాల్గొనమని ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన బిరుదు గద్ద నాగేశ్వరరావు కామవరపుకోట మండల ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జడ్పిటిసి కడిమి రమేష్, ఎంఈఓ డి. సుబ్బారావు, మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

## గ్రామాల్లో నా మట్టి – నా దేశం



నిడమర్రు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం కంసాలిగుంట, చేబ్రోలు, గోపీనాథపట్నం గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో నా మట్టి – నా దేశం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకురాలు శరణాల మాలతీరాణి ఆధ్వర్యంలో కలశంలోకి మట్టిని సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత్ వాటిక నిర్మాణం చేపడుతున్న సందర్భంగా అన్ని గ్రామాల నుంచి మట్టిని సేకరించడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలోనూ అమృత వనం పేరిట మొక్కలు నాటే కార్యక్రమం ఈ నెల 15వ తేది వరకు నిర్వహిస్తామన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ పత్సమట్ల ధర్మరాజు, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి, మండల అధ్యక్షుడు వంజరపు దుర్గారావు, ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు నగరపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ



పోడూరు,( పాలకొల్లు ),ఆగస్టు 01, ప్రభాత వార్త : ప్రతి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేయూతనందిస్తుందని పాలకొల్లు నియోజవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పడాల గోపాలకృష్ణ(గోపి )అన్నారు. శుక్రవారం పాలకొల్లు నందు కొత్తగా మంజూరైన 28 వార్డులో ఏడు పెన్షన్లు, 29 వార్డులలో 7 పెన్షన్లు మొత్తం 14 పెన్షన్లులను గుడాల గోపి చేతుల మీదుగా అర్హులకు అందజేశారు . ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ పోతూరి బుచ్చి రాజు, ఎంపీపీ రావూరి బుజ్జి, మాజీ డి.సి.ఎమ్.ఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ మొదలగు వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య పథకాలపై అవగాహన కార్యక్రమం



గణపవరం ప్రభాతవార్త సెప్టెంబర్ 1: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గణపవరం పరిధిలోని వీరేశ్వర పురం గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి మరియు కమీషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సంచాలకులు ఆదేశములు ప్రకారము నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ఫ్రీ ఎడ్యుకేషన్ ఆరోగ్యముపై అవగాహన వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ముందు పథకములు గురించి గణపవరం మండలంలో సెలెక్ట్ అయిన వీరేశ్వరపురం గ్రామంలో శిక్షణ పొందిన ట్రైనర్ లు ఇంటింటా సర్వే చేసి ఆరోగ్య పథకములపై అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమము వైద్యాధికారి డాక్టర్ పి హెచ్ ఆర్ సంతోష్ మరియు డాక్టర్ పి కరణమయి ఆధ్వర్యంలో జరిగినది ఈరోజు 80 గృహములు రేపు 84 గృహములు సర్వే చేస్తామని తరువాత నేషనల్ హెల్త్ టీం 4 5 6 తేదీలలో సర్వే చేసిన 22 గృహములను సెలెక్ట్ చేసి ఆ గృహముల యజమానులను ఆరోగ్య సేవలపై ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుంటారని దానిని సెంట్రల్ గవర్నమెంట్ కు నివేదిక పంపిస్తారని వైద్యాధికారి డాక్టర్ ఈ సంతోష్ తెలియజేసినారు ఈ సర్వేకు నోడల్ అధికారిగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జే. విల్సన్ బాబు,సాయికుమార్ సుబ్బలక్ష్మి, తేరుజమ్మ ,ఏఎన్ ఎం. ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొనినారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



కామవరపుకోట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త. : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు. మండలంలోని తడికలపూడి పంచాయతీలో నూతనంగా మంజూరైన పెన్షన్లను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కడిమి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంటే, ప్రతిపక్షాలు బురదజల్లే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే సతిలో లేరని వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం తధ్యమన్నారు. అనంతరం తడికలపూడిలో డయాలసిస్ పేషెంట్ కు విడుదలైన పదివేల రూపాయల పెన్షన్ ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి రజిని శ్రీనివాస్, సర్పంచ్ కోలా విష్ణు, ఎంపీటీసీ గంగుల కడియాలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలతో ఇలా ఆడేయండి..



ఆరోగ్య మనో,
ఉత్సాహం నింపడానికనో.. పిల్లల్ని స్కూలు నుంచి వచ్చాక కొద్దిసేపు ఆడుకోనిస్తాం. బయటేమో వర్షాలు. తడిస్తే జలుబు, జ్వరాలంటూ ఇబ్బంది పడతా రని మన భయం. వాళ్లకేమో నీళ్లలో ఆడటమంటే సరదా.

**అలాగని ఇంట్లోకూర్చొని ఆడుకోమంటే బోర్ అనేస్తుంటారు. అలాంటప్పుడు ఈ మార్గాల్ని అనుసరించేయండి.**

- ఎంత నచ్చి కొనుక్కున్నా ఒకే బొమ్మలతో రోజూ కూర్చొని ఆడమంటే వాళ్లకి మాత్రం ఏం ఉత్సాహముంటుంది? కాబట్టి, ఎక్కువసేపు కూర్చోబెట్టే ఆటలపై దృష్టిపెట్టండి. ఒక డబ్బాలో కొన్ని పదాలను రాసి చిన్న చీటిలుగా చేయండి. డ్యాన్స్, ఎక్సర్‌సైజ్, ఆలోచనకు పదునుపెట్టే ఏదైనా పని చేయడం, పొడుపు కథలు.. ఇలా భిన్న అంశాలకు ప్రాధాన్యమివ్వండి. వ్యాయామం, బుర్రకు పదును, చదవడం.. ఇలా బోలెడు విషయాలకు చోటిచ్చినట్టవుతుంది. అయితే మీరూ భాగస్వాములవ్వడం తప్పనిసరి.
- జిగ్‌సా పజిల్స్.. ఒక ఫొటో లేదా పెయింట్ చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి ఉంటుంది. వాటన్నిటినీ ఒకచోట చేరిస్తే కానీ దాని అందం తెలీదు. సమయం తీసుకోవడమే కాదు. బోలెడు విషయాల్నీ నేర్పిస్తుంది. పూర్తిచేయడానికి ఏకాగ్రత, ఓపిక నిశిత పరిశీలన వంటి ఎన్నో లక్షణాలు కావాలి. అవన్నీ అలవడతాయి. మీరూ ఓ చేయి వేస్తే.. ఇంకాస్త ఉత్సాహంగా పూర్తిచేస్తారు.
- బొమ్మలతో కూడిన పజిల్స్ దొరుకుతున్నాయి. బొమ్మకు తగ్గ స్పెల్లింగ్ చేర్చడం, రంగులు వేయడంలాంటి భిన్న రకాలను ఎంచుకుంటే సరి. ఇద్దరు ముగ్గురుండి కలిసి పూర్తిచేస్తే బోలెడు కాలక్షేపం పైగా ఆలోచనతోపాటు భావప్రకటన నైపుణ్యాలూ మెరుగుపడతాయి.
- రంగు రంగుల క్లేని తెచ్చి నచ్చిన వాటిని రూపొందించమనండి. లేదూ మీరే పిండిలో రంగులు కలిపిచ్చినా సరే. ఆ చిన్న మెదళ్లలో ఎంత సృజనాత్మకత ఉందో తెలుస్తుంది. వాళ్లకు తెలియలేదా.. మీరే ఫలానా నువ్వు, పండు, జంతువును చేయమని చెప్పండి. ఉత్సాహంగా చేస్తేస్తారు. మీరూ వాళ్లతో పోటీపడి చేస్తే ఇంకా మంచిది. అయితే రసాయన రహితమైన వాటిని ఎంచుకోవడం మాత్రం మర్చిపోవద్దు. ❑

# కొత్త కలలకు రూపాన్నిచ్చింది..

**ఆమె కలగన్న లక్ష్యం. ఒకటైతే. విద్యార్హత మరొకటి. ఆపై ఆసక్తిని పెంచుకున్న రంగం ఇంకొకటి. అందరూ భావించేటట్లు ఈ గమనం తనని కుంగుబాటుకి గురిచేయలేదు. కొత్త కలలకు రూపాన్నిచ్చింది. అంతిమంగా అవకాశాలెన్నో సృష్టించుకునే శక్తినిచ్చింది. ఇదంతా వర్మీకంపోస్ట్ తయారీతో కోట్ల రూపాయల టర్నోవర్ అందుకుంటోన్న 32 ఏళ్ల సనాఖాన్ గురించే...**

చేసే పని మనసుకు నచ్చితే, దాన్ని చేరుకోవడానికీ, స్ఫూర్తి పొందడానికీ 'సూది మొన' కూడా సాయం చేస్తుందనేది నా నమ్మకం అదే నన్ను నడిపించింది అని అంటారు సనా. ఆమెది ఉత్తర్ ప్రదేశ్‌లోని మేరఠ్. తండ్రి టైలర్ అమ్మానాన్నలతోపాటు అన్నయ్య జునైద్‌ఖాన్ తనని బాగా చదివించాలని భావించేవారు. దాంతో ఊహ తెలియని వయసు నుంచే సనా డాక్టరు చదువు చదవాలని కలలు కనేవారు. అయితే అనుకున్నట్లు సీటు రాకపోవడంతో బిటెక్‌లో చేరాల్సి వచ్చింది. ఘజియాబాద్‌లోని ఎమ్మెఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో చేరాక మొదటిసారి వర్మీకంపోస్ట్ తయారీని గమనించారు. అక్కడ శిక్షణ పొందే అవకాశం ఉందని తెలియడంతో సరదాగా చేరారు. ఇక్కడ చెప్పిన పాఠాల్లో సేంద్రియ వ్యవసాయ విధానాలు ఆకట్టుకోవడంతో ఇందులోనే కెరియర్‌ని వెతుక్కోవాలనుకున్నా. ఈ శిక్షణతోపాటు ఇంజినీరింగ్ పూర్తిచేశా. ఈ రంగాన్ని ఎంచుకున్న విషయాన్ని ఇంట్లో చెబితే అందరూ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇంజినీరింగ్ చదివి, ఇదేం పనని తిట్టిపోశారు. మల్టీ నేషనల్ కంపెనీలో పని చేయాల్సిన దానివి. మట్టిలో దిగుతావా అన్నారు. ఏడాదిలో చేసి చూపిస్తా. లాభదాయకంగా లేకపోతే ఉద్యోగానికి వెళతానని వారికి మాటిచ్చా. ఎలాగో చివరకు ఒప్పించాన'ని గుర్తు చేసుకుంటారు సనా.

**విఫలమైనా...** ఏ పనైనా ఆలోచన వరకూ చాలా సులువుగా అనిపిస్తుంది. ఆచరణలోనే ఇబ్బందులు తెలుస్తాయి. వర్మీకంపోస్ట్ తయారీకి అవసరమైన పేడ సేకరణ పెద్ద సమస్య. డెయిరీలకు వెళ్లి వారికి మా ఆలోచన చెప్పి.. దాన్ని తీసుకొచ్చేవాళ్లం. అలా వానపాముల పెంపకం మొదలు పెట్టాం. నా స్టార్టప్‌కి ప్రారంభం పెట్టుబడి అన్నయ్యే ఇచ్చాడు. దాంతోనే 'ఎస్‌జే ఆర్గానిక్స్' ప్రారంభించాం' అంటూ తన ప్రయాణాన్ని వివరించారు సనా. మొదటి ప్రయత్నంలో కంపోస్ట్ తయారీ సరిగా రాకపోవడంతో దానిపై మరింత పరిశోధన చేశారామె. అప్పుడామెకు ఘజియాబాద్ నుంచి మేరఠ్‌లోని ప్రభుత్వ కాలేజీలని వర్మీకంపోస్ట్ కేంద్రానికి గృహ, పశుశాలల వ్యర్థాలను తరలించే ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ల గురించి తెలిసి వారిని సంప్రదించారీమె. వారి నుంచి కొన్ని వ్యర్థాలను తెప్పించి ఎరువులా తయారుచేసి ఆ మిశ్రమానికి ఆవు మూత్రం కలిపి కంపోస్ట్ తయారు చేసేవారు. 'ఇలా చేసిందాన్ని సహజ ఎరువుగా, పురుగుల మందుగా పనిచేస్తుందని తెలిశాక ల్యాబ్ టెస్టింగ్‌కి పంపించి ఒకే అనుకున్నాకే రైతులకు అందించడం మొదలు పెట్టాం. ఈ ప్రయోగం ఫలించడంతో మార్కెట్‌కీ, నర్సరీలు, ఎరువుల దుకాణాలకూ అందజేసేవాళ్లం. ఈ విక్రయాలు క్రమంగా పెరిగాయి అని చెబుతారామె.




**అవగాహన కల్పిస్తూ....** రసాయనికి ఎరువుల వినియోగానికి అలవాటు పడిన రైతుల వర్మీ కంపోస్టు వాడేలా చేయడం పెద్ద సవాల్. అందుకే ఊరూరా తిరిగి అవగాహన కల్పించేదాన్ని. భూసారం పెరిగితే సహజంగానే దిగుబడి మెరుగ్గా ఉంటుందని ఒప్పించేదాన్ని. క్రమంగా వారిలో మార్పు వచ్చింది. ఇప్పుడు నెలకు 150 టన్నుల కంపోస్ట్‌కు ఆర్డర్లు వస్తున్నాయి. సంస్థను ప్రారంభించిన తక్కువ కాలంలోనే రూ.కోటి టర్నోవర్ సాధించాం. ఖతార్, లండన్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచీ ఆర్డర్లు వస్తున్నాయి. టెడెక్స్ వంటి వేదికలపై ప్రసంగిచే అవకాశంతో పాటు.. 2018లో మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ నుంచి అందుకున్న ప్రశంస నాలో రెట్టింపు ఉత్సాహాన్నిచ్చింది. ఇప్పుడు రైతులే స్వయంగా ఈ ఎరువుని తయారు చేసుకునేలా శిక్షణ ఇస్తున్నా. వంద మందికి ఉపాధీ కల్పిస్తున్నా. మా సహకారంతో మేరఠ్‌లోని 104 పాఠశాలలు వర్మీ కంపోస్ట్ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నాయి. మార్పుకి ముందుడుగు మొదలైంది. అనడానికి ఇదే నిదర్శనం అంటారు సనా. ❑

# స్టైల్ రఫుల్ చీరెలు



ఈ తరం అమ్మాయిలు చీరకట్టు కూడా స్టైల్ స్టేట్‌మెంట్‌లా ఉండాలని భావిస్తున్నారు. అందుకే ఆధునిక రూపాల్లో రెడీ టూ వేర్ రకాలెన్నో వచ్చేశాయి. అలాంటిదే ఈ రఫుల్ శారీ. చీర అంచుల్లో కుచ్చిళ్లు అలల్లా తేలియాడే ఈ డిజైనర్ వేర్ శారీ కట్టుకోవడానికి సౌకర్యంగా ఉండటమే కాదు. సోయగాన్నీ తెచ్చిపెడుతుంది. మరింకెందుకాలస్యం మీరూ ఓ సారి ప్రయత్నించండి.











## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో చర్మ వ్యాధులు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**కెరటోసిస్ పైలారిస్ (చికెన్ స్కిన్):** చిన్న మొటిమల వంటి గుల్లలు, రాష్ లాగా వీపు, చేతుల వెనుక భాగం గరుకుగా, సంపులుగా, దట్టంగా విటమిన్ల, పోషకాహారలోపం వల్ల వస్తుంటాయి. ఇవి ఎటువంటి హాని చేయవు. యుక్తవయస్సు రాగానే తగ్గిపోతాయి.

**పిటిరియాసిస్ రోసియోసా :** ఎర్రటి పొట్టుతో కూడిన రాష్ పాచెస్‌గా దురదతో వచ్చి 2–12 వారాలకి లేదా 5 నెలలకి దానంతట అదే తగ్గిపోతాయి. కొందరిలో 10–35 సంవత్సరాల మధ్య కూడా వస్తుంటాయి.

**ఎగ్జిమా :** చర్మం పొడిఆరి ఎర్రగా కంది ఇరిటేషన్‌గా ఉంటుంది. ఇది ఎలర్జీ వల్ల వస్తుంది. ఇది పసిపిల్లల ముఖంపై వస్తుంది. ఇది ఎక్కువ రోజులుండి చర్మం జిడ్డుగా మారి చీము పట్టి పసుపులేదా తెల్లని పొట్టులాగా 5–10 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది. ఇది పిల్లల మోకాళ్ళు, మోచేయి వెనుక, మెడ, చెవి, కళ్ళపై భాగంలో వస్తుంది. దీన్నే ఎటొపిక్ ఎగ్జిమా అంటారు. ఇది వంశంలో ఎవ్వరికైనా ఉన్నా, అస్త్మా క్షయ, చర్మయ వ్యాధుల్ని అణిచివేయడం వల్ల వస్తుంది.

**ఎరిథిమా మల్టీఫార్మా :** ఎలర్జిక్ రియాక్షన్ వల్ల కాళ్ళు చేతులు ముఖంపై ఎర్రటిరాష్ డార్క్ కలర్‌లతో పసిపిల్లల్లో కన్పిస్తుంది.

**సన్‌బర్న్స్ :** ఎండాకాలంలో యువి కిరణాలరేడియేషన్ వల్ల పిగ్మెంటేషన్, ఎర్రటి రాష్, చర్మం కందిపోయి వస్తుంది.

**హీట్ రాష్ :** దీన్నే మిలిరియా రూబ్రా అంటారు. దురదతో కూడిన చిన్న ఎర్రటి గుల్లలలాంటి రాష్ ముఖం, మెడ, వీపు ఛాతీ, తొడలపై వస్తుంది. చెమట గ్రంథులు మూసుకొని పోవడం వల్ల వస్తుంది.

**వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే చర్మ వ్యాధులు.**

**ఫిఫ్త్ డిసీజ్ :** దీన్నే స్లాప్డ్ చీక్ డిసీజ్ అంటారు. ఇది పార్వో వైరస్ బి19 వల్ల 6–10 సంవత్సరాల పిల్లల్లో బుగ్గలపై ఎర్రటి రాష్ వస్తుంది. కొన్ని సార్లు జ్వరం కూడా వస్తుంది. రాష్ తగిన తర్వాత కొందరిలో పింక్ కలర్ పాచెస్ కాళ్ళు, చేతులపై వస్తాయి. ఇవి 1–3 వారాలకి తగ్గిపోతాయి. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి.

**రోజియోలా :** హ్యూమన్ హెర్పిస్ వైరస్ 6 వల్ల సడన్‌గా జ్వరం వస్తుంది. తగ్గిన తర్వాత ఛీతీ, పొట్టపై చిన్న చిన్న పింక్ కలర్ రాష్ వస్తుంది.

**కోల్డ్ సోర్స్ :** నోరు పెదవులు, పెదవుల చుట్టూ ఎర్రటి నొప్పితో కూడిన నీటి పొక్కులు మంటగా ఉంటాయి. దీంతో పాటు జ్వరం, వళ్లునొప్పులు, లింఫ్‌నోడ్స్ వాపు వంటి లక్షణాలుంటాయి.

**చికెన్‌పాక్స్ :** వెరిసెల్లా జోస్టర్ వల్ల ముఖం, ఛాతీవెనుక వీపు మీద దురదతో రాష్ వచ్చి శరీరమంతటా వ్యాపిస్తుంది. రాష్ తగిన తారవ్త దురదతో కూడిన నీటి పొక్కులు వచ్చి 1–2 వారాలకి తగ్గుతాయి. ఇది 5–10 సంవత్సరాల పిల్లల్లో కన్పించే అంటువ్యాధి.

**మీజిల్స్:** మార్బిలి వైరస్ వల్ల ముఖంపై మొదట రాష్ వచ్చి చెవి వెనుక నోటి చుట్టు, శరీర మంతట ఎర్రటి పొక్కులు వస్తాయి. నోటి లోపలిపొక్కుల్ని కాప్లిక్ స్పాట్స్ అంటారు. రాష్‌తోపాటు జ్వరం, జలుబు, దగ్గు, వళ్ల నొప్పులుంటాయి.

**జర్మన్ మీజిల్స్:** మాబెల్లా వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి ఎర్రటి లేదా పింక్ కలర్ రాష్ ముఖం, మెడ నుండి శరీరమంతట వ్యాపించి మూడు రోజులుంటాయి. రాష్ రావడానికి ముందు జ్వరం, దగ్గు, ముక్కు కారడం ఉంటుంది.

**మొలస్కమ్ కాంటజియోసమ్ :** ఇది పాక్స్ వైరస్ వల్ల వస్తుంది. చర్మంపై ఎర్రటి పింక్ కలర్ రాష్ ముఖం, ఛాతీ కడుపు కాళ్ల చేతులపై వస్తుంది. ఇది అంటువ్యాధి 1మి.మి నుండి 10 మి.మి సైజ్‌లో గుంపులుగా ఉండి 6-8 వారాలుంటాయి. కొందరిలో 1 1/2 -2 సంవత్సరాలకి తగ్గిపోతాయి. 1-5 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.



**హ్యాండ్‌పుట్ అండ్ మౌత్ డిసీజ్ :** ఇది ఎంటరోవైరస్‌వల్ల 5–10 సంవత్సరాల పిల్లల్లో వస్తుంది. ఎర్రటి రాష్ అరికాళ్ళు, అరిచేతుల్లో వచ్చి నోటి అల్సర్స్, నీటి పొక్కులుగా మారి బాధిస్తాయి ఇది 1–2 వారాలుండే అంటువ్యాధి. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# నిత్యాగ్నిహోత్రం



**హోమం, యజ్ఞాలు** ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటంకోసం రాజులు ప్రజల యొక్క మేలుకోరి, రాజ్యం ఎప్పటికి పచ్చగా పాడి పంటలతో కళకళలాడుతూ ఉండాలని కరువుకాట కలు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞయాగాదులు, హోమాలు నిర్వహించడం చాలా తక్కువైపోయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినాల్లోనే చేయడం చూస్తు న్నాము. హోమాలు, యజ్ఞయాగాదులంటే పెద్ద ఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కిడు తొలగి పోయి ఆయురారోగ్యాలతో , కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంత మంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికీ, చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, అనార్థులకు భోజనం కడుపు నిండా పెట్టడం ఆచారం, అన్న దానం చేయడమనేది హోమాలు, యజ్ఞయాగాదులు చేసినదానితో సగం పుణ్యకార్థం, అందుకే 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అంటాము. ప్రతీ మనిషి కూడా ఆకలితో ఎదురుచూడకుండా ఏ పూట కాపూట (రెండు పూటలు) అన్న తిటున్నట్లయితే (దొరికితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతో కొంత సాధించినట్లే అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్న ప్రసాదానికి ఉంటుంది. హోమాలు, యజ్ఞయాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూ పోయినట్లయితే ప్రతి ఇళ్లూ ఒక నిత్యాగ్నిహోత్రమే అవుతుంది. ఎందు కంటే ప్రతీ నిత్యం ప్రతి ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు.

అననదాని చేయడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్త, పిల్లకు, కుటుంబసభ్యులకు, బంధువులకు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిధులకు, అనార్థులకు, సాధువులకు భజనం వండి పెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞయాగాదులు, హోమాలు చేసినటువంటి పుణ్యం, వేద మంత్రోచ్చారణ చేసినంత ఫలితం వస్తుంది. వంట చేసేడప్పుడు శూచి, శుభ్రతలు పాటించాల్సి ఉంటుంది. మైల అంటకూడదు.

ఇంకా కొన్ని కొన్ని కుటుంబాల్లో మడి కట్టుకుని మరీ మంటలు చేస్తుంటారు. మనిషి తినే ప్రతీది దైవ ప్రసాదమే అలాగే భావించాలి కూడా అలాంట పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్ఠ సమయాల్లో చేయరాదు. చేసినప్పటికి సాధువుల లాంటివారికి పెట్టకూడదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. ఆచారాలు, వ్యవహారాల పేరుతో అలాటును మార్చుకోలేని పరిస్థితి. అగ్ని అనేది పంచభూతాల్లో ఒకటి. అతి పవిత్రమయినదికూడా కాబట్టి అంతాటి మహత్తుగల అగ్నిని అపవిత్రం చేయడం ధర్మంకాదు. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలను కొన్ని కట్టుబాట్లు బ్రతికించగలవు. భారతదేశంలో హిందూ మతానకి సంబంధించి స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఇలాంటి విషయాల్లో స్త్రీని కించపరచడం లేదా తక్కువ చేయటం కాదుగానీ, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమేనని చెప్పుకోవడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. కాబట్టి ప్రతీ ఇళ్ల, ఇంట్లోని పొయ్యి ఒక నిత్యాగ్నిహోత్రమే అదే విధంగా వంట చేసే ప్రతీ స్త్రీ ఒక వేదమంత్రాలు చదివే ఒక వేదాలు నేర్పిన మహిళగానే చెప్పుకోవచ్చు. అంతటి గొప్పతనం స్త్రీదే. ❑

ఆధ్యాత్మికం

# కిడ్నీలో స్టోన్స్ పోవాలంటే..

శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్, ఉప్పు, కాల్షియంను కిడ్నీలు వడబోసి బయటకు పంపిస్తాయి. కాల్షియం, మినరల్స్, యూరిక్‌ఆసిడ్ వంటి వాటి కలయిక వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడు తుంటాయి. కిడ్నీలో రాళ్లు చిన్నసైజులో ఉంటే అవి మూత్రం ద్వారా బయటపడిపోతాయి. అయితే పెద్ద సైజులో ఉండే రాళ్లు కిడ్నీలోనే ఉండి భరించలేని నొప్పిని కలగజేస్తాయి. అయితే జీవనశైలిలో మార్పులు చేసుకోడం ద్వారా కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. 'కిడ్నీ స్టోన్స్' నుంచి తప్పించు కోవాలంటే....



**కిడ్నీ బీన్స్ :** వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కిడ్నీలో రాళ్లు పోడి కావాల్సిందే కిడ్నీ బీన్స్‌ను నానబెట్టి తరువాత ఉడికించుకుని ఇంగువ కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే ఫైబర్ కిడ్నీ స్టోన్స్‌ను మూత్రం ద్వారా బయటకు విసర్జించేలా చేస్తుంది.

**ఆపిల్ సిడార్ వెనిగర్ :** ఇది కాల్షియం ఆక్సలేట్, ఇతర మినరల్స్ వల్ల ఏర్పడిన రాళ్లను ముక్కలు చేస్తుంది. భోజనానికి మందు ఒక టేబుల్‌స్పూన్ ఆపిల్ సిడార్ వెనిగర్ తీసుకుంటే కిడ్నీలో ఏర్పడిన రాళ్ల ముక్కలు మారి మూత్రం ద్వారా బయటకు పోతాయి.

**తులసి ఆకులు :** ఎండిన తులసి ఆకులను నీళ్లలో వేసి మరిగించి, ఆ నీటిని తాగినా ఫలితం ఉంటుంది. రోజూ మూడుసార్లు ఈ నీరు తాగితే రాళ్లు ఇట్టే కరిగిపోతాయి.

**దానిమ్మరసం :** రోజూ దానిమ్మ, నిమ్మరసం తాగినా ఫలితం ఉంటుంది. ❑

# చీజ్ పరోటా



**కాలసినవి :** గోధుమ పిండి–120 గ్రాములు, ఉప్పు–తగినంత, నూనె–సరిపడా, చీజ్–అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు–పావుకప్పు, పచ్చిమిర్చి–రెండు, మిరియాల పొడి–అర టీస్పూన్, గోధుమపిండి–కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం )

**తయారీ విధానం :** ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్ల పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్ గా ఈ పరోటాలు సర్వ్ చేసుకోవచ్చు. ❑

# పాక్‌తో అమీతుమీకి భారత్ సై!

## నేడు క్యాండీ వేదికగా భారత్ పాక్ జట్ల మ్యాచ్



**క్యాండీ:** యావత్‌క్రికెట్‌ప్రపంచం ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు అంతా సిద్ధం అయింది. క్రికెట్ ప్రపంచంలో దాయాదుల పోరును మించిన మ్యాచ్ లేదంటే అతిశయోక్తిలేదు. కేవలం ఐసిసి, ఎసిసి టోర్నీల్లో మాత్రమే తలపడుతుండటంతో భారత్ పాక్ మ్యాచ్‌క్రేజ్ ఏమాత్రం తగ్గడంలేదు. శనివారం క్యాండీ వేదికగా అమీతుమీకి సిద్ధం అవుతున్నాయి. 2019 వన్డే ప్రపంచకప్ తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఒక్క వన్డే మ్యాచ్‌కూడా జరగలేదు. దాంతోనే ఆసియాకప్ హై ఓల్టేజి పోరులో ఎవరు ఫేవరేట్ అనేది చెప్పడం కష్టంగా ఉంది. గతంలో భారత బ్యాటర్లు, పాకిస్థాన్ బౌలర్లమధ్యనే పోరు నడిచింది. ఈసారి కూడా అదే రిపీట్ అవుతున్నది. షాహిన్‌షా అఫ్రిది, నసీమ్‌షా, హ్యారిష్ రవూఫ్‌ల బౌలింగ్, రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సత్తాకు పరీక్షగా నిలుస్తుంది. టీమిండియాలో నాలుగునెంబర్‌లో ఆడే శ్రేయస్ అయ్యర్ కీలకం కానుండగా పాకిస్థాన్‌లో షాహిన్‌షా అఫ్రిది బౌలింగ్‌పైనే జట్టు విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. 2019 వన్డే ప్రపంచకప్ తర్వాత నెంబర్ 4లో బ్యాటింగ్ చేసిన అయ్యర్ 47.35 సగటుతో 805 పరుగులు చేసాడు.

అయితే గాయం కారణంగా ఆతడు గత కొన్ని నెలలుగా జట్టుకు దూరం అయ్యాడు. పూర్తి ఫిట్‌నెస్ సపాధించిన ఆతడు మునుపటిలా చెలరేగితే భారత్‌కు తిరుగేలేదు. రవీంద్రజడేజా తర్వాత సత్తా ఉన్న టెయిలెండర్లు భారత జట్టులో లేరు. బ్యాటింగ్ డెప్త్‌కోసం శార్దూల్‌ఠాకూర్‌ను తీసుకుంటే మహ్మద్‌షమీని పక్కనపెట్టాలి. అపుడు పేస్ బాధ్యతలు పూర్తిగా బుమ్రా, సిరాజ్‌లపైనే ఉంటాయి. ఓపెనర్‌గా మంచి రికార్డు ఉన్న ఇషాన్‌కిషన్ ఐదోస్థానంలో ఉంటాడు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ బరిలోకి దిగుతారు. విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్‌లు మిడిలార్డరులోకి రానుండగా హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా ఫినిషర్ల పాత్ర పోషించనున్నారు.

జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, పేస్ బాధ్యతలు పంచుకోనుండగా కుల్దీప్ యాదవ్ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా బరిలోకి దిగుతాడు. శార్దూల్‌ఠాకూర్, మహ్మద్ షమీల్లో ఒకరికి అవకాశం వస్తుంది. పాక్ జట్టులో ఎలాంటి మార్పులు లేవు. మహ్మద్‌నవాజ్ స్థానంలో షాహిమ్ అష్రఫ్‌ను తీసుకోవాలని భావించినా భారత్‌లో ఐదుగురు రైట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నందున మార్పులుండకపోవచ్చు.

భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, బుమ్రాలు ఉంటారు.

ఇక పాకిస్థాన్ జట్టులో బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్, ఫకార్‌జమాన్, ఇమామ్‌ఉల్‌హక్, మహ్మద్ నవాజ్, షాహిన్‌షా అఫ్రిది, నసీమ్‌షా, హ్యారీస్ రవూఫ్‌లుంటారు.



## ఆనంద్ రికార్డ్ బ్రేక్‌చేసిన చెస్ గుకేశ్

**చెన్నై:** యువ గ్రాండ్ మాస్టర్ డి.గుకేశ్ చదరంగంలో సంచలనం సృష్టించాడు. మూడు దశాబ్దాలుగా భారత్ చెస్‌ప్రపంచం ఏలుతున్న దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ రికార్డును బ్రేక్ చేసాడు. 1986 జులైనుంచి ఇండియా నంబర్‌వన్‌గా కొనసాగుతున్న ఆనంద్‌ను గుకేశ్ అధిగమించాడు. తాజాగా వెల్లడించిన ఫిడే ర్యాంకింగ్స్‌లో 17 ఏళ్ల ఈ చెన్నై గ్రాండ్‌మాస్టర్ ఎనిమిదోర్యాంకు సాధించాడు. తొలిసారి టాప్ 10లో చోటు దక్కించుకుని ఆనంద్‌కంటే ముందువరుసలో నిలిచాడు. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ అయిన విశ్వనాథన్ ఆనంద్ ప్రస్తుతం తొమ్మిదో ర్యాంకులో ఉన్నాడు. తనమెంటార్ ఆనంద్‌పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డును బ్రేక్‌చేసి గుకేశ్ భారత్‌తరపున నంబర్‌వన్ ర్యాంకర్‌గా వచ్చాడు. ఆగస్టు ఒకటినుంచి రేటింగ్ మెరుగుపరుచుకుంటూ మూడుస్థానాలు పెరిగిన గుకేశ్ ప్రస్తుతం 2758 పాయింట్లు కలిగి ఉండగా ఆనంద్‌స్కోరు 2754. ఫిడే ప్రపంచకప్ 2023 రన్నరప్‌గా నిలిచిన ప్రజ్ఞానంద 2727 పాయింట్లతో 19వ ర్యాంకుసాధించి భారత్‌తరపున టాప్3లో నిలిచాడు. వీరితోపాటు విదిత్ సంతోష్ గుజరాతి 27వ ర్యాంకులోను, తెలంగాణనుంచి ఇరిగేసి అర్జున్ 29వ ర్యాంకులోను కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ పి.హారికృష్ణ 31వ స్థానంలో ఉన్నాడు.

## మరోసారి సత్తాచూపించిన రింకూసింగ్




**ముంబయి:** ఐపిఎల్ 2023లో తనదైనశైలి బ్యాటింగ్‌తో పతాకశీర్షికలను తాకిన రింకూసింగ్ మరోసారి టాప్‌లో నిలిచాడు. యుపి టి20 లీగ్‌లో భాగంగా కాశీరు ద్రాస్, మీరట్ మావెరిక్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రింకూ మరోసారి హ్యాట్రిక్ సిక్స్‌లు బాది గెలిపించాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శివసింగ్ వేసినసూపర్ ఓవర్‌లో తొలి బంతిని కనెక్ట్‌చేయలేకపోయిన రింకూ తర్వాత మూడు బంతులను సిక్స్‌లుగా మలిచాడు. మీరట్ తరపున ఆడుతున్న రింకూ సూపర్‌ఓవర్‌లో తన జట్టుకు 17పరుగులు అవసరం అయితే హ్యాట్రిక్ సిక్స్‌లు బాది గెలిపించాడు. అంతకుముందు రెండు జట్లు 20 ఓవర్లలో సరిగ్గా 181 రుగులేచేసాయి. దీనితో మ్యాచ్ టైగా ముగిసింది. కాశీరుద్రాస్‌పై 15 బంతులు ఆడిన రింకూ 22 పరుగులేచేసాడు. మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయినా సూపర్ ఓవర్‌లో మాత్రం ఫ్రాంచైజీ యాజమాన్యం ఆతడినే బ్యాటింగ్‌కు పంపించింది. రింకూసింగ్ ఇటీవలే టీమిండియా తరపున టి20ల్లో అరంగేట్రంచేసాడు. తొలి మ్యాచ్‌లో రింకూకు బ్యాటింగ్ అవకాశం రాలేదు. రెండోమ్యాచ్‌లో 21 బంతుల్లో 38 రన్స్‌చేసిన రింకూ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వచ్చాడు. ఈ నెలాఖరులోజరిగే ఆసియా క్రీడల్లో కూడా రింకూ జట్టుసభ్యుడే.




## అందంలోనూ దాయాదుల మధ్య పోటీయే!

**క్యాండీ:** క్రికెట్‌లోనే కాదు మ్యాచ్ యాంకరింగ్‌లోకూడా దాయాదుల మధ్య పోటీ ఉంది. క్రికెట్ వ్యాఖ్యాతలుగా ఇపుడు ఇద్దరు మహిళామణులు కీర్తిగడించారు. భారత్‌నుంచి మయంతి లంగర్, పాకిస్థాన్‌నుంచి రోహా నదీమ్‌లు వీరిద్దరూ కూడా క్రికెట్ వ్యాఖ్యాతలుగా ఆసక్తికరమైన వ్యాఖ్యానంతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. భారత్‌లో క్రికెట్ ఎంత ఫేమస్ అయిందో మయంతికూడా అంతే ఫేమస్ అయింది. ఐపిఎల్‌లోగ్రౌండ్‌లో సందడిచేసేస్తుంది. మయంతికోసమే క్రికెట్ చూసేవాళ్లుకూడా ఉన్నారు. ఇండియన్ క్రికెటర్ స్టువర్ట్ బిన్నీని మయంతి లంగర్‌ప్రేమ వివాహంచేసుకుంది. ఇక పాకిస్థాన్‌కు చెందిన మహిళా యాంకర్ నదీమ్ ఒక్కసారిగా లైఫ్‌లైన్‌లోకి వచ్చింది. ఆసియాకప్‌లో నేపాల్ పాక్‌జట్లమధ్య జరిగినమ్యాచ్ సమయంలో తళుక్కున మెరిసింది. యాంకర్ రోహా నదీమ్‌నుచూస్తే ఎవ్వరైనా చూపు మరల్చుకోరు.

## మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు పాక్ టీమ్ వెల్లడి

**క్యాండీ:** ఆసియాకప్ 2023లోభాగంగా భారత్‌తో తలపడే తుదిజట్టును పాకిస్థాన్ బోర్డు మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు మాత్రమే ప్రకటించింది. అదికూడా సోషల్‌మీడియా వేదికగా ప్రకటించింది. తుదిజట్టులో ఎలాంటి మార్పులు చేయకుండా నేపాల్‌తో తొలిమ్యాచ్ ఆడిన టీమ్‌నే కొనసాగించింది. భారత్‌తో మ్యాచ్‌లోనూ పాక్ ఎలాంటి మార్పులులేకుండా బరిలోకి దిగుతుందని పాక్‌బోర్డు ట్వీట్‌చేసింది. భారత్‌తో శనివారం జరిగే మ్యాచ్‌లోకూడా తొలిమ్యాచ్‌తీరులోనే ఉండాలని నిర్ణయించింది. నేపాల్‌తోమ్యాచ్‌కు ముందురోజు మాత్రమే తన జట్టును ప్రకటించినపాక్ భారత్‌తోమ్యాచ్‌కు కూడా అదేవిధంగా టీమ్‌ను ప్రకటించింది. తమ జట్టుపై ఎంతో ధీమాగా ఉన్నందువల్లనే ఒక్కరోజు ముందుమాత్రమే జట్టును పాక్‌బోర్డుప్రకటించింది. 2019 వన్డేప్రపంచకప్ తర్వాత భారత్ పాకిస్థాన్‌మధ్య ఒక్క వన్డేమ్యాచ్‌కూడా జరగలేదు. గత ఆసియా కప్ టి20 ఫార్మాట్‌లోజరిగింది. టి20 ప్రపంచకప్‌ల్లో రెండుసార్లు దాయాదులు పోటీపడ్డారు. వన్డే మ్యాచ్‌లు ఆడకపోవడంతోనే శనివారం జరిగే మ్యాచ్‌లో ఎవరు ఫేవరేట్ అనేది చెప్పలేనిస్థితి ఉంది. గతంలో జరిగినట్లే ఈసారి కూడా పాక్ బౌలర్లు, భారత్ బ్యాటర్లమధ్యనే పోటీ ఉంటుందని అంచనా.



# వేదాంతపై ఒసిసిఆర్‌పి ఫైర్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** అదానీ గ్రూప్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన 'ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్' (ఒసిసిఆర్‌పి) తాజాగా మరో భారత కంపెనీపైనా విరుచుకుపడింది. ఈ సారి మైనింగ్ దిగ్గజం వేదాంతను లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు గుప్పించింది. కరోనా విజృంభిస్తున్న సమయాన్ని ఆసరాగా తీసుకొని వేదాంత రహస్యంగా నిబంధనలకు తూట్లు పొడిచేందుకు యత్నించినట్లు పేర్కొంది. మహమ్మారి మాటున పర్యావరణ నిబంధనలను సడలించేలా రహస్య లాబీయింగ్ నిర్వహించినట్లు ఆరోపించింది. వేదాంత ప్రతిపాదించిన మార్పులను భారత ప్రభుత్వం ఆమోదించినట్లు ఒసిసిఆర్‌పి ఎలాంటి ఆధారాలను బయటపెట్టకుండానే ఆరోపించింది. అక్రమ పద్ధతుల ద్వారా వాటిని అమలు కూడా చేసినట్లు తెలిపింది. కొత్త ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా మైనింగ్ కంపెనీలు తమ ఉత్పత్తిని 50 శాతం పెంచుకునేలా వేదాంత రహస్యంగా లాబీయింగ్ నడిపినట్లు పేర్కొంది. మరోవైపు వేదాంత చమురు వ్యాపారం కెయిర్న్ ఇండియా ప్రభుత్వ వేలంలో పొందిన చమురు బ్లాక్‌లలో అన్వేషణాత్మక డ్రిల్లింగ్ కోసం పబ్లిక్ హియరింగ్‌లను రద్దు చేయడానికి విజయవంతంగా లాబీయింగ్ చేసినట్లు ఒసిసిఆర్‌పి ఆరోపించింది. అప్పటి నుంచి స్థానికంగా వ్యతిరేకత ఉన్నప్పటికీ, రాజస్థాన్‌లో ఆరు వివాదాస్పద ఆయిల్ ప్రాజెక్టులు కెయిర్న్‌కు లభించినట్లు పేర్కొంది. ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు వేదాంత అధికారికంగా స్పందించలేదు. 2013 నుంచి 2018 వరకు అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువను గణనీయంగా పెంచారని ఒసిసిఆర్‌పి గురువారం విడుదల చేసిన ఓ నివేదికలో ఆరోపించిన విషయం విదితమే. అందుకోసం మారిషస్‌కు చెందిన 'అజ్ఞాత' పెట్టుబడి సంస్థలను ఉపయోగించి అదానీ సంబంధీకులు రహస్యంగా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ఒసిసిఆర్‌పి తెలిపింది. అయితే వీటిని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.




## వాణిజ్య సిలిండర్ ధర తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ప్రతి నెలా మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గిస్తాయనే విషయం విదితమే. ఈ క్రమంలో కమర్షియల్, డొమెస్టిక్ సిలిండర్ల వినియోగదారులకు పెద్ద ఊరట లభించింది. ఎన్నికల సీజన్ దగ్గర పడడంతో మోడీ ప్రభుత్వం హయాంలో రూ.800 మేర పెరిగిన డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.200 తగ్గింపును పొందింది. ఇది గృహ వినియోగదారులకు స్వల్ప ఊరట అని చెప్పుకోవాలి. విపక్షాలు దీనిని ఎన్నికల తాయిలంగా వ్యవహరిస్తున్నప్పటికీ, ద్రవ్యోల్బణ సమయంలో ప్రజల భారాన్ని కొంత తగ్గించడంలో దోహదపడుతోంది. దీంతో దేశవ్యాప్తంగా 14.2 కిలోల సిలిండర్ ధరలు ఢిల్లీలో రూ.903, కోల్‌కతాలో రూ.929, ముంబైలో రూ.902.50, చెన్నైలో రూ.918.50గా ఉంది. ఉజ్వల కింద వినియోగదారులు మొత్తం రూ.400 తగ్గింపును పొందుతున్నారు. ఇదే క్రమంలో సెప్టెంబరు 1 నుంచి 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ.157 తగ్గిస్తున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1,522.50, కోల్‌కతాలో రూ.1,636, ముంబైలో రూ.1,482, చెన్నైలో రూ.1,695కి అందుబాటులోకి రానుంది. ఇదే క్రమంలో కేంద్రం ప్రకటించిన రూ.200 తగ్గింపును కాంపెన్ సేట్ చేసే క్రమంలో చమురు కంపెనీలకు కూడా పన్ను ఊరటను కలిగించింది. అలా తగ్గించిన పన్ను మొత్తాన్ని పరోక్షంగా తగ్గింపు పేరుతో ప్రజలకు అందించే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేసినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇందుకోసం దేశీయ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్, లిక్విఫైడ్ ప్రొపేన్, లిక్విఫైడ్ బ్యూటేన్‌లపై దిగుమతులపై అమల్లో ఉన్న 15శాతం అగ్రి సెస్ మొత్తాన్ని సెప్టెంబరు 1, 2023 నుంచి సున్నాకు తగ్గించింది. తద్వారా కంపెనీలు తగ్గింపు ధరలను ప్రభుత్వ హామీ మేరకు సామాన్యులకు అందించడానికి వీలు ఏర్పడింది.



## 1000 కోట్లకు చేరువలో యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశీయ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) చెల్లింపుల్లో సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. ఈ యేడాది ఆగస్టులో తొలిసారిగా 1000 కోట్ల లావాదేవీలతో చారిత్రాత్మక మార్కును అధిగమించినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఒక ప్రకటనలో తెలిపింది. అయితే కచ్చితమైన గణాంకాలను ఎన్‌పిసిఐ వెల్లడించలేదు. ఆగస్టు 29 నాటికి 989 కోట్ల యుపిఐ లావాదేవీలు జరిగాయని ఎన్‌పిసిఐ స్పష్టం చేసింది. ఆగస్టు నెలలో రోజుకు సగటున 33 కోట్ల లావాదేవీలు జరిగాయి. దీని ప్రకారం ఆగస్టు నెల మొత్తానికి దాదాపు 1050 కోట్ల యూపిఐ లావాదేవీలు నమోదు కానున్నాయి. ఇది నెలవారీగా 5శాతం వృద్ధి. ఎన్‌పిసిఐ డేటా ప్రకారం, జులైలో మొత్తం 996 కోట్ల లావాదేవీలు నమోదవగా, వాటి విలువ రూ.15.34 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 2016లో యుపిఐ చెల్లింపుల విధానం ప్రారంభమవగా, 2019 అక్టోబర్‌లో తొలిసారి 100 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఆ తర్వాత 2020 కోట్లబర్‌కు 200 కోట్లు, 2021 జులైలో 300 కోట్లు, 2021 అక్టోబర్‌లో 400 కోట్లు, 2022 మార్చిలో రూ.500 కోట్లు, 2022 జులైలో 600 కోట్లు, 2022 అక్టోబర్‌లో 700 కోట్లు, 2023 జనవరిలో 800 కోట్లు, 2023 మేలో 900 కోట్ల లావాదేవీల మార్కు నమోదయ్యాయి. యుపిఐ లావాదేవీలు 2018-2022 మధ్య విలువ పరంగా 1,320 శాతం, సంఖ్యాపరంగా 1,876శాతం పెరిగాయి. 2018లో మొత్తం 374.63కోట్ల లావాదేవీలు జరగ్గా, 2022లో 7,403.97 కోట్లకు చేరుకున్నాయి. విలువపరంగా 2018లో రూ.5.86లక్షల కోట్లు కాగా, 2022లో రూ.83.2 లక్షల కోట్లని ఎన్‌పిసిఐ పేర్కొంది.




## టాప్ 15 స్టార్టప్‌ల్లో అంబానీ పెట్టుబడులు

**ముంబై, సెప్టెంబరు 1:** ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా ఉన్న వ్యాపారవేత్త ముఖేష్‌అంబానీ. మారుతున్న టెక్నాలజీ, వ్యాపార విపణిలో తాను వెనకపడకుండా టాప్ స్టార్టప్ కంపెనీలను వెతికి పెట్టుబడులు పెడుతూ రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను ముందుకు తీసుకెళుతున్నారు. స్థానిక స్టార్టప్ కంపెనీల్లో వేల కోట్లు పెట్టుబడిగా పెడుతున్నారు. ముందుగా కిరాణా డెలివరీ యాప్ డన్జోలో రూ.1,490 కోట్ల పెట్టుబడితో 25.8శాతం వాటాను దక్కించుకున్నారు. అలాగే ఆన్‌లైన్ మందుల వ్యాపారంలో ఉన్న నెట్ మెడ్స్ కంపెనీని స్వాధీనంచేసుకోగా, రూ.620 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ ఆగస్టు 2020లో మెజారిటీ విటలిక్‌ని కొనుగోలు చేసింది. అలాగే బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆస్టెరియా అనే రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రోన్‌ల తయారీ కంపెనీలో 51.78శాతం వాటాలనురూ.23.12 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే ఏఐ ఆధారిత లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ఎంబిబేలో సుమారు రూ.1,40కోట్లను పెట్టుబడిగా పెట్టింది. అలాగే హైదరాబాద్ ఆధారిత దేశీయ ఎస్‌ఎఎస్ స్టార్టప్ నౌఫ్లోట్స్ టెక్నాలజీస్‌ను 2019లో రూ.141 కోట్లకు కొనుగోలు చేసింది. ఇలాగే గ్లోబల్ రోబోటిక్స్ కంపెనీ యాడ్‌వెర్బ్ స్టార్టప్ కంపెనీని రిలయన్స్ రిటైల్ 4,12 మిలియన్లకు కొనుగోలు చేసింది. ఇది ఇంట్రాలాజిస్టిక్స్ ఆటోమేషన్ రంగంలో పనిచేస్తోంది. ఓపెన్ టెలికం



ప్లాట్‌ఫారమ్ సొల్యూషన్‌ల ర్యాడిసేస్ పేరుతో జూన్ 2018లో 74మిలియన్ డాలర్లకు దక్కించుకుంది. మహిళల లోదుస్తుల బ్రాండ్ క్లోవియాను రూ.950కోట్లకు కొనుగోలు చేసింది. రిటైల్ వ్యాపారాలు వృద్ధిని వేగవంతం చేయడంలో సహాయపడే ఫైండ్ కంపెనీలో రూ.190 కోట్లు ఇన్వెస్ట్‌చేసింది. రిలయన్స్ జియో డిజిటల్ సర్వీసెస్ సంభాషణ ఏఐ ప్లాట్‌ఫారమ్ అయిన హాప్టిక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్లకు డీల్ జరిగింది. స్థానిక భాషా సాంకేతికతను అందించే రెవెరీని రూ.190 కోట్లతో మెజారిటీ వాటాలను సొంతం చేసుకుంది. ముంబైకి చెందిన హైపర్-లోకల్ లాజిస్టిక్స్ స్టార్టప్ గ్రాబ్ సర్వీసులో 83శాతం వాటా కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.146 కోట్లు చెల్లించింది. సాఫ్ట్‌వేర్ కంపెనీ సి-స్క్వేర్‌లో రిలయన్స్ దాదాపు 82 శాతం ఈక్విటీ కేపిటల్ కోసంరూ.82 కోట్లను చెల్లించింది. ఈ-లెర్నింగ్ వస్తువులు, సేవలను ఉత్పత్తి చేసే బెంగళూరుకు చెందిన ఫన్‌టూట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ 90.5శాతం వాటాను రూ.71.64 కోట్లకు కొనుగోలు చేసింది. చివరగా 5జి ఫిక్స్‌డ్ వైర్‌లెస్ కనెక్షన్ అందించే మిమోసా నెట్‌వర్క్స్‌ను జియోరాడిసిస్ కార్పొరేషన్ ద్వారా 60 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది.

## వాణిజ్యం

## ఇక కందిపప్పు ధరల వంతు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** నూనెలు, ఉల్లిపాయలు, టమాటాలు అయిపోయాయి. ఇప్పుడు కందిపప్పు వంతు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో గత 8 నెల్లో కందిపప్పు ధర 55 శాతం ధర పెరిగింది. ప్రస్తుతం కిలో రూ.160-170మధ్య పలుకుతుండగా, బ్రాండెడ్ కందిపప్పును రూ.180కిపైనే విక్రయిస్తున్నారు. ముమ్ముందు ధర రూ.200దాటే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సాగు తగ్గడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఈ యేడాది జనవరిలో కిలో కందిపప్పు ధర రూ.98 నుంచి రూ.110 వరకు ఉంది. ఆగస్టులో రూ.170కి చేరుకుంది. అంటే గత 8 నెలల్లో 55శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో గరిష్ఠంగా 8.50 లక్షల ఎకరాల్లో కందిపప్పు సాగుచేసేవారు. గతేడాది ఇది 6 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఈ పంట ద్వారా 1.09 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా, వర్షాల కారణంగా దిగుబడులు పడిపోయాయి. మరోవైపు ఈ యేడాది కందిసాగు దారుణంగా పడిపోయింది. ఆగస్టు నెలాఖరు నాటికి 292 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. దేశవ్యాప్తంగానూ కంది సాగు గణనీయంగా తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. 2018లో దేశంలో 43 లక్షల కందిపప్పు ఉత్పత్తి కాగా, ఈ యేడాది ఇప్పటి వరకు 34 లక్షల టన్నులకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కందిపప్పును దిగుమతి చేసుకోవాలని కేంద్రం భావిస్తోంది.

## పాక్‌లో రూ.300 దాటిన పెట్రోడీజిల్

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 1:** పొరుగు దేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. దాంతో ధరల భారం మోయలేక ప్రజలు అల్లాడి పోతున్నారు. తాజాగా వారిపై మరో పిడుగు పడింది. పెట్రోల్, డీజిల్ ధరలు రూ.300 మార్క్ దాటేశాయి. పాక్ చరిత్రలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ చమురు ధరలపెంపుపై ప్రకటన చేసింది. రూ.14.91 పెరగడంతో లీటరు పెట్రోల్ ధర రూ.305.36కు చేరింది. హైస్పీడ్ డీజిల్ ధర రూ.311.84కి పెరిగింది. హెస్‌డి ధరను రూ.18.44 మేర పెంచడంతో ఈ మార్పు చోటు చేసుకుంది. ప్రస్తుతం డాలరుతో పోలిస్తే పాక్ రూపాయి మారకం విలువ రూ.305.6గా ఉంది. కరెన్సీ విలువ భారీగా పతనమవుతుండడంతో సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న విద్యుత్ బిల్లుల భారం మోయలేక ప్రజలు ఇటీవల దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనకు దిగారు. తమ బిల్లుల్ని కాల్చివేశారు. పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారులతో ఘర్షణకు దిగారు. ఈ సమస్య పరిష్కారానికి తాము ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుతం పరిస్థితుల్లో పాకిస్థాన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇచ్చే రుణాలపైనే ఆధారపడుతోంది.



## లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 64,855.51 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 555.75 పాయింట్లు పెరిగి 65,387.16 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19,258.15 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 181.50 పాయింట్లు పెరిగి 19,435.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.71 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా మినహా మిగిలిన షేర్లన్నీ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా బజాజ్ ఫైనాన్స్, విప్రో, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.